www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 41 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ అధిక శ్రావణ చతుర్దశి

31 జూలై-06 ఆగస్టు 2023

వెల : ₹20/-



## యోగి తెచ్చిన రాజయోగం

ఈ దేశంలో అతి పెద్ద రాష్ట్రాన్ని పేదరికం బారి నుంచి తప్పించి, చిరకాలంగా ఉన్న దుస్థితి (బీమారు) నుంచి విముక్తం చేస్తున్నారు. ఒక ముఖ్యమంత్రిని గొప్ప విజేతగా నిరూపించడానికి ఇంతకంటే ప్రమాణం ఏముంటుంది?

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# మరో విశ్వరూప సందర్శనం



ఉలికి సాధ్యం కానిదేది? శిలని కళాఖండంగా మార్చేస్తుంది. ఉలి వెనుక ఉన్న సృజన ఈ మొత్తం ప్రకృతిని ఎంత గొప్పగా ఊహిస్తే ఇలాంటి కళాఖండాలు ఆవిష్కృమయ్యాయో మరి! ఇది ప్రభు శివ అని పిలిచే విగ్రహం. థానుమాలయాన్ గుడి అంటారు. తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా సుచీంద్రం అనే ఊరులో ఉంది. ఇక్కడి శివుడికి 26 ముఖాలు. 52 చేతులు. ఇది భగవద్గీతలో కృష్ణ భగవానుడు చూపిన విశ్వరూప సందర్శనం వంటిదేనని నమ్ముతారు.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.




రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

విడి ప్రతి
రూ.20/-

ఒక సంవత్సర చందా
రూ.850/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- ✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- ✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- ✦ చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | **9959991304** |

డిజైనర్ : సిహెచ్. కుమార్

ప్రజా జీవితంలో చిరకాలం పనిచేసిన వారికీ, కొద్దికాలం పార్ల మెంటును కూడా ఉద్ధరించిన వాళ్లకీ, అందునా కాటికి కాళ్లు చాచుకున్న వాళ్లకీ కాస్తంతయిన ఇంగితజ్ఞానం ఉండాలి. పిసరంతయినా విజ్ఞత కావాలి. వాళ్ల నుంచి సమాజం ఆ మాత్రం ఆశిస్తుంది. అంతేకానీ ఇంత సిగ్గూ ఎగ్గూ లేనితనం ఏమిటి, ఇంత బరితెగింపు ఏమిటి, వీళ్ల బుద్ధులన్నీ ఇంత జుగుప్సాకరమైనవా, ఈ బుర్రలన్నీ ఇంత కుళ్లిపోయాయా అని సమాజం ఈసడించుకునే వైఖరి ప్రదర్శించకూడదు. సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు, కాన్పూర్ మాజీ ఎంపీ సుభాషిణి అలీ సరిగ్గా అలాంటి వైఖరినే ప్రదర్శించారు. పరమ నైచ్యానికి ఒడిగట్టారు. గణవేష్ (ఆర్ఎస్ఎస్ యూనిఫారమ్)లో ఇద్దరు వ్యక్తులు కలసి ఉన్న ఫోటోను పెట్టి 'మణిపూర్ ఘటన నిందితులు వీళ్లే. వీరిని ఆ దుస్తులను బట్టి గుర్తు పట్టండి' అంటూ జూలై 23న ఒక ట్వీట్‌ను దేశం మీదకు వదిలి తన బుర్ర పరిపూర్ణంగా పుచ్చిన వాస్తవాన్ని ఆమె బయట పెట్టుకున్నారు. ఆ ఇద్దరు మే 4 నాటి మణిపూర్ ఘోర ఉదంతాన్ని దగ్గర ఉండి జరిపించారని తేల్చిపారేశారామె. ఒక స్త్రీ అయి ఉండి, స్త్రీల హక్కుల పోరాటం మీద గుత్తాధికారం మాదే అన్నట్టు వీరంగం వేసే వామపక్షి అయి ఉండి ఒక గిరిజన స్త్రీ మీద జరిగిన అత్యాచారాన్ని ఇంత నీచంగా, దగుల్బాజీతనంగా ద్వేష రాజకీయాల కోసం, విద్వేష సృష్టికి ఉపయోగించుకోవాలని అనుకున్నందుకు నెటిజన్లు ఆమె మొహం మీద ఉమిసినంత పనిచేశారు. ఆర్ఎస్ఎస్ మహిళకు ఎలాంటి గౌరవం ఇస్తుందో ఈ ఎర్రరోగులకీ, ఈ విదేశీ సిద్ధాంత పీడితులకీ, ఏ భారతీయ విలువలూ లేని ఈ దొంగ ప్రగతివాదులకీ తెలియకపోయినా భారతజాతికి తెలుసు. అందుకే ఆమెకు బుద్ధి చెప్పే పనిని వారే స్వచ్ఛందంగా తీసుకున్నారు. కళ్లు మూసుకుపోయి సుభాషిణి తన పోస్టులో పెట్టిన ఆ ఇద్దరు ఎవరో తెలియచేసి నెటిజన్లే ఈ మతి చెడిన వృద్ధ నారీ నేత కళ్లు తెరిపించే ప్రయత్నమూ చేశారు. ఆ ఫొటో లోని ఇద్దరిలో ఒకరు సాక్షాత్తు బీజేపీ మణిపూర్ ఉపాధ్యక్షుడు చిదానంద్‌సింగ్. మరొకరు ఆయన 14 ఏళ్ల

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ అధిక శ్రావణ చతుర్దశి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**యోగి తెచ్చిన రాజయోగం**
6లో




జాతీయం
**2024**
**ఇండియా వర్సెస్ భారత్?**
10లో



11
ధారావాహిక నవల
**మహా సంకల్పం**
- పి. చంద్రశేఖర ఆజాద్
20లో

# జాగృతి

## సంపాదకీయం

కుమారుడు సచిదానంద సింగ్. ఈ ఇద్దరు ఒక శాఖలో పాల్గొన్నప్పుడు తీయించుకున్న ఫొటో అది. మణిపూర్‌లో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంతటి నేరానికి బాహాటంగా పాల్పడతాడని 'సీనియర్' సీపీఎం నేత ఎలా అనుకున్నారు? బుద్ధిజ్ఞానం ఉన్నవారు ఎవరైనా అలా భావించగలరా? ఆయన ఎవరో తెలియకుండానే బుద్ధికి ఏది తోస్తే అది దేశం మీదకు వదిలేస్తారా? గోబెల్స్ కూడా ఇంతకు తెగించి ఉండడు.

ఇంకా నీచమైన విషయం– ఇంతవరకు ఏ వీడియో లేదా పత్రిక ఇవ్వనంత స్పష్టంగా వివస్త్రగా దుండగులు ఊరేగించిన ఆ నిర్భాగ్య మహిళ చిత్రాన్ని ఈ

# సిగ్గు వదిలేసిన సీపీఎం

సీపీఎం మహిళా నేత జాతికి ప్రదర్శించారు. వాళ్లే చెప్పే 'ఈ వ్యాపార పత్రికలు' కూడా అంత నైచ్యానికి పాల్పడలేదు. తల్లి కుక్క మొరిగితే పిల్లకుక్కలు గొంతు కలిపినట్టు సుభాషిణి ట్వీట్ వదలడం ఏమిటి, విద్రోహ చింతనల,శక్తుల అడ్డా జేఎన్‌యూ విద్యార్థి సంఘం అధ్యక్షురాలు ఐషా ఘోష్ వంత పాడారు. ఇంకొంతమంది ప్రగతిశీల సిద్ధాంతులూ తమ వంతు హంగు చేశారు. ఐషా ఘోష్ అయితే సిలువ మీద ఒక నగ్న స్త్రీని, ఎదురుగా గణవేష్‌ధారి బొమ్మను వేసే నీచత్వానికి ఒడిగట్టింది. వాళ్ల భాషలోనే ప్రశ్నిద్దాం. 'ఆధిపత్యకులాల' స్త్రీ అయి ఉంటే సుభాషిణి ఆ ఫొటోను అంత స్పష్టంగా ప్రదర్శిస్తారా? ఇంతకీ ఈమె 'బేషరతు క్షమాపణలు' చెప్పారు. నకిలీ వార్తను దేశం మీదకు వదిలి పెట్టానని అంగీకరించారు. ట్వీట్‌ను మాత్రం తొలగించలేదు. ఇదో వల్లమాలిన తెంపరితనం.

చిదానంద సింగ్ సుభాషిణి మీద కేసు పెట్టారు. గుడ్డెద్దు చేలో పడిన చందంగా సుభాషిణి వెంట నడిచిన తరుణ్ భారతీయ (మేఘాలయ), కమాలుద్దీన్ ఎం (తమిళనాడు) మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిందని జాతీయ బాలల హక్కుల కమిషన్ మణిపూర్ పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది. సుభాషిణి పోస్ట్ వల్ల ఆ బాలుడి ప్రాణాలకు ముప్పు కూడా ఉందని బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ ప్రియాంక కానుంగో మాట. ఇప్పుడు మాత్రం లేదని ఎలా చెబుతాం? సీపీఎం గత చరిత్రే ఇందుకు సాక్ష్యం. కాబట్టి ఇంకా పటిష్టమైన రక్షణ అవసరం.

ఆమె రాజకీయ సిద్ధాంతం ఏదైనా కావచ్చు. ఒక స్త్రీగా, ప్రజా జీవితం తెలిసిన నేతగా సుభాషిణిని గౌరవించవలసిందే. కానీ ఇంతటి నీచమైన చర్యకు పాల్పడి ఆ గౌరవానికి ఆమె అర్హురాలు కారని స్వయంగా నిరూపించుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లో, కేరళలో సీపీఎం కార్యకర్తలు సొంత పార్టీ మహిళల మీద, ఇతరుల మీద; ఇక అడవులలో మావోయిస్టులు 'మహిళా కామ్రేడ్‌ల' మీద అఘాయిత్యాలకు పాల్పడినట్టు ఆ బాధిత మహిళలే పలు సందర్భాలలో ఒప్పుకున్న నిష్ఠుర సత్యం వార్తల ద్వారా దేశమంతటికీ అందిన సంగతి సుభాషిణికి తెలియదా? ఆశ్రయం ఇచ్చిన కుటుంబాల మహిళలను లోబరుచుకుని ఆ కుటుంబాలను మావోయిస్టులు ఛిద్రం చేసిన ఘటనలూ దేశమంతటికీ తెలుసు. అలాంటి అభాగ్య మహిళల గురించి ఒక్క సానుభూతి వాక్యమైన వీళ్ల నోటి నుంచి ఎందుకు రాదు? ఇదే ఎర్ర మార్కు క్రమశిక్షణా? పశ్చిమబెంగాల్‌లో వీళ్ల శత్రువు పాలిస్తున్నారు. అక్కడా ఇలాంటివి నిత్యకృత్యం. సుభాషిణి వంటి ప్రగతిశీల మార్కు మహిళలు నోరు విప్పరేమి? మణిపూర్‌లో ఆ స్త్రీలని ఆ నీచులు నగ్నంగా ఊరేగించి ఎంత అవమానించారో, దానిని రాజకీయం చేయదలిచిన సుభాషిణి అంతకంటే ఎక్కువగానే ఆమెను అవమానించారు. ఇదైనా ఆమెకు, ఆమె పార్టీకి అర్థమయిందా? అర్థమైనా, ఇదీ ఓ చారిత్రక తప్పిదం. అంతేగా! ★

31 జూలై 2023, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**అలౌకికం**

– మణి వడ్లమాని





| | | |
|---|---|---|
| మిల్లర్ల మాయాజాలం.. 'కార్పొరేషన్' కుదేలు (తెలంగాణ) | – | 14 |
| అప్పు మీద అప్పుతో జనం తిప్పలు (వేదిక) | – | 16 |
| అరబ్ దేశాలతో బలీయ బంధం (అంతర్జాతీయం) | – | 24 |
| విమల మనస్విని ఊర్మిళ (మహిళ) | – | 26 |
| వితరణ ముసుగులో విధ్వంసం (చర్చ) | – | 28 |
| నవ్వులో శివుడున్నాడు రా.. (నివాళి) | – | 34 |
| ఆసియా అథ్లెటిక్స్‌లో 'విశాఖ మెరుపు తీగ' (క్రీడ) | – | 43 |
| కామిక్ కాన్‌లో తెలుగు సినిమా రెపరెపలు! (సినిమా) | – | 50 |

కాషాయం శాంతికీ, కరుణకీ ప్రతీక. త్యాగానికి కూడా. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కాషాయధారి. ఆయన చేస్తున్నది కూడా శాంతి స్థాపనే. చూపిస్తున్నది కరుణే. రాష్ట్రాన్ని పీడిస్తున్న వారి చేత మాత్రం వారిలోని చెడును త్యాగం చేసేటట్టు చేస్తున్నారు. వారు చేయకపోతే తానే అందుకు పూనుకుంటు న్నారు. ఒక దేశం, అందులోని ఒక భాగం చిరకాలం పేదరికంలో అలమటించి పోయేటట్టు చేస్తున్న అశాంతిని ఆయన అక్షరాలా నిర్మూలిస్తున్నారు. రక్తపిపాసులు, మతోన్మాదులు, గూండాలు, మాఫియాల చర్యల కారణంగా నిత్యనరకం అనుభవిస్తున్న వారందరి పట్ల ఆయన కరుణ కురిపిస్తున్నారు. ఇందులో సాధారణ ప్రజానీకం మొదలు పారిశ్రామికవేత్తల దాకా ఉన్నారు. అక్కడ పట్టపగలే ఎమ్మెల్యే హత్యకు గురవుతాడు. కిడ్నాప్‌లు సర్వసాధారణం. సాధారణ ప్రజలనే కాదు, పారిశ్రామికవేత్తలను కూడా బెదిరించి డబ్బు గుంజడం నిత్యకృత్యం. కబ్జాలూ అంతే. యోగి ఆదిత్యనాథ్ అక్షరాలా మూడో కన్ను తెరిచినది ఇలాంటి వారి మీదే. ఇంతకాలం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వాళ్లు స్వయంగా వచ్చి లొంగిపోతున్నారు. లొంగకపోతే వారి ఇళ్లు నేలమట్టమవుతున్నాయి. ఎవరినో చంపేసి ఎక్కడో దాగితే ఇప్పుడు అక్కడ కుదరడం లేదు. మరుక్షణం అక్కడికి బుల్‌డోజర్ వస్తుంది. ఇళ్లు నేలమట్టమయిపోతాయి.



# యోగి తెచ్చిన

పేదరికం, మాఫియా, క్రిమినల్ గ్యాంగులు, మత కల్లోలాలు ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పటి మాట! ఇప్పుడు దేశంలోనే సెల్‌ఫోన్‌ల తయారీకి ఒక హబ్! రూ.32.92 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు, వేగంగా విస్తరిస్తున్న హైవేలు, ఊపందు కున్న విమానాశ్రయాల నిర్మాణం, దేశంలోనే ఐదు అంతర్జాతీయ విమానాశ్ర యాలు కలిగిన ఏకైక రాష్ట్రంగా అవతరించబోతుండటం, సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతుండటమే కాదు, సుసంపన్న రాష్ట్రంగా వేగంగా అడుగులు ముందుకు వేస్తున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్! నిష్కామ కర్మ 'యోగి' సారథ్యంలో రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 'బీమారు' స్థాయినుంచి 'వికాసం' వైపునకు అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. ఇప్పుడు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దశను కూడా దాటి 'ఈజ్ ఆఫ్ లివింగ్' స్థాయికి చేరుకున్నది. స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తిలో ఇప్పుడు ఈ రాష్ట్రం గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను దాటేసిందంటే యోగి ఆదిత్యనాథ్ మంత్రదండం పుణ్యమే!

ప్రథమ ప్రధాని నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, నెహ్రూ కుమార్తె ఇందిర, ఆమె కుమారుడు రాజీవ్, చౌధురి చరణ్‌సింగ్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, చంద్రశేఖర్ వీరంతా ఉత్తర ప్రదేశ్ నుంచి ప్రధాని పీఠం చేరుకున్న వారే. ఈ ఏడున్నర దశాబ్దాలలో ఎక్కువ కాలం దేశాన్ని ఏలినవారే. కానీ రాజీవ్ హయాంలోనే ఆ రాష్ట్రానికి దేశంలోని అత్యంత పేద రాష్ట్రాలలో ఒకటిగా ముద్ర పడింది. బీమారు రాష్ట్రాలలో ఒకటిగా అచ్చు వేయించుకుంది. భారతీయ సంస్కృతికి ప్రతీకగా కనిపించే రాముడు పుట్టిన పుణ్యస్థలిగా పూజలందుకునే అయోధ్య ఈ రాష్ట్రంలోనే ఉంది. ప్రపంచ ప్రఖ్యాత, పురాణ ప్రఖ్యాత వారణాసి క్షేత్రం కూడా అక్కడిదే. మథుర, త్రివేణి సంగమం, సారనాథ్, గోరఖ్‌పూర్, ఆగ్రా.. అక్కడే ఉన్నాయి. దారుణమైన వెనుకబాటుతనం కూడా అక్కడ రాజ్యమేలుతున్నది. దీని నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేయాలన్న యోగి రాజకీయ సంకల్పానికి ఇప్పుడు పరిస్థితులు కలిసి వచ్చాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడం అందులో ఒకటి. యోగికి ముందు ఉత్తరప్రదేశ్, యోగి తరువాతి ఉత్తరప్రదేశ్‌లను పరిశీలిస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. 2007 నుంచి 2012 వరకు ఎస్‌పీ, తరువాత బీఎస్పీ పాలించాయి. ఆ కాలంలో 1,064 ఘర్షణలు, దోపిడీలు, కల్లోలాలు నమోదయ్యాయి. 2017 తరువాత ఇవి తగ్గుముఖం పట్టాయి. యోగి నేరగాళ్ల పట్ల ఉక్కుపాదమే మోపారు.

యోగి ప్రదర్శిస్తున్న ఈ కాఠిన్యాన్ని సాధారణ ప్రజలు స్వాగతిస్తున్నారు. ఆయన చర్యలను పాటలుగా ఆలపిస్తున్నారు. ఇది సత్యం. ఇంత కఠినంగా వ్యవహరించి ఆయన సాధించినదేమిటి? ఈ దేశంలో అతి పెద్ద రాష్ట్రాన్ని పేదరికం బారి నుంచి తప్పించి, చిరకాలంగా ఉన్న దుస్థితి నుంచి విముక్తం చేస్తున్నారు. అదంతా సంచలనం కోసం కాదు. ప్రతిపక్ష నేతల మీద కక్ష సాధింపు కాదు. అందులో మత దృష్టిని కూడా ఎవరూ చూడడం లేదు. రాజకీయ పార్టీలు నేరగాళ్లనూ, నేరగాళ్లు నేర ప్రవృత్తినీ వదులుకోక తప్పడం లేదు. రాష్ట్ర పురోగతి గురించి ఇటీవల నీతి ఆయోగ్ ఎన్నో విషయాలు వెల్లడించింది.



# రాజయోగం

వీరి పట్ల ఆయనది ‘జీరో టాలరెన్స్’. సాక్షాత్తు శాసనసభ సాక్షిగానే ఈ నేరగాళ్లని మట్టిలో కలిపేస్తాను అని ఆయన శపథం చేశారు. కొద్ది సమయానికే కరుడుగట్టిన నేరగాడు, ఆతిక్ అహ్మద్ కొడుకు అసద్ ఝాన్సీలో పోలీసు కాల్పులలో చనిపోయాడు. మరునాడే ఆతిక్ అతని సోదరుడు ప్రత్యర్థుల కాల్పులలో కోర్టు ఆవరణలోనే మరణించారు. యోగి ఆరేళ్లపాలనలో మార్చి 20, 2017 నుంచి మార్చి 16, 2023 వరకు 23,069 మంది నేరగాళ్లు స్టేషన్‌లకు వచ్చి మరీ లొంగిపోయారు. 183 మంది కరుడు గట్టిన నేరగాళ్లను ఎన్‌కౌంటర్‌లలో కాల్చి చంపారు. వికాస్ దూబే, ఆతిక్, అసద్, టింకూ కపాలా, హమాజ్ (బంగ్లా గ్యాంగ్‌స్టర్), వినోద్‌కుమార్‌సింగ్ వంటి వారంతా ఇందులో ఉన్నారు. 2017లో యోగి ముఖ్యమంత్రి అయిన 16 మాసాలలోనే 3,026 ఎన్‌కౌంటర్లు జరిగాయి. 69 మంది చనిపోయారు. అంటే తను మాఫియాలు, కబ్జాదారులు, చట్టాన్ని దారుణంగా ఉల్లంఘించేవారి పట్ల ఎంత కఠినంగా ఉండబోతున్నారో యోగి మొదటే వెల్లడించారు. వీళ్లు కాకుండా స్పెషల్ టాస్క్ ఫోర్సు మరో 9 మందిని కాల్చింది. 139 మందిని అరెస్టు చేసింది. ఒక్క రాష్ట్రంలో ఇంతమంది ఎలా తయారయ్యారు? సమాజ్‌వాదీ పార్టీ అనే ప్రాంతీయ పార్టీ జిల్లాకో మాఫియా ముఠాను తయారు చేసి పెట్టిందని అందరూ చెబుతారు. కానీ యోగి మీద కోపంతో, ఆయన ధరించిన కాషాయం మీద ద్వేషంతో, ఆయన పార్టీ బీజేపీ మీద అక్కసుతో మీడియా ఆయనకు రకరకాల పేర్లు పెట్టింది. అయినా యోగి చర్యలను సాధారణ ప్రజలు స్వాగతించి, మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకున్న సంగతి మీడియాకు పట్టడం లేదు. వరసగా ఆరేళ్లు సీఎం పీఠం మీద ఉన్న మొదటి ముఖ్యమంత్రి అన్న రికార్డు కూడా మీడియాకు పట్టడం లేదు. ఆయనను బుల్‌డోజర్ బాబా అని ఎద్దేవా చేశాయి. కానీ ‘బుల్‌డోజర్ కదిలితే దుష్టశక్తుల గుండెలు అదురుతాయి’ అంటూ సాధారణ ప్రజానీకం పాటలు కట్టి పాడుకుంటున్నారు. పెళ్లిళ్ల డీజేలలో ఇవి వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు, బడుగులు, మధ్య తరగతి హిందూ కుటుంబాల విద్యార్థులు, మహిళలు యోగిని ఒక ఆపద్బాంధవునిగా చూస్తున్నారు. బుల్‌డోజర్‌ను రక్షణ కవచంగా భావిస్తున్నారు. ఒక్క ఉదాహరణ చూద్దాం. ఆతిక్ అహ్మద్ అనే ఎస్‌పీ నాయకుడు రాజ్‌పాల్ అనే బీఎస్పీ ఎమ్మెల్యే హత్య కేసులో జైలుకు వెళ్లాడు. అక్కడి నుంచి కూడా పథకం వేసి మోహిత్ జైస్వాల్ అనే ఉత్తర ప్రదేశ్ వ్యాపారవేత్తను కిడ్నాప్ చేయించాడు. ఆతిక్ మనుషులు అతడిని బెదిరించి ఖాళీ కాగితాల మీద సంతకాలు తీసుకుని 45 కోట్ల రూపాయల ఆస్తులను కాజేశారు. ఇక్కడ ప్రజల ధన,మాన ప్రాణాలు, రాష్ట్రంలో శాంతిభద్రతలు కంటే నేరగాళ్ల హక్కుల గురించి మీడియా గగ్గోలు పెట్టడం ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నది. మీడియా ఎంత గోల చేసినా యోగినే రెండోసారి సీఎంను చేసుకుంది యూపీ. ఏ విధంగా చూసినా యోగి చర్య అర్థం లేని ప్రతిక్రియ కాదని తేలింది. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన కితాబే ఇందుకు నిదర్శనం. ఉత్తరప్రదేశ్ పేద రాష్ట్రం దుస్థితి నుంచి బయటపడుతోంది. కొన్ని కోట్ల మంది ప్రజలను కరవు కోరలకు దూరం చేయడం అత్యుత్తమ సేవ కాదని ఎవరైనా భావిస్తే దానిని ఎందుకు గౌరవించాలి?

ఒక రాష్ట్రం లేదా దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే ప్రధానంగా కావలసింది, మౌలిక



సదుపాయాలు, శాంతి భద్రతలు. 'సామ్యవాద' పార్టీలు అధికారంలో ఉన్న కాలంలో ఈ రెండూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అందని ద్రాక్ష మాదిరిగానే ఉండేవి. నేరాలు, మాఫియా డాన్‌లకు అడ్డాగా మారడంతో రాష్ట్రం 'బీమారు' గానే ఉండిపోవాల్సి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిన శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాల లేమి సమస్యలను చక్కగా పరిష్కరించారు. దీని ఫలితమే ఇప్పుడు రాష్ట్రానికి దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగడం. సముద్రతీరం లేని ఈ రాష్ట్రం, ఇటీవలి కాలంలో హై స్పీడ్ మోటార్ హైవేలు, విమానాశ్రయాల నిర్మాణాలు ఊపందుకోవడంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.

## నెరవేరుతున్న 24.14కోట్ల ప్రజల ఆకాంక్ష

సుమారు 24.14కోట్లమంది ఉత్తరప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కృషితో ప్రస్తుతం రాష్ట్రం స్వయంసమృద్ధి సాధించడమేకాదు, సురక్షిత, సౌభాగ్య రాష్ట్రంగా రూపుదిద్దుకుంటోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి మార్చి 19, 2017న అధికార పగ్గాలు చేపట్టారు. అత్యంత పేద రాష్ట్రంగా, నిత్యం అశాంతితో సతమతమైన ఆ ప్రాంతం నేడు దేశంలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో' రెండో స్థానానికి చేరుకున్నదంటే యోగి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి అనుకూల విధానాలను సృజనాత్మక రీతిలో అమలు జరపడమే ప్రధాన కారణం. ముఖ్యంగా కొవిడ్-19 మహమ్మారిని అదుపు చేయడంలో యోగి ప్రభుత్వం అన్ని వర్గాలనుంచి ప్రశంసలు అందు కుంది. 'టీకా జీత్‌కా' కార్యక్రమాన్ని ప్రజల్లో బలంగా ప్రచారం చేయడం ద్వారా వ్యాక్సినేషన్‌లో సానుకూల ఫలితాలు సాధించింది. రాష్ట్రంలో చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూ, అప్పటివరకు అరాచకాలకు అడ్డాగా మారిన మాఫియాను కూకటివేళ్లతో పెకలించి, రాష్ట్రాన్ని సురక్షితంగా మార్చారు. ఫలితంగా నేరగాళ్లు జైళ్లలో మగ్గుతుండగా వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మాఫియాలు ఆక్రమించుకున్న రూ.1800 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలో అంతకుముందు ప్రతి మూడు నాలుగు రోజులకో మారు మతహింస జరిగేది. యోగి ఆదిత్య నాథ్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఆరున్నరేళ్ల కాలంలో వీటికి అడ్డుకట్ట పడింది. ఇది నిజంగా యోగి ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం. నేరగాళ్లు, మాఫియా డాన్‌ల పట్ల కుల మతాలక తీతంగా ఆయన కఠినంగా వ్యవహరించారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాదు, స్త్రీలను వేధించే మూకలపై కఠిన చర్యలు తీసుకున్నారు. మహిళా శక్తి కింద యాంటీ రోమియో స్క్వాడ్‌లు, పింక్ బూత్‌లు ఏర్పాటయ్యాయి. యోగి ప్రభుత్వం పేదల, బలహీనవర్గాల సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించిన ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు లబ్ధిదారులకే నేరుగా అందుతున్నాయి. స్వచ్ఛ భారత్ మిషన్, ఉజ్జ్వల లేదా ఉజాలా యోజన (ఆహార ధాన్యాల పంపిణీ) వంటి పథకాల అమల్లో ఉత్తరప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 'సౌభాగ్య' పథకం కింద రాష్ట్రంలో 2.94 కోట్ల మందికి విద్యుత్ సదు పాయాన్ని ప్రభుత్వం కల్పించింది. ఉజ్జ్వల పథకం కింద 1.67 కోట్ల మంది మహిళలకు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతు సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు జరుపుతున్న నేపథ్యంలో



రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం మద్దతు ధరను కచ్చితంగా అమలు చేస్తూ పెద్దఎత్తున ధాన్య సేకరణ జరుపుతోంది. యోగి ఆదిత్యనాథ్ పదవీ కాలంలో రాష్ట్రంలో కొత్త చక్కెర మిల్లులు ప్రారంభం కావడమే కాదు, పాతవి ఆధునీకరించారు. చెరుకు రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గ్రామాలు స్వయం సమృద్ధి సాధించడానికి వీలుగా ప్రభుత్వం "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" (ఓడీఓపీ) పథకాన్ని అమలు చేసింది. చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందించింది. మౌలిక సదుపాయాలు, హ్యూమన్ కేపిటల్ అభివృద్ధిలో రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించింది. రాష్ట్రంలో ఎక్స్‌ప్రెస్ హైవేలు, వాటర్ వేలు, ఎయిర్ వేలను వేగంగా అభివృద్ధి చేస్తోంది. పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో వివిధ ప్రాజెక్టులు అమలవుతున్నాయి. రక్షణ కారిడార్‌కు సంబంధించి రూ.50,000 కోట్ల మేర పెట్టుబడులు రావడంతో, ఈ రంగంలో కూడా తయారీ హబ్‌గా రాష్ట్రం రూపొందనుంది. 2017లో రాష్ట్రంలో నిరుద్యోగం 17%గా నమోదవగా 2023 జూన్ నాటికి ఇది 7.5%కు తగ్గింది. వచ్చే నాలుగేళ్లలో 20 మిలియన్ల యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కరోనా కారణంగా రాష్ట్రానికి తిరిగి వచ్చిన 40 లక్షలమంది వలస ప్రజలకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం చొరవ తీసుకుంది.

## రూ.32.92 లక్షలకోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరిగింది. దీన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేర్కొన్న పెట్టుబడి ప్రతిపాదనలు నిజరూపం దాలిస్తే 9.5 మిలియన్ ఉద్యోగాల సృష్టి జరుగుతుందని అంచనా. మొత్తం రూ.32.92 లక్షల కోట్ల మేర పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి. నిజానికి మొదట రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను అంచనా వేసినప్పటికీ పరిస్థితులను గమనించిన తర్వాత రూ.17.3 లక్షల వరకు పెట్టుబడులు వస్తాయన్న విశ్వాసంతో ఉంది. అయితే ప్రభుత్వ అంచనాలను తల్లక్రిందులు చేస్తూ దాదాపు రెట్టింపు పెట్టుబడులకు ప్రతిపాదనలు రావడం అన్నివర్గాలకు అమితాశ్చర్యం కలిగించింది. ఈ సందర్భంగా 18,645 అవగాహనా పత్రాలపై (ఎం.ఓ.యు)సంతకాలు జరిగాయి. ఇందులో బుందేల్‌ఖండ్‌ప్రాంత అభివృద్ధికి రూ.4.25 లక్షల కోట్లు, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో రూ.9.55లక్షల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు జరగడం విశేషం. దేశ, విదేశాల పెట్టుబడులను ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంతకుముందు ఎన్నో చర్యలు చేపట్టింది. ప్రభుత్వం పంపిన ఎనిమిది టీమ్‌లు మొత్తం 16 దేశాల్లోని 21 నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించాయి. ఫలితంగా రూ.7.25 లక్షల కోట్లమేర పెట్టుబడులు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. యు.పి.జి.ఐ.ఎస్- 2023లో మొత్తం పది దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ పెట్టుబడుల సదస్సుకు ముందు వివిధ దేశాల దౌత్యవేత్తలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలవడం విశేషం. ఒక్కసారి వెనక్కి చూస్తే 2018లో ఉత్తర ప్రదేశ్ రూ.4లక్షల కోట్ల మేర పెట్టుబడులు సాధించింది. పెట్టుబడుల ప్రతిపాదన లను వాస్తవరూపం దాల్చడంలో ఉత్తరప్రదేశ్ దేశంలోనే మొదటిస్థానంలో ఉండటం గమనార్హం. ఇందుకు ప్రధాన కారణం బూజుపట్టిన పాత పారిశ్రామిక విధానంలో మార్పులు చేసి, కొత్త విధానాన్ని అమల్లోకి తేవడం. ముఖ్యంగా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలివ్వడం, జీఎస్టీ కారణంగా వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం

ప్రభుత్వం చేపట్టిన ప్రధాన చర్యలు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు రావడానికి ప్రధాన కారణం మౌలిక రంగంలో భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టడం.

**మొబైల్ ఫోన్ల తయారీకి రాజధాని**

మనదేశంలో అమ్ముడుపోయే సెల్‌ఫోన్లలో 65శాతం ఉత్తరప్రదేశ్‌లో ఉత్పత్తి అవుతున్నవేనన్న సత్యం చాలామందికి తెలియకపోవచ్చు. ప్రస్తుతం దేశంలో మొబైల్ ఫోన్లకు రాజధాని అనదగ్గ స్థాయికి ఉత్తరప్రదేశ్ ఎదిగింది. గత ఐదేళ్ల కాలంలో ఉత్తరప్రదేశ్ సంపద సృష్టికర్తలకు ప్రధాన కేంద్రంగా మారింది. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టిన ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. త్వరలోనే దేశంలో ఐదు అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగిన ఏకైక రాష్ట్రంగా రూపొందనుంది. రాష్ట్రంలోని సరకు కారిడార్ నేరుగా మహారాష్ట్ర తీర ప్రాంతాన్ని కలుపుతుంది. ఉత్తరప్రదేశ్‌లో 800 కిలోమీటర్ల పొడవైన హైవే గత 15 ఏళ్ల కాలంలో నిర్మితమైంది. రెండేళ్ల క్రితం పూర్తయిన పూర్వాంచల్ హైవే నిర్మాణంతో, దేశంలోనే 28% ఎక్స్‌ప్రెస్ హైవే నెట్‌వర్క్ ఉన్న రాష్ట్రంగా అవతరించింది. నిజానికి ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి 2016లో అఖిలేష్ యాదవ్ ప్రభుత్వం బిడ్‌లను ఆహ్వానించింది కానీ, భూసేకరణ జరపకపోవడంతో ఇది నిలిచిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన యోగి ఆదిత్యనాథ్ భూసేకరణ జరిపి, బిడ్‌లను తిరిగి ఆహ్వానించి ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కేవలం 40 నెలల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా అంతకు ముందు రూపొందించిన ప్రాజెక్టు రిపోర్ట్‌లో లోపాలను సరిదిద్దడంతో రూ.3వేల కోట్ల మేర పన్ను చెల్లింపుదార్ల సొమ్ము ఆదా చేయగలిగారు. అత్యవసర సమయాల్లో యుద్ధ విమానాలను కూడా నిలిపేందుకు అనువుగా ఈ హైవే నిర్మాణం జరిగింది. అంతేకాదు ఈ హైవే మార్గాన్ని పారిశ్రామిక వాడల అభివృద్ధికి అనువుగా తీర్చిదిద్దడం విశేషం. ఈ హైవే తూర్పు ఉత్తరప్రదేశ్‌ను, రాష్ట్ర రాజధాని లక్నోతోను, ఎన్.సి.ఆర్ ప్రాంతాన్ని ఆగ్రా–లక్నో– యమునా ఎక్స్‌ప్రెస్ హైవేల ద్వారా అనుసంధానిస్తుంది. అందువల్ల పూర్వాంచల్ హైవే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అత్యంత కీలకంగా పరిగణిస్తున్నారు. 2022 జులై మొదటివారం నాటికి 294 కిలోమీటర్ల పొడవైన బుందేల్‌ఖండ్–గోరఖ్‌పూర్ హైవే నిర్మాణం 99శాతం పూర్తి కావడంతో అదే నెల 16వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ దీన్ని జలౌన్ జిల్లాలో ప్రారంభించారు. 2007–17 మధ్యకాలంలో గత రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రెండు ఎక్స్‌ప్రెస్ హైవేల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. అవి యమునా ఎక్స్‌ప్రెస్ హైవే, లక్నో–ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేలు. బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి అయిన ఖర్చు రూ.14 వేల కోట్లు. గత ఆరేడు దశాబ్దాలుగా బుందేల్‌ఖండ్ అభివృద్ధికి నోచలేదు. ఇప్పుడీ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ఈ ప్రాంతం ఎన్.సి.ఆర్. ప్రాంతంతో అనుసంధానమవుతుంది. గతంలో మాయావతి ప్రభుత్వం ప్రతిపాదించిన గంగా ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం, పర్యావరణ సమస్యల కారణంగా మూలపడటంతో, యోగి ప్రభుత్వం దాన్ని వెలికితీసి ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేసి పట్టాలెక్కించింది. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు 594 కిలోమీటర్ల నిర్మాణాన్ని తొలి దశలో చేపడతారు. ఇక రెండోదశలో టిగ్రి నుంచి ఉత్తరాఖండ్ సరిహద్దు వరకు 594 కిలోమీటర్ల మేర నిర్మాణం పూర్తయితే దేశంలోనే అతిపొడవైన ఎక్స్‌ప్రెస్ హైవేగా రూపొందుతుంది. ఆజంగఢ్–గోరఖ్‌పూర్ మధ్య 91 కిలోమీటర్ల మేర లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.

# బీమారు అంటే...

**19**80 ప్రాంతంలో ప్రముఖ జనాభా శాస్త్రవేత్త ప్రొ. అశీష్‌బోస్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, న్యూఢిల్లీ) 'బీమారు' అనే పదాన్ని మొట్టమొదటగా ఉపయోగించారు. అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీకి సమర్పించిన ఒక పత్రంలో ఈ పదాన్ని ప్రయోగించారు. ఐక్యరాజ్య సమితితో సహా వివిధ అధ్యయనాలు భారత జి.డి.పి. వృద్ధిపై ఈ 'బీమారు' రాష్ట్రాల పనితీరు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తోందని గతంలో స్పష్టం చేశాయి. నిజానికి ఇది దేశంలోని అత్యంత పేద రాష్ట్రాలైన బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పేర్లలోని మొదటి అక్షరాలతో కూడిన 'సంక్షిప్త' పదం. బీమారు రాష్ట్రాలు ప్రధానంగా మానవాభివృద్ధి సూచిక, ఆహారభద్రత విషయంలో బాగా వెనుకబడి ఉంటాయి. ఉత్తర ప్రదేశ్ నుంచి విడివడి ఏర్పడిన ఉత్తరాఖండ్ రాష్ట్రం 'బీమారు' జాబితా నుంచి బయటపడే యత్నాల్లో గణనీయ పురోభివృద్ధి సాధించడం విశేషం. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు 'బీమారు' నుంచి బయటపడటానికి ఇంకా ఎంతో కృషి చేయాల్సి ఉంది. మానవాభివృద్ధి సూచికలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మధ్యస్థాయిలో ఉంది. బిహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు ఇంకా వెనుకబడే ఉన్నాయి. 2008–11 మధ్యకాలంలో 'బీమారు' రాష్ట్రాల్లో కొన్ని అధిక వృద్ధి రేటును నమోదు చేయడం గమనార్హం. ఈ రాష్ట్రాలకు గట్టి ఆర్థిక పునాది లేకపోవడంతో, అధిక వృద్ధిని నమోదు చేసినా ఇంకా వెనుకబడిన రాష్ట్రాలుగానే ఉండిపోతున్నాయి.

**విమానాశ్రయాలు**

బీజేపీ అధికారంలోకి రాక మునుపు రాష్ట్రంలో రెండు విమానాశ్రయాలు మాత్రమే ఉండేవి, బీజేపీ రాష్ట్రపగ్గాలు చేపట్టాక 9 విమానాశ్రయాలను క్రియాశీలకం చేసింది. కొత్త విమానాశ్రయాల నిర్మాణం జరుగుతోంది. ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలో త్వరలో 21 దేశీయ విమానాశ్రయాలు, ఐదు అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. 2021 అక్టోబర్ నెలలో ప్రధాని నరేంద్రమోదీ కుశినగర్ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేశారు. దీన్ని కూడా మాయావతి ప్రభుత్వం ప్రతిపాదించినప్పటికి వాస్తవరూపం దాల్చింది మాత్రం యోగి ప్రభుత్వ హయాంలోనే. ఈ విమానాశ్రయానికి మొట్టమొదటి విమానం శ్రీలంక నుంచి బౌద్ధ భిక్షువులను తీసుకువచ్చింది. గౌతమ బుద్ధుడు మహా పరినిర్యాణం చెందింది కుశినగర్‌లోనే. ఇది ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని అంచనా. ముఖ్యంగా చైనా, జపాన్, కొరియా, శ్రీలంక, మలేసియా, ఇండొనేసియా, థాయ్‌లాండ్ దేశాల నుంచి బౌద్ధులను ఆకర్షిస్తుందని భావిస్తున్నారు. గతంలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 2024 మొదట్లో విమానాల ట్రైల్ రన్ మొదలవుతుంది. ఈ ఎయిర్‌పోర్ట్‌ను జ్యూరిచ్ ఎయిర్‌పోర్ట్ ఆసియా సంస్థ నిర్మిస్తోంది. ఇదే సంస్థ రెండు దశాబ్దాల క్రితం బెంగళూరు విమానాశ్రయ అభివృద్ధికి సహకరించింది. ఇప్పుడు నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేస్తోంది. జెవార్ విమానాశ్రయాన్ని యమునా ఎక్స్‌ప్రెస్ హైవేతో నేరుగా అనుసంధానిస్తారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 1.2 మిలియన్లు. ఇది ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి 42 కిలోమీటర్ల దూరంలో, దాద్రి మల్టీ మోడల్ లాజిస్టిక్ సెంటర్‌కు 40 కిలోమీటర్ల దూరంలో, డిఫెన్స్ కారిడార్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**ఆధ్యాత్మిక–సాంస్కృతిక రంగాలు**

రాష్ట్రంలో ఆధ్యాత్మిక–సాంస్కృతికపరమైన మౌలిక సదుపాయాలు కూడా విస్తరిస్తున్నాయి. అయోధ్య ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపొందనుంది. రాముడు, కృష్ణుడు జన్మించిందీ, బుద్ధుడు పరినిర్వాణం చెందిందీ ఉత్తరప్రదేశ్‌లోనే. ఫలితంగా రామాయణ, బౌద్ధ సర్క్యూట్ పర్యాటకాలు అభివృద్ధి చెందుతాయని అంచనా. కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను ప్రధాని ప్రారంభించిన నేపథ్యంలో వారణాసికి పర్యాటకులు సంఖ్య పోటెత్తుతోంది. గతంలో జి.డి.పి. పరంగా దేశంలో ఆరోస్థానంలో ఉన్న యు.పి. ఇప్పుడు పంజాబ్‌ను కూడా దాటేసి రెండో స్థానానికి ఎగబాకడం గమనార్హం. ★

గెలవదలచుకున్నవాడు, పక్కవాడి లోపాలు, బలహీనతల మీద ఆధారపడడు. తాను గెలవాలన్న ఒకే ఒక్క లక్ష్యంతో తన శక్తి, సామర్థ్యాలపై దృష్టిని కేంద్రీకరిస్తూ, సానుకూల వైఖరితో కృషిని సాగిస్తాడు. ఎదుటివాడిని ఓడగొట్టాలనుకున్న వాడికి ఏ విషయంలో వారిని ఓడగొట్టాలనే దానిపై స్పష్టత ఉండాలి... ఆ కారణం హేతుబద్ధమైనదై ఉండాలి. ఇంత చిన్న విషయాన్ని ప్రతిపక్షాలు మరచిపోవడం విచిత్రమే ! కానీ, అన్ని విరామాలతో (ఐ.ఎన్.డి.ఐ.ఎ) ఇండియా జనంలో సానుకూల అభిప్రాయాన్ని కలిగించలేకపోతోంది. మోదీపై ఉన్న గుడ్డి ద్వేషం, తమ బలహీనతల కారణంగా అవి ఆ విషయాన్ని మరచిపోయాయా? తాజాగా, ప్రతిపక్షాలన్నీ కలిసి ఐ.ఎన్. డి.ఎ.ఐ.ఎ. (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ *(డెమోక్రాటిక్ కాదు సుమా!)* ఇన్‌క్లూజివ్ అలయెన్స్)ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమొచ్చింది? యూపీఏ (యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్)గా రెండుసార్లు అధికారం చెలాయించిన వారికి ప్రస్తుతం అది అచ్చిరాలేదనిపించిందా? యూపీఏ తిరిగి అధికారంలోకి రాకపోవడానికి కారణాలను వారు ఒకసారి అవలోకనం చేసుకుని ఉంటే, తమ లోపాలను, బలహీనతలను సరిచేసుకోవడానికి ప్రయత్నించేవారే తప్ప కొత్తగా మరొక కూటమికి తెరలేపవలసిన అవసరం వారికి వచ్చేది కాదు. తాము కూడా దేశ భక్తులమేనని, ఇండియా వర్సెస్ మోదీగా ఈసారి ఎన్నికలకు వెళ్లాలన్నది వీరి ప్రయత్నంగా కనిపిస్తోంది.

# 2024
# ఇండియా వర్సెస్ భారత్?

పెద్ద, చిన్నచితకా సహా మొత్తం మోదీ, బీజేపీ వ్యతిరేక పార్టీలు 26 బెంగళూరులో సమావేశమమై, కొత్త కూటమిని ప్రకటించుకున్నాయి. ప్రతి పక్షాలను ఏకం చేయాలంటూ ఇంతకు ముందు కేసీఆర్, నితీష్ వంటి ప్రాంతీయ నాయకులు చేసిన ప్రయత్నాలు పెద్దగా సఫలం కాలేదు. కాంగ్రెస్ నాయకుడు, గాంధీ-నెహ్రూ వంశ వారసుడు రాహుల్ గాంధీ విదేశాలలో తన దేశవ్యతిరేక పర్యటనను ముగించుకొని వచ్చిన తర్వాత ఆయన జోక్యంతో ఈ కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. ఈ కూటమికి ఇండియా అన్న పేరు పెట్టాలన్న ఆలోచన రాహూల్ గాంధీదే నని, అది మహత్తరమైన ఆలోచన అని కాంగ్రెస్ నాయకులే కాదు, ఇతర పార్టీల నాయకులు కూడా ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.



ఈ తంతు చూస్తుంటే, 1970వ దశకంలో ఎమర్జెన్సి విధింపునకి కాస్త అటుఇటుగా కాంగ్రెస్ నాయకుడు దేవ్‌కాంత్ బారువా, 'ఇండియా ఈజ్ ఇందిర – ఇందిర ఈజ్ ఇండియా' అంటూ ఇచ్చిన నినాదం గుర్తు రాకమానదు. కాంగ్రెస్ పార్టీలో వందిమాగధుల సంప్రదాయం నేటిది కాదన్నది వాస్తవం. ఇందిరాగాంధీ సమయం నుంచీ కేంద్రీకృత నాయకత్వం కాంగ్రెస్‌పార్టీకి చుక్కానిగా ఉంటూ వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రులైనా సరే హైకమాండ్ ఆజ్ఞ లేకుండా ఒక్క అడుగు స్వతంత్రంగా వేయడానికి వీలులేదు. ఇప్పటికీ ఇదే సంప్ర దాయం కొనసాగడం మనకు కనిపిస్తున్న వాస్తవమే.

మరొక విచిత్రమేమిటంటే, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జయప్రకాష్ నారాయణ్ చేపట్టిన ఉద్యమం నుంచి వెలుగులోకి వచ్చిన లాలూ వంటి నాయకులు కూడా ఆ విషయాలను ఎప్పుడో విస్మరించి, కాంగ్రెస్‌తో జతకూడడం. యుద్ధంలో, ప్రేమలో అన్నీ న్యాయమే అన్న చందంగా, ఒకనాడు అవినీతికి, వంశ/కుటుంబ రాజకీయాలకు, నియంతృత్వ పోకడలకూ వ్యతిరేకంగా పోరాటాలు చేసి వెలుగులోకి వచ్చిన నాయకులే అధికారం రుచి తెలిసిన తర్వాత, ఆ విలువల కోసం తమ పోరాటాలకు విరామమిచ్చి, వచ్చి కాంగ్రెస్ సరసన కూర్చుంటున్నారు. ఈ నేపథ్యంలో వారి నుంచి ప్రజలు కొత్తగా ఏమి ఆశిస్తారు? వారి మధ్య లెక్కలు బానే కుదురుతున్నాయి కానీ కెమిస్ట్రీ ఎంతవరకూ కుదురుతుందన్నదే ప్రశ్న.

నూతన కూటమిని ప్రకటిస్తున్న సమయంలో తమకు ప్రధాని పదవిపై మోహం లేదంటూ కాంగ్రెస్‌పార్టీ ఘనంగా ప్రకటించడం మనందరం విన్నాం. ఆ మహత్తర త్యాగాన్ని మనం అభినందించడంలో తప్పులేదు కూడా. మాకు పదవులు కాదు ముఖ్యం, దేశం అంటున్నారు, దాన్నీ నమ్ముదాం. అటువంటప్పుడు వారు దేశం కోసం ఏం చేయాలనుకుంటున్నారు? వారు ప్రజలకు ఏం అందించాలనుకుంటున్నారు? మోదీని విమర్శించడం, ఆయన చేసిన పనులలో రంధ్రాన్వేషణ చేయడమూ సరే... అదేదో సినిమాలో బ్రహ్మానందం చెప్పిన డైలాగ్ "నువ్వు ఎవరు?" లాగా, "ఈ పార్టీలన్నీ మోదీ అమలుచేస్తున్న పథకాలకు ప్రత్యామ్నాయంగా మాకు ఏమి అందించాలనుకుంటున్నాయి?" అని ప్రజలు ప్రశ్నించరా?

'గరీబీ హఠావో', 'రోటీ, కపడా ఔర్ మకాన్', 'బిజిలీ, పానీ, సడక్' (పేదరికాన్ని నిర్మూలిద్దాం, కూడు, గుడ్డ, గూడు, విద్యుత్తు, నీరు, రహదారి) ఇలా కొన్ని దశాబ్దాల పాటు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ ఇచ్చిన నినాదాలన్నింటినీ ఈ తొమ్మిదేళ్ల కాలంలో ప్రధాని మోదీ దాదాపుగా అమలు చేసేశారు కదా. 2021నాటికి దారిద్ర్య

నూతన కూటమిని ప్రకటిస్తున్న సమయంలో తమకు ప్రధాని పదవిపై మోహం లేదంటూ కాంగ్రెస్‌పార్టీ ఘనంగా ప్రకటించడం మనందరం విన్నాం. ఆ మహత్తర త్యాగాన్ని మనం అభినందించడంలో తప్పులేదు కూడా. మాకు పదవులు కాదు ముఖ్యం, దేశం అంటున్నారు, దాన్నీ నమ్ముదాం. అటువంటప్పుడు వారు దేశం కోసం ఏం చేయాలనుకుంటున్నారు? వారు ప్రజలకు ఏం అందించాలనుకుంటున్నారు?

రేఖకు దిగువన జీవిస్తున్న 415 మిలియన్లమందిని ఈ రేఖ పైకి తీసుకువచ్చినట్టు సాక్షాత్తు యుఎన్‌డిపి లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఇక, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు గృహాలు, అంత్యోదయ నిరుపేదలకు రేషన్, రహదారులు, ఉపాధి, ఇంటింటికీ రక్షిత మంచినీరు, మారుమూల గ్రామాలకు కూడా విద్యుత్తు ఇవన్నీ వేగంగా జరిగి పోతున్నాయి. గత ఎన్నికలలో ఇచ్చిన మోదీ హైతో ముమ్‌కిన్ హై (మోదీ ఉంటే తప్పనిసరిగా జరుగుతుంది) అన్న నినాదానికి ప్రధాని వాస్తవరూపం ఇచ్చుకుంటూపోతున్నారు. పైగా, ప్రతి ఎన్నికల సభలోనూ ఆయన తాను చేసి చూపించిన విషయాలన్నీ పట్టి చూపుతున్నారు.

వీటన్నింటితోపాటు, దేశంలో అవినీతిపై ప్రధాని మోదీ ఉక్కుపాదం మోపడం ప్రతిపక్షాలకు మింగుడు పడని విషయం. యూపీఏ 1, యూపీఏ 2 హయాంలో జరిగిన అవినీతి వల్లే కదా ప్రజలు వారిని తిరస్కరించింది? రాజకీయ పార్టీలు ప్రాథమికంగా గ్రహించవలసిన విషయం ఏమిటంటే, ప్రజలు వారనుకుంటున్నట్టుగా వెర్రి గొర్రెలు కాదని. అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు కూడా టీవీలు, మొబైల్‌ఫోన్‌ల ద్వారా ఇప్పుడు సమాచారం అందుబాటులో ఉంటోంది. అయితే, దానివల్లే ప్రజలు తెలివిమీరిపోయారు అనుకోవడం కూడా తప్పే. అత్యధిక నిరక్షరాస్యత, సమాచార సాధనాలు అందుబాటులో లేని 1970వ దశకంలోనే ఎమర్జెన్సి అనంతరం వచ్చిన ఎన్నికలలో ప్రజలు నిర్దయగా కాంగ్రెస్ పార్టీని, ఇందిరాగాంధీని తిరస్కరించిన విషయం మనం గుర్తుచేసుకుంటే ప్రజలు ఎంత విజ్ఞులో అర్థమవుతుంది. దేశానికీ, తమ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న నాయకులను ప్రజలు ఇట్టే గుర్తించి, నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూనే వస్తున్నారు.

కాగా, ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీలన్నీ ఒకరకంగా కాంగ్రెస్ మార్గంలోనే నడుస్తూ, కుటుంబ పాలనకే కాక కుల రాజకీయాలకు కూడా నాంది పలికాయి. మొదట్లో, కుల రాజకీయాలు బాహాటంగా చేయకపోయినా, ఇప్పుడు సుస్పష్టంగా కుల సమీకరణాల గురించి చర్చలు మీడియాలో కూడా బహిరంగంగా జరుగుతున్నాయి. కులం, మతం, కుటుంబం, అవినీతి ఆలంబనగా అధికారం చెలాయిస్తున్న, చెలాయించాలనుకుంటున్న పార్టీలన్నీ ఒక చోట చేరినంత మాత్రాన వారిని ప్రజలు గుడ్డిగా సమర్థిస్తారా? వారి సెక్యులరిజం, సామ్యవాదం ఏపాటివో ప్రజలకు అర్థం కాదా? రాష్ట్ర స్థాయిలో వేసినవారికే జాతీయ స్థాయిలో కూడా ఓటు వెయ్యాం అని ప్రజలు స్పష్టంగా తమ తీర్పును వినిపిస్తున్నారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో భారీ విజయాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ జాతీయ ఎన్నికల్లో అదే స్థాయిలో అక్కడ విజయాన్ని సాధిస్తుందన్న గ్యారెంటీ లేదు.



## 'ప్రతికూలతతో విజయం

**జూ**లై 18న జరిగిన ఈ ఎన్డీయే సమావేశానికి 38 పార్టీల నాయకులు హాజరై, కూటమిని బలోపేతం చేయడం పట్ల తమకు గల నిబద్ధతను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కూటమిలోని భాగస్వాములు అవిశ్రాంతంగా చేస్తున్న కృషి వల్ల 2024 ఎన్నికలలో ఎన్డీయే ఓట్ల వాటా 50 శాతానికి పైగా ఉంటుందని అంచనా వేశారు. ఎన్డీయే అంటే ఎన్ – న్యూ ఇండియా, డి అంటే డెవలప్‌మెంట్, ఎ అంటే ఆస్పిరేషన్ (ఆకాంక్ష) అంటూ ప్రధాని అర్థం చెప్పారు. ప్రతికూలతా భావాలతో ఏర్పడే కూటములు ఎప్పుడూ విజయాన్ని సాధించలేవని ప్రధాని ప్రతిపక్ష పార్టీలను పరోక్షంగా ఎద్దేవా చేశారు. అయితే, ఎక్కడా ఆల్ ఈజ్ వెల్ అన్నది నూటికి నూరు శాతం వాస్తవ రూపం దాల్చదన్నది నిజం. ఎన్డీయే కూటమిలో కూడా అసంతృప్తులు లేకపోలేదు. కొన్ని సందర్భాలలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ స్పందన కూడా ఆలస్యంగా రావడం హిందూ ఓటర్లలో అసంతృప్తిని రేపుతోం దన్నదీ వాస్తవమే.

అనేక సున్నిత విషయాలలో బీజేపీ ఆచితూచి అడుగులు వేస్తుంటే ఓటరు మాత్రం సినిమాల్లో హీరోలా మోదీ, షాలు ప్రవర్తించాలని కోరుకుంటున్నాడు. కానీ, గత రెండు ఎన్నికలకు

గమనించవలసిన మరొక ముఖ్య విషయం ఏమిటంటే, ఈ ప్రతిపక్షాలలో మెజారిటీ పార్టీలు కాంగ్రెస్‌ను వ్యతిరేకించి, దాని నుంచి విడిపోయి పిల్ల పార్టీలు పెట్టుకుని అవకాశం దొరికినప్పుడల్లా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించినవే. తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలు మొలక పార్టీలనే చెప్పాలి. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ తాము కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా వస్తున్నామనే నినాదంతో పుట్టినవే. ముఖ్యంగా, ఆమ్ ఆద్మీ పార్టీ! అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి పుట్టిన ఈ పార్టీ పై అవినీతి ఆరోపణలు మోపని రాజకీయ పార్టీ కానీ, రాజకీయ నాయకుడు కానీ లేకపోవడం గమనార్హం. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న షీలాదీక్షిత్‌పై చేసిన ఆరోపణలను ప్రస్తుతం కాంగ్రెస్ అధినాయకత్వం విస్మరిస్తున్నా, ఢిల్లీ కాంగ్రెస్ సహించలేకపోతోంది. పైగా, వివిధ అంశాలపై అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం మరొక ముఖ్య విషయం.

కేంద్రం తీసుకురానున్న ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేజ్రీవాల్‌కు మద్దతు ఇచ్చేందుకు నిన్న మొన్నటివరకూ అనాసక్తి చూపించిన కాంగ్రెస్ పార్టీ, బెంగళూరులో బలప్రదర్శన కోసం సరే అనేసింది. కానీ, ఢిల్లీ స్థాయిలో కాంగ్రెస్ నాయకుల మండిపాటును పరిగణనలోకి తీసుకోలేదు. రేపు ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు పార్టీ కోసం పని చేయకపోతే ఎవరికి నష్టం? ప్రధాని కానక్కర్లేదు కానీ చరిత్ర కలిగిన పురాతన పార్టీగా మర్యాద దక్కించుకోగలిగినన్ని సీట్లు అయినా గెలుచుకోవాలి కదా? లేదా ప్రధాని మోదీ ఇచ్చిన కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదానికి సహకరించాలనుకుంటున్నారా? ఒక్క ఢిల్లీలోనే కాదు, ఇప్పుడు ఐ.ఎన్.డి.ఎ.ఐ. కూటమిలో చేయి చేయి కలిపి, ఫోటోలకు పోజులిచ్చిన పార్టీలన్నీ కూడా ఎన్నికలు వచ్చినప్పుడు ఒకరికొకరు సహకరించుకుంటాయా అన్నది కూడా వేచి చూడవలసిన విషయమే. సమావేశం పూర్తి అయ్యి, మీడియాకు విషయం అర్థం అయ్యి వార్తలను ముద్రించేసరికే, వామపక్ష నాయకురాలు బృందా కరాత్ బెంగాల్‌లో తాము మమతకు సహకరించ బోమని ప్రకటించేసి, కూటమిలో డొల్లతనాన్ని బయటపెట్టేశారు. భవిష్యత్తులో ప్రతి రాష్ట్రంలో కూడా జరుగబోయేది అదే అన్నది వాస్తవం.

ప్రతిపక్షాలన్నీ ఏకస్వరంతో, ఉమ్మడిగా చేసిన ఆరోపణ మాత్రం, ఈడీ, సీబీఐలను కేంద్ర ప్రభుత్వం చెప్పు చేతుల్లో పెట్టుకుని తమపై ప్రయోగిస్తున్నారన్నదే. యూపీఏ కాలంలోనే స్పెక్ట్రం అవినీతి వ్యవహారం, డీఎంకె నాయకుల అరెస్టులు జరిగిన విషయాన్ని వారు మర్చిపోవడం రాజకీయ అవకాశవాదం కాక మరేమిటి? ప్రస్తుతం ఈ కూటమిలో ఉన్న పార్టీలలో అవినీతి ఆరోపణలను ఎదుర్కోని పార్టీ ఏది? మా అంత క్లీన్ పార్టీ ఏదీ లేదని, అవినీతి చెత్తను ఎత్తి పోస్తామని, చీపురే గుర్తుగా వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతి ఒక్కరి పై ఇప్పుడు అవినీతి కేసులు నడుస్తున్నాయి. పుట్టలోంచి చీమలు బయటకు వచ్చినట్టు రాష్ట్రాలలో పలువురి నాయకుల అవినీతి వ్యవహారాలు బయిటపడుతున్నాయి. స్వయంగా కాంగ్రెస్ అధినేతలైన గాంధీ కుటుంబమే బెయిల్‌పై స్వేచ్ఛను అరువుగా తెచ్చుకుని తిరుగుతున్నది. ఆర్జేడీ, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, ఎన్సీపీ, ఉద్ధవ్ వర్గపు శివసేన, సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ సహా ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన, వెలుగుతున్న పార్టీలన్నీ కూడా అవినీతి వ్యవహారాలలో సీబీఐ లేదా ఈడీ కేసులను ఎదుర్కొంటున్నాయి.

ఈ పార్టీలన్నీ కొత్త గొడుగు కింద, కొత్త పేరుతో అవతరించిన 24 గంటలు పూర్తి కాకుండానే, ఐ.ఎన్.డి.ఐ.ఎ.(ఇండియా) పేరును తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని, ఎన్నికలలో అనుచిత ప్రయోజనాలు పొందడం కోసమే ఈ పేరు పెట్టారంటూ ఢిల్లీలోని బారాఖంబా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడం విశేషం. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకె. ఆప్, ఆర్జేడీ, జేడీయూ, ఎన్సీ, ఎన్సీపీ, పీడీపీ, సీపీఎం, సీపీఐ, ఆర్ఎస్పీ, ఎస్పీ, ఆర్ఎల్డీ, అప్నాదళ్, ఫార్వార్డ్ బ్లాక్, ఎండీఎంకే, ఆర్ఎస్పీ, కేరళ కాంగ్రెస్ సహా పలు పార్టీలపై పోలీసు కేసు నమోదు అయింది. ఈ పార్టీలన్నీ ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడడం, తమను తాము ఇండియా పౌరులుగా భావించే ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని కేసు నమోదు చేసిన ఫిర్యాదుదారు అందులో పేర్కొన్నారు. ఎంబ్లమ్స్ అండ్ నేమ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ ఇంప్రాపర్ యూజ్) యాక్ట్,



# సాధ్యం కాదు'




సంబంధించి బీజేపీ తన మానిఫెస్టోలో ప్రకటించిన దాదాపు ప్రతి అంశాన్ని నెరవేరుస్తూ వస్తోంది. అది ఆర్టికల్ 370 రద్దు కావచ్చు, రామమందిర నిర్మాణం కావచ్చు... మోదీ హైతో ముమ్‌కిన్ హై అన్న మాటలను నిజం చేస్తోంది. ఈసారి ఉమ్మడి పౌర స్మృతి చట్టాన్ని తీసుకురావాలని భావిస్తోంది. తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్న ప్రధాని మోదీకి ప్రజలు మద్దతు ఉండటం సహజమే కదా?

1950లోని కొన్ని ప్రకరణల కింద కేసును నమోదు చేస్తూ, ఇండియా అన్న పేరును ఈ విధంగా ఎవరైనా ఉపయోగించడం నిషిద్ధమేనని ఫిర్యాదుదారు పేర్కొన్నాడు. ఇటువంటి బాలారిష్టాలన్నీ ఈ పార్టీలు కలిసికట్టుగా, ఐక్యతతో దాటి ప్రజల ముందుకు వస్తే వారి పట్ల కొంత విశ్వసనీయత ఏర్పడుతుంది. కానీ, మోదీ హైతో ముష్కిల్ హై (మోదీ ఉంటే కష్టం) అన్న భావనతో వీరు పోరాడితే మాత్రం మిగిలేది ఏమీ ఉండదు. ఇప్పటికే ఈ కూటమి గురించి రాజకీయ విశ్లేషకులు పాత చింతకాయ పచ్చడే అంటూ పెదవి విరిచేస్తున్నారు. పైగా, కొందరు ఇండియా అన్న పేరును ఎంచుకోవడాన్ని కూడా సమర్థించడం లేదు. ముఖ్యంగా, కాంగ్రెస్‌ను సమర్థించేవారు కూడా ఆ భావనకు రావడానికి కారణం లేకపోలేదు. ఒకవేళ ఇండియా పేరుతో ఈ కూటమి ఎన్నికలకు వెడితే, బీజేపీ కూటమి భారత్ పేరుతో వస్తే, జాతీయ భావనతో ఉన్న ప్రజలు భారత్‌ను సమర్థిస్తారు తప్ప ఇండియాను కాదని వారి భయం. నేడు హిందుత్వ భావాలకు ప్రజలు పెద్ద పీట వేస్తున్నారు. నేను హిందువును అంటూ జంకు లేకుండా చెప్పుకుంటున్నారు. సెక్యులరిజం తమ రక్తంలోనే ఉందని, కొత్తగా దాని గురించి మాట్లాడ నక్కర్లేదని భావిస్తున్నారు. ఇటువంటి వాతావరణంలో, ప్రతిపక్షాలు ప్రజలకు సిద్ధాంత పరంగా, భావపరంగా, అభివృద్ధిపరంగా ఏం అందించబోతున్నాయి అన్నదే ప్రశ్న. ఈ భేతాళ ప్రశ్నకు ఈ విపక్ష విక్రమార్కులు సరైన సమాధానం చెప్తేనే వారికి భవిష్యత్తు ఉంటుంది.

అంతేతప్ప, విదేశాలకు వెళ్ళి మాతృదేశాన్ని తక్కువ చేసి చూపుతూ, తనకు సహాయానికి రమ్మని విదేశీయులను ఆహ్వానిస్తే ప్రజలు అంగీకరిస్తారను కోవడం కాంగ్రెస్ పార్టీ తప్పిదమే. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎన్ని తప్పులు చేసినప్పటికీ, విదేశాలలో ఏనాడూ దేశాన్ని తక్కువ చేసి చూపలేదు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత, వారసుడు రాహుల్ గాంధీకి వివరించే ప్రయత్నం విదేశాలలోనే జరిగి నప్పటికీ ఆ వ్యక్తి నోరు నొక్కి వేయడాన్ని అందరం టీవీల్లో చూశాం. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ఇప్పుడు ఒక వెలుగు వెలిగిపోతోంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడమే కాదు, మూడవ స్థానాన్ని చేజిక్కించు కోవడానికి వేగంగా దూసుకువెళుతోంది. ఈ విషయాలను ప్రజలు గ్రహించారు, విశ్వసిస్తున్నారు, సగర్వంగా తమను తాము భారతీయులుగా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బయటి శక్తుల సాయంతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ వంటి పార్టీలను ప్రజలు సమర్థిస్తారా అన్నది కూడా బలమైన ప్రశ్నే.

ఇన్ని కోణాలలో తప్పటడుగులు వేస్తున్న ప్రతిపక్షాలు ఇండియా అన్న పేరు పెట్టుకున్నంత మాత్రాన ప్రజామోదం పొందగలవా? కాదనే అనిపిస్తుంది, ఇప్పటివరకూ వచ్చిన సర్వేలన్నీ కూడా మోదీ గెలుపు ఖాయమని వెల్లడిస్తున్నాయి. ఇప్పుడు బీజేపీకి గెలుపు సమస్య కాదు, తాము కోరుకుంటు న్నట్టుగా మూడు వందలకు పైగా స్థానాలను సాధించడం. ప్రతిపక్షాలు భారీ కూటమిగా ఏర్పడి నట్టు సంకేతాలిస్తూ పెద్ద సభను ఏర్పాటు చేసుకున్న రోజే విదేశాల నుంచి తిరిగి వచ్చిన ప్రధాని మోదీ ఎన్డీయే కూటమి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ★





# మిల్లర్ల మాయాజాలం.. 'కార్పొరేషన్' కుదేలు

**తెలంగాణలో రైస్‌మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ధాన్యం విషయంలో అటు అధికార యంత్రాంగం, ఇటు ప్రజాప్రతినిధులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు జోరుగా వస్తున్నాయి. నిబంధనల ప్రకారం సర్కారుకు రావాల్సిన బియ్యం విషయంలో ప్రభుత్వ పెద్దలు మొద్దునిద్రలో ఉన్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. వేల కోట్ల రూపాయల విలువైన ధాన్యం సేకరిస్తున్న మిల్లర్లు... సర్కారుకు చేరవేయకుండా బయట మార్కెట్‌లో అమ్మేసు కుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజాప్రతినిధులు మిల్లర్లతో ములాఖత్ కావడమే ఇందుకు అసలు కారణమన్న విమర్శలు వస్తున్నాయి. సేకరిస్తున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేయకున్నా అడిగేవాళ్లు లేరనే ఆవేదన వ్యక్తమవు తోంది. అయితే, అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఈ పరిణామాలు ప్రయోజనం చేకూరుస్తు న్నాయన్న చర్చ కూడా జరుగుతోంది. ఇక, ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీఎంలు, డీఎస్‌వోలు... ఎవరూ ఈ విషయంపై దృష్టి సారించడం లేదని, ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అంటు న్నారు. మిల్లర్లు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండు పంటలకు సంబంధించి 75 లక్షల టన్నుల బియ్యం బకాయి పడ్డారని వీటి విలువ రూ.26,250 కోట్లు ఉంటుందని చెబుతున్నారు.**

పై పరిణామాలు, పరిస్థితులను గమనిస్తే కేసీఆర్ ప్రభుత్వం రైస్‌మిల్లర్లతో ములాఖత్ అయిపోయిందా? వేల కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు అప్పనంగా కట్టబెట్టి సర్కారు చోద్యం చూస్తోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆ ధాన్యాన్ని ఆడించకుండా ప్రభుత్వ పెద్దల సహకారం తోనే రైస్‌మిల్లర్లు బ్లాక్‌మార్కెట్లో అమ్ముకొని కోట్లకు పడగలెత్తుతున్నారా? అన్న సందేహాలు చుట్టుముడుతున్నాయి. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీస్తున్నా పట్టని అధికార పక్షం పెద్దలు అవినీతి, అక్రమాలకు నిలయమైన రైస్‌మిల్ పరిశ్రమను తమపాలిట బంగారు బాతులా చూస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే మిల్లర్ల నుంచి బియ్యం రికవరీపై దృష్టిపెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కొన్ని సీజన్ల నుంచి ధాన్యం సేకరణ, సీఎస్‌సీకి మిల్లర్ల బకాయిలు పేరుకు పోవడం చూస్తే పై వాదనలన్నీ నిజమే అనే అభిప్రాయం కలుగుతోంది. ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి సీఎస్‌సీకి అప్పగించాల్సిన మిల్లర్లు ఆ పని చేయకపోగా, ఆ ధాన్యాన్ని దర్జాగా అమ్ముకుంటున్నారని, ఇదంతా తెలిసినా, సర్కారు ఏ చర్యలూ తీసుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగాన్ని వినియోగించి రైస్‌మిల్లర్ల ముక్కుపిండి బియ్యాన్ని వసూలుచేసే ప్రయత్నాలు ఎక్కడా చేయటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2019-2023 వరకు రైస్ మిల్లర్ల నుంచి పౌరసరఫరాల సంస్థకు అందాల్సిన బియ్యం అక్షరాలా రూ.28,700 కోట్ల విలువైన 82 లక్షల మెట్రిక్ టన్నులుగా లెక్కలు చెబుతున్నాయి.

కేసీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ధాన్యం, బియ్యం సేకరణ, మిల్లర్ల నుంచి సేకరణ, పీడీఎస్ పంపిణీ కాస్త నియంత్రణలోనే సాగిందని అధికారవర్గాలు అంటున్నాయి. టీఆర్ఎస్ సర్కారు తొలి విడత అధికారం చేపట్టిన సమయంలో 2014 నుంచి 2018 మధ్యకాలంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు పౌరసరఫరాలశాఖ కమిషనర్లుగా, పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లుగా పనిచేశారు. ఆ సమయంలో ధాన్యం సేకరణ సహా పీడీఎస్ వ్యవస్థను గాడిలో పెట్టారని చెబుతున్నారు. అవినీతి, అక్రమాలకు దాదాపుగా అడ్డుకట్ట వేశారంటున్నారు. ఆ తర్వాత బాధ్యతలు చేపట్టిన ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఆ ఆనవాయితీని కొనసాగించే ప్రయత్నం చేశారంటున్నారు. కానీ, దేనినీ సీరియస్‌గా పట్టించుకోవద్దని, చూసీచూడనట్లు వ్యవహరించాలని అత్యున్నతస్థాయి నుంచి మౌఖిక ఆదేశాలు రావటంతో అది తన వల్ల కాదని ఆయన బాధ్యతల నుంచి వైదొలిగారట. ఆ తర్వాత మరో రిటైర్డ్ ఐఏఎస్ అధికారికి పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, కార్పొరేషన్ ఎండీగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆ అధికారి కూడా నిజాయతీపరుడు, మంచి అధికారనే పేరుంది. కానీ, ఆయన మెతక వైఖరే ఇప్పుడు కార్పొరేషన్ దివాలా తీయటానికి కారణమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అప్పులు రూ. 60 వేల కోట్లకు చేరుకున్నాయంటేనే కార్పొరేషన్ పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా 2018లో కేసీఆర్ పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చాక ధాన్యం సేకరణలో అవినీతి, అక్రమాలు తారస్థాయికి చేరాయన్న వాదనలు ఉన్నాయి. 2019-2022 మధ్య కాలానికి సంబంధించి రైస్‌మిల్లర్ల వద్ద ఇంకా 7 లక్షల మెట్రిక్ టన్నుల బకాయి ఉన్నాయి. ఈ బియ్యం విలువ రూ.2వేల 450 కోట్లు కావటం గమనార్హం. ఇక 2022- 23 ఏడాది రెండు పంటలకు సంబంధించి రూ. 26,250 కోట్లు. అయితే, ఈ బియ్యం అప్పగించటానికి సెప్టెంబరు 30వ తేదీవరకు గడువు ఉంది. ఈ స్వల్ప వ్యవధిలో రైస్‌మిల్లర్లు నిర్దేశిత లక్ష్యం పూర్తిచేసే పరిస్థితులు

సుజాత గోపగోని, 6302164068




ఏమాత్రం కనిపించటం లేదంటున్నారు నిపుణులు. రాష్ట్రంలో మూడు వేలకు పైచిలుకు మిల్లులు ఉంటే, రోజుకు కనీసం 10 వేల టన్నుల బియ్యం కూడా ఎఫ్‌సీఐకి డెలివరీ చేయడం లేదని చెబుతున్నారు.

ఈ పరిణామాల వెనుక మరో కోణం ఉందన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అధికార బీఆర్ఎస్ ఎంపీలు, మంత్రులకు రైస్‌మిల్ ఇండస్ట్రీ బంగారుబాతులా మారిందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ధాన్యం సేకరణ నుంచే అక్రమాలు మొదలవుతున్నాయంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు సగటున 10 కిలోలు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అన్నిచోట్లా కాకున్నా, ఆయా ప్రాంతాల్లో సెంటర్ల నిర్వాహకులు, పీఏసీఎస్ సిబ్బంది, సీఈవోల నుంచి మొదలుకొని డిప్యూటీ తహసీల్దార్లు, తహసీల్దార్లు, డీఎస్‌వోలు, జిల్లా మేనేజర్లు, అడిషనల్ కలెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సెంటర్లలో తరుగు తీసిన తర్వాత... రైస్‌మిల్లర్ల తరుగు తీసి... మొత్తం కలిపి క్వింటాకు 200 రూపాయల దాకా దోచుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలా రైతులు గడిచిన సీజన్‌లోనే ఒక ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున నష్టపోయారు. ఇదంతా ఒకెత్తయితే.. ఎలాంటి బ్యాంకు గ్యారెంటీ లేకుండా, కనీసం అగ్రిమెంటు కూడా లేకుండా కేసీఆర్ ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు కోట్ల రూపాయల విలువైన ధాన్యం అప్పగించింది. రైస్‌మిల్లర్లలో ఎక్కువమంది ఆ ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారన్న ఆరోపణలున్నాయి. నాలుగేళ్లుగా ధాన్యం సేకరణలో జరుగుతున్న అవినీతి, అక్రమాలతో రైస్‌మిల్లర్లు వందల కోట్ల రూపాయలకు పడగలెత్తారని చెప్పుకుంటున్నారు. మిల్లర్ల అసోసియేషన్ కూడా ఆర్థికంగా బలోపేతమైందని, జీవోలు, నిబంధనలు కూడా మార్చే స్థాయికి మిల్లర్లు ఎదిగారని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు.. రైస్‌మిల్లర్లతో ములాఖత్ అయిపోయారన్న చర్చ జోరుగా నడుస్తోంది. పార్టీ అవసరాలు, ప్రభుత్వ అవసరాలకు రైస్‌మిల్లర్లను వినియోగించుకుంటున్నారని గుసగుసలాడుకుంటున్నారు. ఎన్నికల సమయంలో కూడా పెద్ద ఎత్తున రైస్‌మిల్లర్లు ఫండింగ్ చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులే చెప్పుకుంటున్నాయి. మరో మూడు, నాలుగు నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో రైస్‌మిల్లర్ల సేవలను ఆ ఎన్నికల్లో కూడా వినియోగించుకునే వ్యూహంలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారని బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు అమ్ముకొని, సీఎంఆర్ కోటా భర్తీ చేయటానికి పీడీఎస్ బియ్యంపైనే ఆధారపడుతున్నారు. పీడీఎస్ బియ్యాన్ని రీ– సైక్లింగ్ చేసి ఇచ్చినా, బస్తాలు మార్చేసినా, రంగు మారినా, నాణ్యత లేకపోయినా... పౌర సరఫరాల సంస్థ కనీసం పరిశీలించడం లేదన్న విమర్శలున్నాయి. అధికారులు కళ్లు మూసుకొని ఆ బియ్యం తీసుకుంటున్నారని అంటున్నారు. ఈ ప్రక్రియలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని చెబుతున్నారు. కిందిస్థాయి నుంచి మొదలుకొని పౌరసరఫరాల భవన్ ఉన్నతాధికారుల వరకు లెక్క ప్రకారం మామూళ్లు తీసుకుంటున్నారని కూడా చర్చ జరుగుతోంది. కానీ, ఎఫ్‌సీఐ అయితే బియ్యం ఏమాత్రం నాణ్యత లేకపోయినా తిరస్కరిస్తుంది. దీంతో నిబంధనలు కఠినంగా ఉన్నాయని, ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వటం తమవల్ల కాదని రైస్‌మిల్లర్లు మొండికేస్తున్నారు.

గత కొన్నేళ్లుగా రాష్ట్ర బడ్జెట్ నుంచి పౌర సరఫరాల సంస్థకు నయా పైసా కేటాయించలేదు. పైగా సకాలంలో బియ్యం రికవరీ కూడా చేయక పోవడంతో కార్పొరేషన్ 60వేల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని లెక్కలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు రైస్ మిల్లులు ఆదాయ వనరుల్లా మారిపోవటంతో ఎవరూ కార్పొరేషన్‌కు రావాల్సిన బకాయిలపై ఒత్తిడి చేయటంలేదని చెబుతున్నారు. డిప్యూటీ తహసీల్దార్లు, తహసీల్దార్లు, డీఎస్‌వోలు, జిల్లా మేనేజర్లు, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్లతోపాటు పౌరసరఫరాల సంస్థ అధికారులు, సిబ్బంది, మేనేజింగ్ డైరెక్టర్ దాకా రికవరీపై దృష్టిపెట్టేలా చేస్తే మిల్లింగ్, సీఎంఆర్ డెలివరీ గాడిన పడుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

పౌరసరఫరాల సంస్థకు మిల్లర్లు ఈస్థాయిలో బకాయిలు పడగా.. ప్రభుత్వ రైస్‌మిల్లులంటూ కొత్త నినాదం బయలుదేరింది. రైతులు పండించిన ప్రతి గింజను కొంటున్నామని కేసీఆర్ ప్రభుత్వం పదేపదే చెబుతోంది. అయితే.. తాలు, తరుగు పేరుతో ధాన్యం సేకరించేటప్పుడు సేకరణ కేంద్రాల నిర్వాహకులు భారీగా కోత పెడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో, ప్రభుత్వంపై విమర్శలొచ్చాయి. ఈ సీజన్‌లో ధాన్యం సేకరణలో 10 కిలోల తరుగుతో క్వింటాకు 200 రూపాయల చొప్పున కోతపడింది. ఈ లెక్కన ఒక ఎకరానికి 6 వేలరూపాయల చొప్పున రైతులు నష్టపోయారు. కేసీఆర్ ప్రభుత్వం ఒక ఎకరానికి రైతుబంధు పేరిట 5వేల రూపాయలు ఇచ్చి... ధాన్యంలో తరుగు పేరుతో 6 వేల రూపాయలు దోచుకున్నదని రైతులు, రైతు సంఘాలు, విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే సేకరణపరంగా వచ్చిన ఈ వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకే... ప్రభుత్వ రైస్‌మిల్లుల అంశాన్ని కేసీఆర్ ప్రభుత్వం తెరపైకి తెచ్చిందనే చర్చ జరుగుతోంది. జిల్లాకు ఒకటి, రెండు రైస్‌మిల్లులను ప్రభుత్వమే ఏర్పాటుచేస్తుందని, ఆధునిక టెక్నాలజీతో కూడిన మిల్లులు ఏర్పాటుచేస్తామని, 2 వేల కోట్ల రూపాయలతో కొత్త రైస్‌మిల్లులు నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. అయితే, ఈ ప్రతిపాదన ఎప్పటికి కార్యరూపం దాలుస్తుందో అన్న చర్చ జరుగుతోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

పౌరసరఫరాల సంస్థకు మిల్లర్లు ఈస్థాయిలో బకాయిలు పడగా.. ప్రభుత్వ రైస్‌మిల్లులంటూ కొత్త నినాదం బయలుదేరింది. రైతులు పండించిన ప్రతి గింజను కొంటున్నామని కేసీఆర్ ప్రభుత్వం పదేపదే చెబుతోంది. అయితే.. తాలు, తరుగు పేరుతో ధాన్యం సేకరించేటప్పుడు సేకరణ కేంద్రాల నిర్వాహకులు భారీగా కోత పెడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో, ప్రభుత్వంపై విమర్శలొచ్చాయి. ఈ సీజన్‌లో ధాన్యం సేకరణలో 10 కిలోల తరుగుతో క్వింటాకు 200 రూపాయల చొప్పున కోతపడింది. ఈ లెక్కన ఒక ఎకరానికి 6 వేలరూపాయల చొప్పున రైతులు నష్టపోయారు.





# అప్పు మీద

**నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన రూ. 7,14,891 కోట్ల అప్పుతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. గత అప్పులతో కలిపి ఇది రూ. 10.77 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది కూడా మరో రూ.33 వేల కోట్ల అప్పులు చేసే పరిస్థితి ఉంది. అంటే 11 లక్షల కోట్ల అప్పుల భారం రాష్ట్రంపై ఉందన్నమాట. ఈ రుణాలకు ఏటా రూ.50 వేల కోట్లు వడ్డీ చెల్లించాలి. రాష్ట్రానికి వివిధ రూపాల్లో 1.25 లక్షల కోట్లు ఆదాయం వస్తున్నా ఇంత అప్పు ఎందుకు చేశారనేది అందరినీ వేధిస్తున్న ప్రశ్న. అయితే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఈ ప్రశ్నకు సమాధానం రావడం లేదు.**

వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయలేదు. పోనీ ప్రజలన్నా సంతోషంగా ఉన్నారా? అంటే అదీ లేదు. ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని తీవ్రంగా బాధిస్తోంది. పెరిగిన ధరలు, కరెంటు ఛార్జీలు, పన్నులతో ఆర్థిక భారాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పోవడంతో ప్రజలు మరింత పేదరికంలో కూరుకు పోయి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల భారం మోయలేక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రంగా నిలువ నుంది. దేశాన్ని అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలపాలనే ప్రధాని నరేంద్రమోదీ సంకల్పానికి ఏపీ పాలన ఒక అవరోధం కానుంది.

**అప్పుల కుప్పం**

రాష్ట్ర విభజన నాటికి రూ.97 వేల కోట్ల రుణం ఉంది. అది ఇప్పటికి రూ.10.77 లక్షల కోట్లకు చేరింది. 2014-2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.2.65,365 కోట్లు అప్పు చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లలో చేసిన అప్పు రూ.7,14,891 కోట్లు. భారతీయ రిజర్వ్ బ్యాంకు ద్వారా అధికారికంగా చేసిన అప్పు రూ.2లక్షల 39వేల 716 కోట్లు కాగా, అనధికారిక అప్పు రూ.4లక్షల వేల కోట్లుగా ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యంపై రానున్న ఆదాయాన్ని చూపి 9.62 శాతం వడ్డీపై 8వేల 305 కోట్లు అప్పుగా తెచ్చారు. వివిధవర్గాల సంక్షేమానికి అంటూ ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను చూపించి రూ. 98వేల 603 కోట్లు అప్పు చేశారు.



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**
**ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ**

కలెక్టరేట్లు సహా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రాష్ట్ర భవిష్యత్తును ఈ ప్రభుత్వం సర్వనాశనం చేసింది. రాష్ట్రానికి వివిధ రూపాల్లో వచ్చే ఆదాయం రూ.90 వేల కోట్లు. కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటా శాతాన్ని పెంచి రాష్ట్రానికి రూ.35 వేల కోట్లు ఇస్తోంది. మొత్తం రూ.1.25 లక్షల కోట్ల ఆదాయం వస్తోంది. సంక్షేమం కోసం రూ.2.50 లక్షల కోట్లు పంపిణీ చేసినట్లు చెబుతున్న రాష్ట్ర నాయకత్వం మిగిలిన రూ. 4.75 లక్షల కోట్లతో ఏం చేసిందో ఎవరికీ చెప్పడంలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై ప్రజలకు ఎన్నో అనుమానాలు కలుగు తున్నాయి. నాలుగేళ్లలో చేసిన అప్పు ఎంత? పథ కాలపై ఖర్చు చేసింది ఎంత? అనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

**తెచ్చిన నిధులేవి?**

రాష్ట్ర ప్రభుత్వం రూ. 7,14,891 కోట్ల అప్పు చేసినా వాటితో రాష్ట్రంలో జరిగిన పనులు ఏమైనా ఉన్నాయా అంటే భూతద్దంలో వెదికినా కనిపించడం లేదు. గ్రామీణ, పట్టణ, జిల్లా రహదార్లు మొత్తం ధ్వంసమైపోయాయి. కొత్త రోడ్లను వేయడం అటుంచి కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. సాగునీటి ప్రాజెక్టులు, కల్వర్టులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, డ్రైనేజీలు, మంచినీటి పైపులైన్లు, కొత్త రైల్వే లైన్లు... ఇలా ప్రభుత్వం ఏ పనీ చేయలేదు. కేంద్రప్రభుత్వం ప్రధాని ఆవాస్ యోజన కింద నిర్మించే ఇళ్లకు ఆర్థిక సహకారాన్ని అందించడం లేదు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదు. కాంట్రాక్టర్లకు పాతబకాయిలు చెల్లించకపోవడంతో కొత్త పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. సుమారు రూ. 70 వేలకోట్ల వరకు బకాయిలు ఉండవచ్చనేది అంచనా. ఒకటి రెండు బిల్లులు చెల్లిస్తా రనుకుంటే, దానికి భారీగా కమీషన్లు ఆశించడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమ గోడు ఎంత వెళ్లబోసుకున్నా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసిన రూ.7.14 లక్షల కోట్లలో సంక్షేమానికి పోను మిగతా రూ. 4.75 లక్షల కోట్లు దేనికి ఖర్చుచేశారనేది ప్రశ్నార్థకం. అక్కడక్కడ కట్టిన కొన్ని పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన పనులే.

**పంచాయతీ నిధులు దారి మళ్లింపు**

సర్పంచుల ఖాతాల్లో వేసిన నిధులను మళ్లించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుంది. గతంలో రూ. 8వేల 660 కోట్ల పంచాయతీ నిధులను ప్రభుత్వం తీసుకుంది. ఇప్పుడు కేంద్రం పంచాయ తీలకు ఇచ్చిన రూ. 2వేల 20 కోట్లనూ దారి మళ్లించ డంపై మండిపడుతున్నారు. విద్యుత్ బకాయిల పేరుతో పంచాయతీలలో ఉన్న నిధులు కూడా తీసుకోవాలని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. 1984



# అప్పుతో జనం తిప్పలు

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడంతో అభివృద్ధి పనుల మాట అటుంచి వీధి లైట్లు మార్చ డానికి, కొళాయిల మరమ్మతులను కూడా చేపట్టలేక పోతున్నామని, కనీసం పారిశు ధ్య కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఉత్సవ విగ్రహాలుగా మార్చే సిందని, తమను ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని వాపోతున్నారు.

నుంచి పంచాయతీలకు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నారని, ఇప్పుడు పంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించాలని వైసీపీ ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని సర్పంచులు అంటున్నారు. స్థానిక సంస్థల పరిపుష్టికి చేయూతనివ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను డబ్బుల కోసం వేధించడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడంతో అభివృద్ధి పనుల మాట అటుంచి వీధి లైట్లు మార్చ డానికి, కొళాయిల మరమ్మతులను కూడా చేపట్టలేక పోతున్నామని, కనీసం పారిశుధ్య కార్మికులకు వేత నాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఉత్సవ విగ్రహాలుగా మార్చే సిందని, తమను ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పలేని నిస్సహాయస్థితిలో ఉన్నామని వాపోతున్నారు. గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఉన్న తమకు ఈ ప్రభుత్వం విలువ లేకుండా చేసిందని సర్పంచుల అభిప్రాయం. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు వచ్చిన తర్వాత తాము కేవలం ఉత్సవ విగ్రహాలుగా మారామని అంటున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకున్న తమకు, వాలంటీర్‌కు ఉన్న గౌరవం కూడా దక్కడం లేదని అంటున్నారు.

**సర్పంచ్‌లతో కలిసి బీజేపీ ఉద్యమం**

పంచాయతీలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని, దారి మళ్లించిన నిధులను తక్షణం పంచాయతీలకు జమచేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. గ్రామాలను గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వంపై పోరాటానికి నడుం బిగించింది. పంచాయతీలకు రూపాయి కూడా ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి తీరును నిలదీసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుబాటి పురందేశ్వరి నిర్ణయం తీసుకున్నారు. ఈ సమస్యపై గట్టిగా పోరాటం చేయాలని ఆమె నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో జోనల్ సమావేశాలు ఏర్పాటుచేసి పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపే కార్యక్రమాన్ని ప్రొద్దుటూరులో ఆమె ప్రారంభించారు. రాయలసీమ జోనల్ పరిధిలోని నేతలు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీల నిధుల అంశంపై చర్చించారు. డెబ్బై ఐదేళ్లలో ఎప్పుడూ పంచాయతీలకు ఇలాంటి దుస్థితి ఎదురుకాలేదని ఆవేదన చెందారు. పంచాయతీల పరిపుష్టికి కేంద్రం పంపిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఎలా వాడుకుంటుంది. సర్పంచులు చేస్తున్న విజ్ఞప్తులను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు' అని ప్రశ్నించారు.

ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ప్రతి మండలం నుంచి వందమందికి తగ్గకుండా జిల్లాకు 5 వేల మంది చొప్పున కలెక్టరేట్ల వద్ద నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు10న చేపట్టే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది పల్లెప్రగతికి కేంద్రం ఇవ్వబోయే నిధులు నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి జమ అయ్యేలా కేంద్ర పెద్దలతో తాను మాట్లాడతానని పురందేశ్వరి చెప్పారు. ★

## ఆర్.ఎస్.ఎస్. సీనియర్ ప్రచారక్ మదన్‌దాస్ దేవి ఇక లేరు

నివాళి



*రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సీనియర్ ప్రచారక్ మదన్‌దాస్ దేవి జులై 24న తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 81 సంవత్సరాలు. ఆర్.ఎస్.ఎస్.లో అఖిల భారత సహ సర్‌కార్యవాహగా, అంతకన్న ముందు ఏబీవీపీ అఖిల భారత సంఘటన మంత్రిగా మదన్‌దాస్ దేవి మార్గదర్శనం చేశారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బెంగళూరులో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఏడాది క్రితం హరిద్వార్‌లోని పాలంపూర్‌లోని ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందారు. మదన్‌దాస్ దేవి బాల్యం నుండి దేశసేవలో తన జీవితాన్ని గడిపారు. ఆయన మార్గదర్శనంలో వివిధ క్షేత్రాలలో కార్యకలాపాలు విస్తృతమయ్యాయి. మదన్‌దాస్‌దేవి మరణం సంఘ కార్యకర్తలకు తీరని లోటు.* ★



# మేటి వైద్యుడు సుసేణుడు

రామాయణంలో సుసేణుడు మనకు తక్కువసార్లే కనిపించినప్పటికీ, ఆయన పాత్ర మాత్రం తక్కువదేమీ కాదు. ఆయన వానర భల్లూకాలకి వైద్యుడు. ఇంద్రజిత్తు ప్రయోగించిన సమ్మోహనాస్త్రం, నాగాస్త్రం తదితర ఇతర శక్తిమంతమైన అస్త్రాలకు స్పృహ తప్పి పడిపోయిన వానరవీరులు, ముఖ్యంగా లక్ష్మణుడికి చికిత్స చేసేందుకు కావలసిన వనమూలికలను తీసుకు రమ్మని హనుమకు చెప్పింది సుసేణుడే.

సుషేణుడు వానరసేనకు నాయకత్వం వహించే మహావీరుడు. రామరావణ యుద్ధంలో వానరులెందరో అశువులు బాసినప్పుడు తక్కిన వారు నిరాశా నిస్పృహలలో కూరుకుపోయి ఉన్నప్పుడు సుసేణుడు వారికి ధైర్యవచనాలు చెప్పి వారిలో తిరిగి పోరాట స్ఫూర్తిని నింపిన సమర్థుడైన సేనానాయకుడు. అంతెందుకు, ఇంద్రజిత్ ప్రయోగించిన అస్త్రంతో నేలకూలిన లక్ష్మణుని చూసిన రాముడు 'లోకంలో భార్యను సంపాదించుకో వచ్చు గాని, సహోదరుని ఎలా సంపాదించుకుంటాం? అయోధ్యకు వెళ్లి సుమిత్రాదేవి ముఖాన్ని ఎలా చూడగలను? నా బిడ్డ ఏడీ అంటే ఏమని సమాధానం




❋ తాత్వి'కత' ❋

# ఇంగిత జ్ఞానం

ఓ రాజు, సేవకుడు గుర్రాలమీద వస్తున్నారు.

బహు దూరం వచ్చారు. రాజుకు దాహం వేసింది.

ఎక్కడైనా దగ్గర్లో నీరు దొరుకుతుందేమోనని చూశాడు.

దగ్గర్లో ఎక్కడా ఇళ్లు లేవు. అయితే ఓ చోట కంచె కనిపించింది. దానికో తీగ అల్లుకునుంది. దానికో పండు కనిపించింది. దాన్నయినా కోసుకు తిని గొంతు తడుపుకోవాలనుకున్నాడు రాజు.

అతని మాటగా సేవకుడు వెళ్లి ఆ పండుని కోసుకొస్తానన్నాడు.

తానూ వస్తానని రాజు కూడా వెళ్లాడు. ఇద్దరూ అక్కడకు చేరేసరికి ఓ గొంతు వినిపించింది, ఎవరంటూ. ఆ మాట విని రాజు, సేవకుడు మాట వినిపించిన దిశలోకి చూశారు.

కంటి చూపులేని ఓ బిచ్చగాడు. అక్కడికి దగ్గర్లోనే ఉన్న ఓ చెట్టు కింద కూర్చుని ఉన్నాడతను. ఆ గొంతు అతనిదే. ఎవరని అడిగింది అతనే. పైగా ఆ పండు తినేది కాదన్నాడా బిచ్చగాడు.

రాజు చూశాడు. ఇతనికి కంటిచూపు లేదు. మరి ఇతనికి అక్కడున్న తీగకు ఓ పండు ఉందన్న సంగతి ఎలా తెలిసింది అని రాజుగారి సందేహం. అయినా, అతనికి దాని గురించి ఏం తెలుస్తుంది కానీ నువ్వెళ్లి ఆ పండు కోసుకురా అన్నాడు రాజు సేవకుడితో.

సేవకుడు పండు కోసుకొచ్చాడు. ఆత్రంగా దానిని నోట్లో పెట్టుకున్న రాజు వెంటనే ఉమ్మేశాడు. కారణం... అది కటిక చేదుగా ఉంది.

రాజు ఆశ్చర్యంతో అది తినే పండు కాదన్న విషయం నీకెలా తెలిసింది అని అడిగాడు బిచ్చగాడిని.

అప్పుడు ఆ బిచ్చగాడు చెప్పాడు....అయ్యా ! ఇది నలుగురూ వచ్చిపోయే చోటు. అది తినగలిగే పండైతే, ఇంతకాలం ఇక్కడ ఉంటుందా....అది తినే పండు కాదు కాబట్టే ఇక్కడ ఎవరూ దాని జోలికి పోలేదు అని అనుకున్నా నన్నాడు.

దాంతో రాజు దాహం తీర్చుకోవడానికి ఏం చేయాలా అని ఆలోచించాడు.

అప్పుడు సేవకుడు రాజా, ఇక్కడి నుంచి నాలుగు వైపులకూ నాలుగు కాలిబాటలున్నాయి. నేనిటు నుంచి తూర్పు దిశకు పోతాను. అక్క డెక్కడైనా నీటి స్థావరాలు ఉంటే నీరు తీసుకువస్తాను అన్నాడు.

అప్పుడు బిచ్చగాడు జోక్యం చేసుకుని అయ్యా, తూర్పు దిశలోకి వెళ్తే మీకు నీరు దొరకదు...దక్షిణ దిశలో వెళ్తే మీకు నీరు లభిస్తుంది. మీ దాహం తీరుతుంది అని చెప్పాడు.

అయితే రాజుకి మళ్ళీ అనుమానమేసింది. అవును గానీ, నీకెలా తెలుసా విషయం అన్నాడు రాజు.

అయ్యా, నన్ను చూడండి....నా ఒంటి మీద చొక్కా లేదు. దక్షిణ దిశ నుంచి వీచే గాలి చల్లగా తగులుతోంది నాకు...అందుకోసమే అలా చెప్పానన్నాడు బిచ్చగాడు. రాజు అతని వంక తదేకంగా చూశాడు. మన ఆస్థానంలో ఇలాంటి మనిషి ఉంటే ఎంతో ఉపయోగంగా ఉంటుందనుకున్నాడు. అతనితో మరో మాట మాటాడక అమాంతం రెండు చేతులతో ఎత్తి గుర్రం మీద కూర్చోపెట్టుకుని తన కోటకు తీసుకుపోయాడు.

రోజూ అతనికి పప్పు అన్నం పెట్టమని ఆదేశించాడు. అలాగే జరుగుతోంది. ఆ రాజుగారి ఆస్థానానికి ఓ రోజు ఓ వజ్రాల వ్యాపారి వచ్చాడు.

రాజు అతని దగ్గర తీసుకున్న వజ్రాలన్నిటిని అంధ బిచ్చగాడికి ఇచ్చి పరిశోధించమన్నాడు. అతను అవి తీసుకుని ఒక్కొక్కటీ శోధించాడు. వాటిని రెండు వర్గాలుగా విభజించాడు.

కుడివైపున ఉన్నవన్నీ వజ్రాలు. ఎడమవైపున ఉన్నవన్నీ వొట్టి గాజుముక్కలు అని చెప్పాడతను.

అదెలా కనిపెట్టావు అని అడిగాడు రాజు. అప్పుడు బిచ్చగాడు ఒక్కొక్క రాయి తీసుకుని అరచేతిలో ఉంచుకుని మూసేసాను. అప్పుడు మన దేహంలోని

చెప్పగలను?' అంటూ రోదిస్తుండగా... వానర వైద్యుడైన సుసేణుడు రాముడిని ఓదార్చాడు.

"రామచంద్ర ప్రభూ! లక్ష్మణుడు మరణించలేదు. ఇది కేవలం మూర్ఛ మాత్రమే. శ్వాస ఆడుతున్నది. అవయవాలన్నీ ప్రసన్నంగా ఉన్నాయి. ముఖంలో కళ తగ్గలేదు. విచారించవద్దు" అంటూ ధైర్యం చెప్పి, హనుమంతునితో "మహావీరా! ఇంతకు ముందు నీకు జాంబవంతుడు చెప్పిన ఓషధి పర్వతం ఉన్న ప్రదేశానికి వెంటనే వెళ్లి, అక్కడ 'సంజీవ కరణి' మొదలైన ఏ ఓషధులున్నాయో లక్ష్మణుని జీవింపజేయడానికి ఆ ఓషధులు తీసుకొనిరమ్ము" అని చెప్పాడు. ఉత్తర క్షణంలో హనుమంతుడు రివ్వున ఎగిరి వెళ్లి ఆ ఓషధి పర్వతాన్ని మొత్తం పెకలించి రాముని సన్నిధికి తీసుకొచ్చాడు.

సుసేణుడు ఆ ఓషధులను వాసన చూపించగానే లక్ష్మణుడు సంపూర్ణ ఆరోగ్యంతో లేచి కూర్చున్నాడు.

అంతకుముందు ఇంద్రజిత్తు, తన మాయతో అటు సీతమ్మకేమో, రామలక్ష్మణుల తలలను, ఇటు రామలక్ష్మణులకు తెగి నెత్తురోడుతున్న సీత తలను చూపించి బెదిరిస్తుండగా, సుసేణుడు అదంతా రాక్షస మాయేనని రామునికి చెప్పి మనసుకు సాంత్వన కలిగించాడు. మూర్ఛిల్లిన సౌమిత్రితో పాటు వానరులకు సంజీవనీ మూలికతో చికిత్స చేసి ఆరోగ్యాన్ని చేకూర్చిన సుసేణుడు చిరస్మరణీయుడు. ★



వేడి రాయికి ఎక్కితే అది వజ్రం. అవి వేడెక్కకపోతే వొట్టి గాజుముక్క అన్నాడు బిచ్చగాడు. రాజుకు ఆశ్చర్యం వేసింది. సరే, ఈరోజు నుంచి అతనికి పెరుగన్నం కూడా పెట్టండి అన్నాడు రాజు.

రాజుగారి ఆదేశాలు పాటించి అతనికి పప్పు, పెరుగు అన్నాలు పెట్టసాగారు.

ఓరోజు అడిగాడు అతనిని....అందరూ నన్ను బిచ్చగాడి రాజు అని అంటున్నారు. ఎందుకంటే నువ్వేం చెప్తే అది నేను చేస్తున్నానట అని అన్నాడు.

అది నిజమే. కానీ నువ్వు అట్లాగే ఉండాలన్నాడు బిచ్చగాడు.

ఎందుకలా అంటున్నావు అని అడిగాడు రాజు.

నువ్వు నిజంగానే రాజవంశానికి చెందినవాడివై ఉంటే నేను అది తినే పండు కాదని చెప్పినప్పుడే నువ్వు నా సమర్థతను మెచ్చుకుని నీ మెడలో ఉన్న హారాన్ని నాకు కానుకగా ఇచ్చే వాడివి. అంతే తప్ప, ఏ రాజు కూడా ఇంత పప్పన్నం, అంత పెరుగన్నం పెట్టడు అన్నాడు. అతను చెప్పిన మాటలన్నీ విన్న రాజు అవును నిజమే. నేను రాజువంశానికి చెందిన వాడిని కాను. నీలాగా బిచ్చం అడుక్కుంటూ ఉండేవాడిని.

ఈ దేశ సంప్రదాయం ప్రకారం ఈ కోట ఏనుగు నా మెడలో ఓ పూలదండ వేయడంతో నేను రాజునయ్యాను కానీ, పూర్వపు బుద్ధులు ఎక్కడకు పోతాయి అంటూ సిగ్గుతో తలవంచుకున్నాడు రాజు. చూపు లేకున్నా ఇంగిత జ్ఞానం ఎంత ముఖ్యమైనదో చాటి చెప్పిందీ కథ. ★





# జ్ఞాపక శక్తి పెంచే గరుగ కాయలు

మనకు సహజ సిద్ధంగా లభించే కొన్ని రకాల పండ్లలో పాలపండ్లు ఒక రకం. రసాయనాలు, పురుగు మందులు వాడే అవసరం లేకుండా ఇవి సహజ సిద్ధంగా లభిస్తాయి. ఈ పండ్లల్లో పాలు ఉంటాయి. కనుక వీటిని పాలపండ్లు అంటారు. తీయగా ఉండే ఈ పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లల్లో విటమిన్ సి, కెరోటనాయిడ్స్, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, బి కాంప్లెక్స్ విటమిన్స్, విటమిన్ ఎ, క్యాల్షియం, ఐరన్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు ఎంతో శక్తి లభిస్తుంది. పిల్లలకు ఈ పండ్లను ఇవ్వడం వల్ల వారిలో ఎదుగుదల చక్కగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. రక్తం శుద్ధి అవుతుంది. నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోటి పూత తగ్గడంతో పాటు దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ఈ కాయలను మజ్జిగలో ఊరవేసుకుని తింటూ ఉంటారు. నిమ్మకాయ పచ్చడిలో వేసుకుంటారు. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండవచ్చు. అదే విధంగా గరుగ కాయలను తీసుకోవడం వల్ల శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు తొలగిపోతాయి. రక్తంలో చక్కెర సాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగు పడుతుంది. అలాగే ఈ కాయలను తినడంవల్ల నాడీ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

మెదడు చురుకుగా పని చేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు రాకుండా ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు తగ్గుతాయి.

లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. లైంగిక సమస్యలతో బాధపడే వారు ఈ గరుగ కాయలను తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ★

"మూడు నెలలు మాత్రమే బతుకుతాడు అన్న మా అబ్బాయి ఆరు నెలలు బతికాడు. ఆ ఆరునెలల కాలంలో ప్రతిరోజూ నాకు గుర్తుంది. ఇలాంటి సన్నివేశాలు నేను ఎన్నో రాసాను. ఆ ఆరు నెలల సంఘర్షణని నేను రాయాలి. అది అసలు సిసలు రచన... నేను రాయవలసిన హార్ట్ టచింగ్ స్టోరీ... అయితే అది నేను రాయలేను" అన్నాడు.

"అదేంటి సార్... వందల సినిమాలు రాసిన మంచి రచయిత. ఆయన రాయలేకపోవటం ఏమిటి?"

భుజాలు ష్రగ్ చేసాడు గోవింద్.

"ఆరు నెలలపాటు ప్రతి నిమిషం ఆయన నరకం అనుభవించారు. అది ఆయన మాత్రమే రాయగలరు సర్".

"ఎవరి బాధల్ని వారు, ఎవరి జీవితానుభవాల్ని వారు బాగా రాయగలరు అనటాన్ని అందరం ఒప్పుకుంటాం. అది పూర్తిగా నిజం కాదు. ఎదుటి వారి బాధల గురించి విన్నప్పుడు కూడా మనం స్వంతం చేసుకోవచ్చు. ఎంత ఖరీదయిన ఆభరణాని కయినా ఓ చేర్పు కావాలంటారు. అవునా?"

అప్పుడు రిత్విక్‌కి తన నవల గుర్తు వచ్చింది. అందులో చివరికి ఒక్క వాక్యం ఉంటుంది. దాంతో నవల ముగుస్తుంది. కానీ ఆ వాక్యం రిత్విక్‌ది కాదు. రాస్తున్నప్పుడు అలాంటి వాక్యం ఎందుకు తట్టలేదో ఇప్పటికీ అర్థం కాదు. ఆ ఒక్క వాక్యం నవల మొత్తం సారాంశాన్ని చెప్పటమే కాకుండా ఓ స్థాయికి తీసుకువెళ్లింది. మరో సందర్భంలో ఓ పేజీ ఎడిట్ అయింది. అప్పుడు రిత్విక్ పడిన బాధ అంతా ఇంతా కాదు.

అప్పుడు ఆ ఎడిటర్‌ని అడిగి చివరి సన్నివేశం గురించి వివరించాడు. అది విన్నాక ఆయన నొచ్చు కుంటూ ఈ పేజీ ఎలా మిస్సయిందో తెలియదు. పుస్తకంగా తీసుకువచ్చినప్పుడు తప్ప కుండా యాడ్ చెయ్యి అన్నారు.

"ఏంటి రిత్విక్ ఆలోచిస్తున్నావు?"

అప్పుడు రిత్విక్ ఆ నవల గురించి చెప్పాడు.

"ఆ వాక్యం మీది సార్. ఆ నవల చదివిన వారు ముఖ్యంగా ముగింపు వాక్యం చాలా బాగుంది అని ప్రశంసించారు. ఓ రచనకి ఎడిటర్ ఎంత అవసరమో మరోసారి గుర్తు చేశారు'' అనగానే చిన్నగా నవ్వాడు...

"ఆ మిత్రుడు నన్ను ఒక రచయితను చూసి పెట్టు... నీ దృష్టిలో మంచి రచయితలు ఉంటారు కదా అని రిక్వెస్ట్ చేసాడు. అప్పుడు నాకు నువ్వు గుర్తొచ్చావు రిత్విక్".

అప్పుడు ఆనందం కలిగింది.

"సినిమాల్లో కూడా మంచి రచయితలు ఉన్నారు. అది నా ఫ్రెండ్‌కి తెలుసు. అయినా అతనికి ఆ వాతారణం ఇష్టంలేదు".

"నేను కూడా టీ.వి. రంగంలో ఉన్నాను సర్".

"అప్పుడప్పుడు నాకు అనుమానం వస్తుంది. ఇన్ని సంవత్సరాలు అక్కడ ఉన్నా, నీ హృదయాన్ని ఎలా కాపాడుకోగలుగుతున్నావని. నువ్వు పొల్యూట్ కాలేదు రిత్విక్... అంతేకాదు, నువ్వు ఎన్ని సీరియల్స్ రాసినా



ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

11



# మహా సంకల్పం



సాహిత్యాన్ని ఎలా వదలలేదు అని....”

“ఇంకోటి చెబుతున్నా. మనం అనేక అంశాల మీద పోటీలు పెడుతుంటాం. ఏ పత్రికకి ఎలా రాస్తే బహుమతి వస్తుంది అనే దృష్టి నీకు లేదు. నువ్వు రాయాలనుకున్నది రాస్తావు. ఎవరు ఎందుకు రాస్తున్నారో నేను గుర్తు పట్టలేనా రిత్విక్...”

ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు.

“సరే... ఇప్పుడు నువ్వు ఆ కథ రాయాలి అంటే నువ్వు నా మిత్రుడితో ఉండాలి. అతను చెప్పింది నువ్వు రికార్డ్ చేసుకోవాలి”.

“కానీ వారు ఇప్పటికీ బిజీగా ఉన్నారు”.

“నిజమే. ఇప్పటికిప్పుడు తన కమిట్ మెంట్స్ వదులుకోవటం కష్టం. తను ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లాలి. అలాగే తను చర్చల కోసం, షూటింగ్‌ల కోసం విదేశాలు వెళ్తుంటాడు. అవసరం అయితే నువ్వు కూడా వెళ్లాల్సి వుంటుంది”.

“ఇందుకేనా సర్ నన్ను రమ్మంది” అడిగాడు రిత్విక్.



“కాదు. ఇది ఓ చిన్న భాగం. మనం చేయవలసిన పనులు ఇంకా వున్నాయి. నీకు మనీ అవసరమా... అడగటం మరిచిపోకు”.

“అవసరం లేదు సర్. నేను అన్ని ఏర్పాట్లూ చేసి వచ్చాను”.

“అలా కాదు. నువ్వు మా కోసం కొన్ని కమిట్‌మెంట్స్ వదులుకున్నావు. నీ బ్యాంక్ ఎకౌంట్ నెంబర్ చెప్పు. నేను ట్రాన్స్‌ఫర్ చేయిస్తాను” అన్నాడు.

“అది కాదు సర్”.

“ఈ విషయంలో నువ్వు ఇంకేమి చెప్పవద్దు” అన్నాడు గోవింద్

* * *

భువనేశ్వరి ఏదో ఆలోచనల్లో ఉంది.

ప్రభాత్ బయటకు వెళ్తూ ఆగి, ఆమె దగ్గరకు వెళ్లాడు.

“నేను ఈ రోజు ఢిల్లీ వెళ్లాలనుకుంటున్నాను. తిరిగి రావటానికి నాలుగు రోజులు పట్టవచ్చు”.

“ఢిల్లీ ఎందుకు?”

“మనం కొన్న లాండ్ రిజిస్ట్రేషన్‌కి చిన్న ప్రాబ్లమ్ ఉందని చెప్పారు. అది పొలిటికల్‌గా డీల్ చేయాల్సి ఉంది. పోనీ నువ్వు కూడా వస్తావా?”

“నేను ఒక్కదాన్నీ హోటల్లో కూర్చుని ఏం చేయాలి? అయినా మీరు ఢిల్లీ కంటే ముందు యు.కె. వెళ్లి వస్తే బాగుంటుంది”.

“ఇంతకు ముందు మనం రెండుసార్లు వెళ్లాం. అయినా రస అక్కడ ఉంది కదా, నీకు చూడాలనిపిస్తే వెళ్లిరా”.

“రస గురించి మాట్లాడాలి. మీరు పది నిమిషాలు స్పేర్ చేయగలరా?”

అతను వాచ్ చూసుకుంటూ ఆమె ఎదురుగా కూర్చున్నాడు.

“మీరు కొంటున్న ల్యాండ్ మన రసజ్ఞ హాస్పటల్స్ కోసమే కదా”.

“అవును”.

“అది ప్రస్తుతం పెండింగ్‌లో పెట్టటం మంచిది”.

అతను నొసలు చిట్లించాడు.

“రస మీతో మాట్లాడిందా?”

“లేదు... అయినా తను బిజీగా ఉంటుంది కదా!”

“ఆస్కార్ వైల్డ్‌తో...”

“నాకు అర్థం కాలేదు. హీ ఈజ్ నో మోర్ కదా....”

“ఆయన వెళ్తూ... వెళ్తూ తన బుక్స్ కొన్ని ఈ ప్రపంచం మీద వదిలి వెళ్లాడు కదా. అవన్నీ చదువుతుందంట. మీకు ఇంకో విషయం చెప్పాలి. మా అక్క వాళ్లు అమరావతిలో సెవెన్ స్టార్ హోటల్ కట్టబోతున్నారంట”.

“బ్యాడ్ ఐడియా... ఇంకా నయం నేను ఏదో ఇండస్ట్రీ పెడతారేమో అనుకున్నాను”.

“ఇప్పుడు ఫుడ్‌కి మించిన ఇండస్ట్రీ ఏముంది ప్రభాత్? దాంతో ఆగరంట. తిరుపతిలో, ఆ తర్వాత చెయిన్ హాస్పటల్స్ ప్లాన్‌లో వున్నాయి”.

“చాలా విషయాలు తెలుసుకున్నావు. ఇవన్నీ అమెరికాలో కూర్చుని ఎలా చేస్తారు?”

“ఇండియా వస్తారు. ఇప్పుడు కూతురూ, అల్లుడూ ఉన్నారు. వాళ్లు చూసుకుంటారు. సరయూ మన రసలా కాదు. దానికి స్పీడ్ ఎక్కువ. అసలు మా నాన్న ముందు నుండి వసుంధరని ప్రమోట్ చేస్తూ వచ్చాడు. నన్ను పట్టించుకోలేదు” అంది కోపంగా.

“ఆయన ప్రమోట్ చేయటం ఏమిటి? నిన్ను చదువుకోవద్దు అన్నారా? నువ్వు చదువుతానంటే అమెరికా, యు.కె. పంపించనన్నారా..? నువ్వు నాకు పల్లెటూర్లు కావాలి. అమ్మమ్మ-నానమ్మ కావాలంటూ తిరిగావు”.

“నీకు మామగారంటే సాఫ్ట్ కార్నర్ వున్నట్లుంది”.

“ఏ మాత్రం లేదు. వాస్తవం మాట్లాడుతున్నాను. మీ ఫాదర్ ఎంతోమందికి ఉపయోగపడ్డారు. అందులో బంధువులున్నారు. స్నేహితులున్నారు. అఫ్‌కోర్స్ నా వరకు ఉపయోగపడలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకి రమేష్ అంటే ఇష్టం అనిపిస్తుంది”.

“అనిపించటం కాదు. అది నిజం. సరయూ ఇప్పుడు రూల్ చేయాలనుకుంటోంది. ఇప్పటి వరకు



పి. చంద్రశేఖర ఆజాద్
9246573575

ఆగారు. ఇక ముందు అది చేసే పనుల్ని మనం కళ్లు పెద్దవి చేసుకుని చూడాలి. మనం ఉన్న ఆస్తుల్ని అమ్ముకు తింటున్నాం" అంది నిరసనగా...

"నువ్వు అలా మాట్లాడితే ఎలా? మనకు కలిసిరాలేదు. అయినా ఇంకొకరితో కంపారిజన్ ఎందుకు?"

"నేను దేశంలో అందరితో కంపేర్ చేసుకోవటం లేదు. నా అక్కతో కంపారిజన్. ఒకే రక్తం పంచుకుని పుట్టాం. ఆయన సిక్ అయిన ఇండస్ట్రీస్ మనకు యిచ్చాడు. లాభాలన్నీ వారి వాటాకి వెళ్లాయి".

"ఈ విషయాల గురించి మనం తర్వాత మాట్లాడుకుందాం. ముందు రస గురించి చెప్పు".

"మనం తన మీద చాలా ఆశలు పెట్టుకున్నాం. హాస్పటల్ వద్దు అంది. తను ఇప్పుడే చదువు పూర్తి చేయదంట. పిహెచ్.డి. చేస్తుందంట. సైంటిస్ట్ అవుతుందంట".

ఆలోచనలో పడ్డాడు.

"సరయూకున్నంత ఫైర్ దానికి లేదు. సరయూని చూస్తుంటే నాకు వసుంధర గుర్తు వస్తుంది. రస నాలాంటిది. రమేష్, వసుంధర, సరయూని ముందు నుండి కాలిక్యులేటెడ్‌గా పెంచారు".

"భువనా... నువ్వు అమ్మాయిని తక్కువ చేసి మాట్లాడితే నాకు బాగుండదు. ఆక్స్‌ఫోర్డ్ యూనివర్సిటీలో సీట్ తెచ్చుకోవటం అంటే ఏంటనుకున్నావు. అక్కడ పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ లేదు. సరయూ దృష్టి బిజినెస్. రస దృష్టి అదికాదు. అయినా తను ఇంకా చదువుకుంటోంది. తను రకరకాలుగా అనుకుంటోంది. ఎక్కడయినా సెటిల్ కావచ్చు భువనా..."

"ఆ తర్వాత మీ ఇష్టం. తన ఇష్టం. నేను చెప్పాలి కాబట్టి చెప్పాను. ఇప్పుడు నువ్వు ఆ లాండ్ విషయంలో ముందుకు వెళ్లటం మంచిది కాదు. రస కోసం అయితే రిస్క్ తీసుకోవద్దు" అంది.

ప్రభాత్ కారు వెనకాల కూర్చున్నాడు.

అతడికి రమేష్ గుర్తు వస్తున్నాడు. తోడల్లుడు, భువనకి కంపారిజన్ వద్దు అని చెప్పాడు. అది లేకుండా ఎలా వుంటుంది? రమేష్, తనూ ఇద్దరూ సోదరుల వరస అవుతారు-ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా! ఇంతకు ముందు ఎప్పుడన్నా కలిసే వారు. అతనికి, వసుంధరకి కూడా ఇండియా కంటే అమెరికా ఇష్టం.

వచ్చినప్పుడు బాగానే మాట్లాడేవాళ్లు.

అయినా అందులో ఏదో దర్పం కనిపించేది.

ఇది నా దృష్టి లోపమా అనుకునేవాడు.

అతను ఇంజనీరింగ్ చేసాడు. వాళ్ల నాన్న భూస్వామి. వందల ఎకరాలు వున్నాయి. అతనితో పోల్చుకుంటే తను చాలా చిన్నవాడు. అయినా భువనను తనకు ఇవ్వటం వెనక చాలా చర్చలు జరిగాయి. అవన్నీ వివరంగా తెలియవు. వసుంధర, భువనేశ్వరిల మధ్య చిన్నప్పటి నుంచి ఓ పోటీ లాంటిది ఉంది.

మొదట్లో వసుంధర భువనకంటే తన ఫ్రెండ్స్‌కి ఎక్కువ విలువ యిచ్చేది. భువన అంటే చిన్న చూపు. ఆమెలో బలహీనతలను ప్రత్యేకంగా చూపించేదని భువన అంటుంది. భువన అమ్మమ్మ దగ్గర కొంతకాలం ఉంది. ఆమె పూజలు, ఆమె భావాలు బాగా ప్రభావం చూపించాయి.

ముఖ్యంగా భువనకి సెంటిమెంట్లు ఎక్కువ. నమ్మకాలు ఎక్కువ. ఓ పెద్ద కుటుంబంలో ఇదో చిత్రమైన కాంట్రాస్ట్. క్రమంగా భువన మారి పోయింది. ఇద్దరికీ ఒకే అమ్మాయి. వసుంధర వాళ్లు ఇంకొకరిని కనాలనుకోలేదు. అబ్బాయి కావాలనే సెంటిమెంట్ రమేష్‌కి, వసుంధరకి లేవు. అయినా కొంత కాలం ఆగారు. వారు ఆపరేషన్ చేయించుకున్నారని తెలిసాక మాత్రం భువన చేయించుకుంది.

ఇవన్నీ ఆలోచిస్తుంటే చిత్రంగా ఉంటుంది అనుకున్నాడు ప్రభాత్. అప్పుడతనికి అత్తగారు గుర్తొచ్చింది.

ఆమె తులసి!

* * *

తులసి న్యూయార్క్‌లో వుంటోంది.

వసుంధర-రమేష్ అక్కడ ఉంటారు. వారితోనే ఉంటుంది. ఆమె పడక కుర్చీలో వాలి కళ్లు మూసుకుని వుంది. అడుగుల చప్పుడు వినిపిస్తే కళ్లు తెరిచి చూసింది. రెండు గ్లాసుల్తో జ్యూస్ తీసుకు వచ్చింది వసుంధర. అమ్మకు అందించింది.

ఎదురుగా కూర్చుంది.

"సరయూ, అల్లుడూ అమరావతికి వెళ్తున్నారమ్మా" అంది.

"ఎప్పుడు?"

"ఈ రోజు రాత్రి ప్రయాణం".

"మళ్లీ ఎప్పుడు వస్తారు?"

"తెలియదు. చాలా పనుల మీద వెళ్తున్నారు".

"ముంబయ్ కూడా వెళ్తారా?"

"నాకు తెలియదు. అయినా అక్కడికి వెళ్లకుండా వుండరు".

"భువనని కలుస్తున్నారా?"

అప్పుడు వసుంధర జ్యూస్ సిప్ చేస్తుండి పోయింది తప్ప మాట్లాడలేదు. అదే సమయంలో రసజ్ఞ గుర్తు వచ్చింది.

"అమ్మమ్మా" అంటూ తను కనిపించగానే పరుగులు తీసుకుంటూ వచ్చేది. అలా కాళ్లకు చుట్టుకుపోయేది.

అప్పుడు చాలా సంతోషం కలిగేది.

"అమ్మమ్మా... నువ్వు ఎప్పుడూ యంగ్‌గా కనిపిస్తావు... అసలు నీ వాయిస్ ఎంత స్వీట్‌గా వుంటుంది! తాత నీ వాయిస్ కోసం నిన్ను చేసుకుని వుంటాడు కదూ" అనేది కాస్త పెద్దయ్యాక.

నిజంగానే తులసి కంఠం బాగుంటుంది. అది విన్నవారు ఆమెకి డెభై అయిదు సంవత్సరాలు వుంటాయనుకోరు. సరయూ కోసం ఫోన్ చేసినప్పుడు ఎప్పుడన్నా మాట్లాడేది. వాళ్ల ఫ్రెండ్స్ "హూ ఈజ్ దట్ గాల్" అనేవారు.

"గ్రాండ్ మా" అంటే నమ్మేవారు కాదు. ఓ సారి ఇంటికి తీసుకు వచ్చి చూపించింది. ఆమెతో మాట్లాడాక మాత్రం థ్రిల్లింగ్ గా ఫీలయ్యేవారు.

"అమ్మా... నీకు భువనని చూడాలని ఉందా?"

ఆమె ఆలోచనల నుండి బయటపడి...

"నాకేనా చూడాలనిపించేది. భువనకి ఉండదా? కనీసం ఎప్పుడన్నా ఫోన్ చేసి అమ్మా.... ఎలా వున్నావు అని అడుగుతుందా? నాకు మీ ఇద్దరూ రెండు కళ్లు అంటే మా అమ్మకు ఒకటే కన్ను అనటం నేను మరిచిపోగలనా!"

"మరెందుకు సరయూ-భువనను కలుస్తుందా అని అడిగావు?"

"అడిగాను! నేను భువనని కూడా కన్నాను. దానికి నీ మీద ద్వేషం ఎందుకు? నేను ఏం తక్కువ చేసాను వసూ" అంది.

"అలాంటి విషయాలు ఎందుకు ఆలోచిస్తున్నావు... కొన్ని మనం వదిలేయాలి. నువ్వు ఉన్నంత కాలం హాపీగా వుండు".

"అంతకంటే చేయగలిగిందేముంది. రెండో మనవరాలి పెళ్లికి మనల్ని పిలుస్తారా?"

(సశేషం)



భువనకి సెంటిమెంట్లు ఎక్కువ. నమ్మకాలు ఎక్కువ. ఓ పెద్ద కుటుంబంలో ఇదో చిత్రమైన కాంట్రాస్ట్. క్రమంగా భువన మారి పోయింది. ఇద్దరికీ ఒకే అమ్మాయి. వసుంధర వాళ్లు ఇంకొకరిని కనాలనుకోలేదు. అబ్బాయి కావాలనే సెంటిమెంట్ రమేష్‌కి, వసుంధరకి లేవు. అయినా కొంత కాలం ఆగారు. వారు ఆపరేషన్ చేయించుకున్నారని తెలిసాక మాత్రం భువన చేయించుకుంది.



# కనుకొనల్లో మెరిసే నీరు...

మన బ్రతుకుల్ని
భ్రష్టు పట్టించేవారు
ఓటును నోటుతో
కొనే నాయకులే.

ఉరకలేసే మనసు
మన మేధస్సులోనిదే
ఎగసిపడే కెరటం
సముద్రం లోనిదే.

నాడు పచ్చగా మెరుస్తూ
చిగురించిన ఆకు
నేడు వడలిపోతూ
రేపు రాలిపోతుంది.

గుండె లోతుల్లోని
కదలికలకు భావం
కనుకొనల్లో
మెరిసే నీరే.

చూస్తే అన్నీ కాగితాలే
చూసి చెత్తలో వేసేవి కొన్ని
బీరువాలో దాచేవి మరికొన్ని
బ్యాంకుల్లో దాచేవి ఇంకొన్ని.

మనసున్నది మన
మధుర భావాలు పంచడానికి
మనకు నోరున్నది
ఊరకుక్కల్లా అరవడానికి కాదు.

సంస్కృతి విలువ
సంస్కార హీనులకక్కర్లేదు
సంప్రదాయం అంటే
అజ్ఞానులకర్థం కాదు.

రెచ్చగొట్టారని
రెచ్చిపోతే
ఖర్చయ్యేది
మన బ్రతుకులే.

పచ్చని ఆకులు తినే
విషక్రిములను చూస్తే
దేశాన్ని మింగేసే
ద్రోహులు జ్ఞప్తికొస్తారు.

నేను అభినయంలో
భావాన్నై చలిస్తున్నాను
నేను నర్తకి కాలి
అందియనై రవళిస్తున్నాను.

నేను కవి కలమునై
భావ వీచికలు విరజిమ్ముతున్నా
నేను ప్రజల గుండెల్లో
చైతన్య జ్యోతినై వెలుగుతున్నా

నేను గాయకుల
కంఠస్వరాన్నై పలుకుతున్నా
నేను వీనుల విందు
చేసే గానాన్నై వినిపిస్తున్నా.

- సింగంపల్లి



# అరబ్ దేశాలతో బలీయ

**అరబ్ దేశాలు మన ప్రధాని నరేంద్రమోదీని ఎందుకు అంత గాఢంగా అభిమానిస్తున్నాయి? యూఏఈతో సంబంధాలకు భారతదేశం ఎందుకు అంత ప్రాధాన్యం ఇస్తోంది? ఈ రెండు దేశాల మధ్య గత కొన్నేళ్లుగా వాణిజ్యం పెరుగుతూ రావటానికి కారణం ఏమిటి? మొన్న ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోదీ మరోమారు ఈ దేశాన్ని సందర్శించారు. ఈ దఫా పర్యటనతో రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి? ఇవన్నీ చూద్దాం**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అబుదాబీలో చేసిన ఒక రోజు పర్యటన భారత్, యూఏఈ సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. అబుదాబీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బీన్ జాయద్ ఆల్ నహ్యాన్‌తో కలిసి బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంచుకునే లక్ష్యంతో సమగ్ర చర్చలు జరిపారు. స్థానిక కరెన్సీలలో వాణిజ్య వ్యవహారాలను చేపట్టేందుకు భారతదేశం, యూఏఈ ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌లను అనుసంధానించడానికి, గల్ఫ్ దేశంలో ఐఐటీ-ఢిల్లీ క్యాంపస్ తెరిచేందుకు అంగీకరించారు.

అసలు అరబ్ దేశాలకు భారత్ ఎందుకంత ప్రాధాన్యం ఇస్తోందనే అంశం ఆసక్తికరం. సుమారు కోటి మంది గల యూఏఈ జనాభాలో ప్రవాస భారతీయులు దాదాపు 35 శాతం ఉన్నారు. వీళ్లందరు అక్కడ చాలా రంగాల్లో పని చేస్తున్నారు. యూఏఈ ఆర్థిక వ్యవస్థకు వారెంతో కీలకం. అదే సమయంలో విదేశాల్లో స్థిరపడిన భారతీయులు 2018లో తమ ఇళ్లకు రూ. 6.4 లక్షల కోట్లు పంపితే, యూఏఈలో పనిచేస్తున్న వారి వాటా రూ. లక్ష కోట్లు. సౌదీ అరేబియా నుంచి రూ. 91 వేల కోట్లు, కువైట్ నుంచి రూ. 33 వేల కోట్లు, ఒమన్ నుంచి రూ. 27 వేల కోట్లు పంపించారని అంచనా. విదేశీ మారకద్రవ్యం విషయంలో ఆ దేశానికి ఉన్న ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోవచ్చు.

2022-23 ఆర్థిక సంవత్సరంలో యూఏఈ, భారతదేశానికి మూడో అతిపెద్ద ముడిచమురు సరఫరాదారు. భారతదేశం చమురు దిగుమతుల్లో యూఏఈ వాటా పది శాతం వరకు ఉండేది. 2030 నాటికి యూఏఈ నుంచి చమురుయేతర వ్యాపారాన్ని రూ. 8 లక్షల కోట్లకు పెంచాలని భారతదేశం నిర్ణయించింది. గత ఏడాది కుదిరిన సీఈపీఏ (సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం) భారతదేశం, యూఏఈ మధ్య పెరుగుతున్న సంబంధాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. గత దశాబ్ద కాలంలో భారతదేశం సంతకం చేసిన తొలి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇదే. భారత్ 2011లో జపాన్‌తో చివరిగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసింది.



2027నాటికి భారతదేశం తన ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని 5 ట్రిలియన్ డాలర్లకు పెంచాలనుకుంటోంది. ఇందులో భాగంగా 2030 నాటికి ఎగుమతులను ఒక ట్రిలియన్ డాలర్లకు పెంచాలనుకుంటోంది. సీఈపీఏ ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

మోదీ ప్రధాని అయిన నాటి నుంచి యూఏఈతో సంబంధాలు మెరుగుపడుతూ వస్తున్నాయి. తన తొమ్మిదేళ్ల పాలనలో గల్ఫ్‌లోని ఇస్లామిక్ దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ఆయన దృష్టిసారించారు. 2015 ఆగస్టులో మొదటి పర్యటన, రెండోది 2018 ఫిబ్రవరిలో, మూడోది ఆగస్టు 2019లో, నాల్గవది 2022 జూన్‌లో చేశారు. తాజా పర్యటన ఐదోది. ఇందిరాగాంధీ తర్వాత యూఏఈని సందర్శించిన భారత ప్రధాని మోదీయే. ఇందిర 1981లో యూఏఈలో పర్యటించారు. ఆ తర్వాత 34 ఏళ్లకు మోదీ వెళ్లారు.

మోదీ విదేశాంగ విధానంలో యూఏఈకి ఇస్తున్న గౌరవం, 2017లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బయటి ప్రపంచానికి తెలిసింది. ఆ సమయంలో మోదీ ప్రభుత్వం మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. అప్పుడు నహ్యాన్ యూఏఈ అధ్యక్షుడు కాదు, అబుదాబి క్రౌన్ ప్రిన్స్. సంప్రదాయం ప్రకారం భారతదేశం ఒక దేశ ప్రధాని లేదా అధ్యక్షుడిని గణతంత్ర దినోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తుంది. అయితే 2017లో రిపబ్లిక్ డేకి అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా వచ్చారు.

మరోవైపు ఐక్యరాజ్యసమితి 28వ వాతావరణ మార్పు సదస్సు సీవోపీ-28ని యూఏఈ నిర్వహిస్తోంది. అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీ గ్రూప్ సీఈఓ సుల్తాన్ అహ్మద్ అల్‌జబీర్‌ను దానికి చైర్మన్‌గా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నియమించింది. ఈ ఏడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 వరకు దుబాయ్‌లో ఈ సదస్సు జరగనుంది. సీవోపీ-28 అధ్యక్ష పదవి విషయంలో యూఏఈకి మోదీ పూర్తి



**డాక్టర్ పార్థసారథి చిరువోలు**
సీనియర్ జర్నలిస్ట్

బంధం

మద్దతును ప్రకటించారు.

**భారత్ పై ఆశలు**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాలు ఆహార భద్రత విషయంలో తీవ్రంగా ఆలోచించవలసి వచ్చింది. అరబ్ ప్రపంచానికి 60 శాతం ఆహారం రష్యా, ఉక్రెయిన్‌లనుంచి వస్తుంది. అందువల్ల ఈ యుద్ధం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను కదిలించింది. ఈ యుద్ధం సుదీర్ఘంగా సాగుతుండటంతో యూఏఈ అప్రమత్తమైంది. ఆహార మిగులు దేశంగా ఉన్న భారతదేశంపై దృష్టి సారించింది.

భారత ఆయుధాలపై ఆ దేశం ఆసక్తి చూపుతోంది. బ్రహ్మోస్ క్షిపణిని కొనుగోలు చేయాలనుకుంటోంది. దీంతో పాటు భారత్‌తో కలిసి మిలటరీ హార్డ్‌వేర్‌ను కూడా తయారు చేయాలనుకుంటోంది. ఇది భారత మేకిన్ ఇండియా ప్రచారానికి కూడా ఉపయోగపడుతుంది. తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ యూఏఈ ఇండియాకు మద్దతుగా ఉంది. యూఏఈ దృష్టి ఇప్పుడు ఫుడ్ బిజినెస్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై పడింది. ఈ వ్యాపారాలన్నింటికీ భారతదేశాన్ని నమ్మకమైన భాగస్వామిగా చూస్తోంది పెట్టుబడులు పెట్టాలనుకుంటోంది.

యూఏఈతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 1970లలో కేవలం రూ. 1,400 కోట్లు మాత్రమే ఉంది. అది ఇప్పుడు రూ.7 లక్షల కోట్లకు పెరిగింది. 2021-22లో అమెరికా, చైనా తర్వాత యూఏఈ భారతదేశానికి మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా తర్వాత యూఏఈకి భారత్ అత్యధికంగా ఎగుమతులు చేస్తోంది. యూఏఈలో భారత రాయబారి సంజయ్ సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒక్క ఏడాదిలోనే యూఏఈతో భారత్ వాణిజ్యం 19 శాతం పెరిగింది.

**రెండు దేశాల నేతలు ఏం చర్చించారు?**

మోదీ తన తాజా పర్యటనలో యూఏఈ అధ్యక్షుడితో ఇంధనం, ఆహార భద్రత, రక్షణ సహా అనేక అంశాలపై చర్చించారు. యుఎఇ-ఇండియా సంబంధాలు అన్ని రంగాలలో అద్భుతమైన పురోగతిని సాధించాయని ఈ సందర్భంగా రెండు దేశాల నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. భారతదేశం-యూఏఈ వాణిజ్యం 2022లో 85 బిలియన్ల అమెరికన్ డాలర్ల స్థాయికి పెరిగింది. 2022-23 సంవత్సరానికి యూఏఈ భారతదేశం మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా, రెండో అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా మారిందని పేర్కొన్నారు.

సంబంధిత సెంట్రల్ బ్యాంక్‌ల గవర్నర్‌లు సరిహద్దు లావాదేవీల కోసం స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఆయా సెంట్రల్ బ్యాంక్‌ల గవర్నర్‌ల ద్వారా ఇంటర్ లింకింగ్ పేమెంట్, మెసేజింగ్ సిస్టమ్‌లపై అవగాహన ఒప్పం దంపై సంతకాలు చేశారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పరిష్కరించుకోవడానికి రెండు దేశాల మధ్య స్థానిక కరెన్సీ వ్యవస్థను అభివృద్ధి చేయడం పరస్పర విశ్వాసానికి ప్రతిబింబమని నేతలు అభిప్రాయపడ్డారు.

జాతీయ కార్డ్ స్విచ్‌లను ఇంటర్‌లింక్ చేయడం ద్వారా దేశీయ కార్డ్ స్కీమ్‌ల పరస్పర అంగీకారాన్ని కూడా ఇటువంటి సహకారం కలిగి ఉంటుంది. ఈ వ్యవస్థల మధ్య ఏకీకరణ రెండు దేశాల పౌరులు, నివాసితుల ప్రయోజనం కోసం చెల్లింపు సేవలకు ప్రాధాన్యతను మెరుగుపరుస్తుంది.

గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ (గిఫ్ట్ సిటీ)లో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ) మెరుగుపరచాలని నాయకులు నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్, సోలార్ ఎనర్జీ, గ్రిడ్ కనెక్టివిటీలో ఇరుపక్షాలు తమ సహకారాన్ని ముందుకు తీసుకువెళతాయి. భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వ్‌ప్రోగ్రామ్ సహా ఎనర్జీస్పెక్ట్రమ్‌లో పెట్టుబడులను పెంచేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి.

భారతదేశంలో ఫుడ్ కారిడార్ల ప్రాజెక్టులతో సహా ఆహారం, వ్యవసాయ వాణిజ్యాన్ని మెరుగుపరిచేందుకు నాయకులు తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఈ ప్రాంతంలోని ప్రాజెక్టుల ప్రారంభ సాకారంకోసం యూఏఈ వివిధ భారతీయ వాటాదారులతో సంప్రదించాలని నిర్ణయించింది.

వ్యాక్సిన్‌లు ఔషధాల ప్రపంచ ఆరోగ్య సరఫరా గొలుసులో విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా మారడానికి రెండు దేశాల సామర్థ్యాన్ని చర్చించారు.

భారతదేశం, యూఏఈ, భాగస్వామ్య పొరుగు ప్రాంతాలలో శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ ప్రాంతంలో సముద్ర భద్రత, కనెక్టివిటీని బలోపేతం చేయడానికి ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్ట

> **భారత ఆయుధాలపై ఆ దేశం ఆసక్తి చూపు తోంది. బ్రహ్మోస్ క్షిపణిని కొనుగోలు చేయాలను కుంటోంది. దీంతో పాటు భారత్‌తో కలిసి మిలటరీ హార్డ్‌వేర్‌ను కూడా తయారు చేయాలనుకుంటోంది. ఇది భారత మేకిన్ ఇండియా ప్రచారానికి కూడా ఉపయోగపడుతుంది.తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ యూఏఈ ఇండియాకు మద్దతుగా ఉంది. యూఏఈ దృష్టి ఇప్పుడు ఫుడ్ బిజినెస్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై పడింది. ఈ వ్యాపా రాలన్నింటికీ భారతదేశాన్ని నమ్మకమైన భాగ స్వామిగా చూస్తోంది పెట్టుబడులు పెట్టాలనుకుంటోంది.**

ప్రణాళికను వారు అభినందించారు. ఇది భారతదేశంలో యూఏఈ పెట్టుబడి అవకాశాలను మరింత సులభతరం చేస్తుంది.

❖ అబుదాబీలో ఐఐటి(ఢిల్లీ) ఏర్పాటు కోసం భారత విద్యా మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అబుదాబి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్‌ల మధ్య త్రైపాక్షిక అవగాహన ఒప్పందం కుదిరింది. గత ఏడాది ఫిబ్రవరిలో ఇద్దరు నేతల మధ్య జరిగిన వర్చువల్ సమ్మిట్ సందర్భంగా, యూఏఈలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని స్థాపించడానికి అంగీకరించారు. ఇరుపక్షాలు గత రెండేళ్లుగా అవిశ్రాంతంగా కృషిచేశాయి. ఎనర్జీ ట్రాన్సిషన్ అండ్ సస్టైనబిలిటీలో మాస్టర్స్ ప్రోగ్రా మ్‌ను అందించడం ద్వారా జనవరి 2024 నాటికి ఐఐటీ ఢిల్లీ-అబుదాబి కార్యరూపం దాలుస్తుంది. సెప్టెంబర్ 2024 నుండి ఇందులో ప్రవేశాలు చేపడతారు.

చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత పరచుకునేందుకు నాయకులు అంగీకరించారు. డిఫెన్స్ ఎక్స్ఛేంజీలు, అనుభవాలను పంచుకోవడం, శిక్షణ,సామర్థ్యాన్ని పెంపొందించడానికి కూడా వారు అంగీకరించారు.

❖ సరిహద్దు తీవ్రవాదం, తీవ్రవాద సంస్థకు నిధులు తదితర అంశాల్లో పోరాటానికి ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకోవాలని అంగీకరించారు.

❖ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి విషయాలలో, ముఖ్యంగా 2022లో, రెండు దేశాలు యూఎన్ ఎస్‌సీలో శాశ్వత సభ్యులుగా పనిచేసినప్పుడు, ఇరుపక్షాల మధ్య సమన్వయంపై కూడా ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రతామండలిలో సభ్యుడిగా కొనసాగిన కాలంలో యూఏఈ సాధించిన విజయాలను ప్రధాని మోదీ కొనియాడారు. యూఎన్ ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం భారతదేశం వేసిన బిడ్‌కు యూఏఈ తన ఆమోదాన్ని తెలిపింది.

❖ 2023 సెప్టెంబరు 9-10 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే జీ-20నేతల సదస్సుకు షేక్‌మొహమ్మద్ బిన్ అల్ నహ్యాన్‌ను మోదీ ఆహ్వానించారు. ★

'ఇంతగజెప్పనేల హృదయేశ్వర! మీకేది ఇష్టమో అదే సంతసమౌను నాకును' అంది ఊర్మిళ. లక్ష్మణ సతీమణి. అంతేకాదు 'ప్రసన్న సుమంగళమూర్తి ఊర్మిళాకాంత యటంచు బేర్వడి అఖండ యశస్విని నౌటకన్న అత్యంత శుభోదయమ్ము కలదా- వసుధాస్థలి జీవితేశ్వరా!' అని పలికింది. భారతీయతకు అక్షరపతాక, ప్రతీక రామాయణ మహాకావ్యం. అందులోని కీలకపాత్ర ఊర్మిళాదేవి. విస్మృతం కాదు.. విస్తృతం. తన భర్త.... అన్నగారి కోసం చేసినంత త్యాగాన్నే తానూ ప్రియవిభుడి పరంగా చేసింది. పూర్వాపరాలు పరిశీలిస్తే- సీతాలక్ష్మణ సహితంగా వనవాసం చేస్తున్నాడు రామభద్రుడు. మరో సోదరుడు భరతుడు సకల పరివారంతోనూ అక్కడికి వెళ్లాడు. అయోధ్యకు తిరిగి రావాలని ఎంతగానో అర్థిస్తున్నాడు. అదే ప్రాంతంలోని పర్ణశాలలో ఉన్న ఊర్మిళ దరికి చేరుకున్నాడు లక్ష్మణుడు. కన్నీటి పర్యంతమైన ఆమెను ఎంత కరుణార్ద్ర హృదయంతో పలకరించాడో, మనసు తెలిసి మసలిన సతి ఇంకెంతగా బదులిచ్చిందో వర్ణించారు పలువురు కవులు. ఆ వివరాలు మహిళాశక్తిని అడుగడుగునా నిరూపిస్తాయి.



# విమల మనస్విని

"నీ భక్తి, పవిత్ర అనురక్తి, సంయుక్త త్యాగశక్తి నిరుపమానం అన్నాడు లక్ష్మణుడు. శ్రీకరం, సౌభాగ్య భాగ్యకరమైన నీ సహాయాన్ని అర్థిస్తున్నానన్నాడు. మనది సత్యసాంగత్య దాంపత్యమని, నీ ఉన్నతితో శాశ్వత ఉన్నతి సిద్ధిస్తుందని పలికాడు. అలనాడు స్వయంవర మహాసభలో చక్కదనాల చుక్కగా సుమధుర హాసవిలాసంతో నిలిచావు కదూ! అని గుర్తుకు తెచ్చాడు. అప్పుడు నీ నవ్వుతోపాటు పూలమాలికలూ హసించాయిలే అంటూ చమత్కరించాడు. ప్రణయ భాగ్యేశ్వరీ అని సంబోధించి, అదే సందర్భంలో 'నీ కళ్లలోని అశ్రుకణాల్ని చూశా'నని వెల్లడి చేశాడు. కాదా మరి? మునుపు తాను 'నేనూ అడవికి వెళ్తున్నా' అన్నపుడు, సుస్థిర స్వరాన్ని వెలువరించేలా ప్రకటించినపుడు, క్షణకాలం ఆగిందామె. అప్పుడు తళుక్కుమని వెలిగి ఆగిన మందహాసంలో ఏ భావం దాగుందో, దాన్ని వ్యక్తపరచిన ఊర్మిళా దేవికే తెలుసు, పరిపూర్తిగా.

ధైర్యబోధలు ఎవరికి ఎవరు చేశారు? ఆ దంపతుల కళ్లు చెమర్చాయి. ఇరువురి మనో మందిరాల్నీ నిశ్శబ్ద జ్ఞాపకాలే ఆవరించాయి. 'దైన్యం వద్దు ప్రియతమా! నీకు నువ్వే నిబ్బరాన్ని తెచ్చుకో' అని లక్ష్మణుడు ఆమె భుజం తట్టాడు. 'మహత్వ సత్వం ఉన్నదానివి; నీ సహానుభూతి, సహకార భావననే కోరుకుంటున్నా' అన్నాడు. నా కోసమే నువ్వు పరితపిస్తూ కృశిస్తూ ఉంటే, నేను అక్కడ అటవీ సీమలో అన్న వెంట ఎలా ఉండగలన న్నాడు. ఆత్మబల సాధన ప్రస్తావనే ఇద్దరిలోనూ. 'ఇది సుచరిత్ర. జగతిలో ఆదరణీయుల్ని చేస్తుంది. నువ్వు వాస్తవికతను గ్రహించు. నన్ను అనుగ్రహించు. చింతకాదు కావాల్సింది, చింతన. కర్తవ్య అనుసరణ అయ్యాక తిరిగి వస్తాను. ఇక్కడ నువ్వూ పెద్దల యోగ క్షేమాలు చూస్తూ ఉండు' అంటూ మనసును కుదుటపరిచాడు. అప్పుడు ఆమె

*ఎంచి మీయాన శిరసావహించుకన్న*
*ధృతి వహించి భవత్కాంక్ష దీర్చుకన్న*
*మీకు సహకారమొసగ శ్రమించుకన్న*
*ఊర్మిళకు భాగ్యమన్న వేరున్నదేమి!*

అనడమే మనోబలానికి ప్రబల తార్కాణం. ఆమె జీవన యానం దీపశిఖలా ప్రభావితం. త్యాగం అనే పదానికి ప్రత్యక్షర రూపం. తొలి నుంచీ మితంగా, హితంగా మాట్లాడుతుండేది. సహనశీలతలో మిగతా అందరికన్నా మిన్నగా ఉంటుండేది. అందరితోనూ గౌరవ మర్యాదలతో, ఆదరాభిమానాలతో వ్యవహ రిస్తూ ఉండేది. రామాయణ మంతా కార్యకారణ సంబంధ పూరితమే. సరిగ్గా ఆ క్రమంలోనే, భర్త నిర్వహణలోని లోకోత్తర కార్యానికి తన వంతుగా ఉపకరించింది.

యువతిగా ఆమెవి బంగారు కలలు. వివాహ జీవితాన్ని సుమనోహరంగా తలుచుకుంది. వెనువెంటనే అయోధ్యా నగరానికి పయనమైంది. తనదైన ఆ ఆనందానుభూతికి ఎక్కడా అవధి అంటూ లేదు. బావగారు రామచంద్రుడికి రాజ్యపట్టాభిషేకం మరికొన్ని గంటల్లోనే. ఈ లోగా లక్ష్మణుడూ మహోత్సవ సభకు సంసిద్ధమవుతున్నాడు. ఆయనతో కలిసి సంతోషమంతటినీ పంచుకోవాలని అలంకృత అవుతోంది ఊర్మిళ.

ఇంకొంత సమయం గడిచాక, లక్ష్మణ దర్శనం. రాజకుమారుడిగా కాదు, మునివర్యుడిగా! నిమిషాల తరబడి మౌనమే రాజ్యమేలింది. అటు తర్వాత అసలు విషయం వెల్లడయింది. రాముల వారికి పట్టాభిషేకం ఆగిపోవడం,



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



# ఊర్మిళ

సీత సహా అరణ్యవాస పరిస్థితి కలగడం, వెంట వెళ్లేందుకు లక్ష్మణుడు సిద్ధమవడం.

అనంతర రీతిలో ఊర్మిళను లక్ష్మణుడు ప్రేమ పూర్వకంగా దీవించాడు. మందిరం నుంచి భారహృదయంతో నిష్క్రమించాడు. అన్నా వదినలకు ఆయన చేసిన సేవలో, వారి గురించి కనబరచిన శ్రద్ధాసక్తుల్లో పరోక్ష భాగస్వామ్యం చాలా మటుకు ఊర్మిళదే. నిర్ణీతకాలం కాగానే, పతి వచ్చేంతవరకూ, ఆమెవి ఎదురుచూపులే. కాలాన్ని ఆమె లెక్కించుకుందా? అంటే, కానే కాదు. ఆ కాలమే తనను తాను లెక్కించుకుందని అనుకోవాలి. ఆ రీత్యా ఆమె ఒక స్థిరశక్తి సంపన్నురాలు. కృతనిశ్చయంలో యోధురాలు. గెలవడమే తప్ప ఓటమి అనేదే తెలియనంతటి దక్షురాలు. ఎన్నో విధాలుగా తానొక విజేత. భర్త మానసాన్ని గెలుచుకుంది. అపార విశ్వాసాన్నీ సొంతం చేసుకుంది. సముచిత మార్గంగా అనుకున్న తీరునే నడిచి నిలిచింది. ఎప్పుడు ఎటువంటి వైపరీత్యం ఎదురైనా, సదాశను కోల్పోకూడదని నిరూపించింది. హృదయంలో స్థానం, దాన్ని ఎలా పదిలపరచుకోవాలో ఆచరించి చూపింది.

అనుకున్న సమయం రానేవచ్చింది. పతి స్పర్శ, పరామర్శ ఆమెలో అపూర్వ, అపురూప తేజస్సు నింపింది. సతి దర్శనం, పరిష్వంగనం ఆయనలోని ఆశావాదాన్ని వెల్లివిరిసేలా చేసింది. 'అగ్రజ పట్టాభిషేకం రేపే' అవడంతో, ఒక్క ఊర్మిళ అంతరంగమేనా… కాదు కాదు.. ఆ మందిరం సమస్తం పరమాద్భుత అనుభూతితో నిండిపోయింది.

రామప్రభువును ఊర్మిళ ఏం కోరిందో తెలుసా? 'మీ పాదపద్మాల ముందు ఎవరు ఏం సమర్పించినా సరే – అదంతా నా చేతుల మీదుగా చేరేలా అనుగ్రహించండి' అని. అదీ ఆమె వ్యక్తిత్వం, మూర్తిమత్వం.

అందుకే ఆమెను ఎందరెందరో ఈనాటికీ ఆరాధిస్తున్నారు. గుండె గుడిలో కొలువుదీర్చి సమర్చన సాగిస్తున్నారు. రాజస్థాన్‌లోని భరత్‌పుర్ ప్రాంతంలో ఊర్మిళ ఆలయముంది. అది ఇప్పటిది కాదు. పలు దశాబ్దాలకిందట అక్కడి పాలకులు నిర్మించింది. రాజ దేవాలయంగా పరిగణిస్తుంటారు ఇప్పటికీ. అలాగే మన తెలుగునాట కూడా మెదక్ ప్రదేశంలో మందిరం ఏర్పాటై ఉంది. అక్కడ రామ సోదరులతో పాటు వారి సతీమణుల విగ్రహాలూ నెలకొన్నాయి.

వాల్మీకి విరచిత రామాయణంలో ఊర్మిళ పాత్ర పరిమితమే. ప్రత్యేకత మాత్రం అనంతం. మరొక సందర్భంలో లక్ష్మణుడు ఏమన్నాడు? సతి ఊర్మిళ లేనిదే తను జీవించలేనన్నాడు. వనవాసంలో ఉన్నంత కాలమూ తనకు నిద్ర, ఆహారం రెండూ లేవన్నాడు. కవి వర్ణనను ఇక్కడ పొందుపరిస్తే… 'నిన్ను బాసినది మొదలూ ప్రాణసఖి నిద్రహారములెరుగను / నీవు లేవకయున్ననూ ఓ సఖీ ప్రాణములు నిలుపలేను.' ఇది ఆమె విశిష్టతను ప్రస్ఫుటం చేసే కథనాంశం.

పట్టాభిషేకం దరిమిలా శ్రీరాముడూ ఊర్మిళను ప్రశంసించాడు. 'ఎంతో కాలం వనవాసం చేశాం మేం ముగ్గురం. మాతో నువ్వు ప్రత్యక్షంగా లేవు కానీ, సహకారం సమస్తమూ నీదే. అయోధ్యలో నువ్వు చేసిన త్యాగమే మమ్మల్ని అక్కడ అడవిలో ఎన్నో సమస్యలు తట్టుకునేలా చేసింది. ధన్యులమమ్మా' అంటాడు అపార ఆదరపూర్వకంగా.

*శ్రీరామభద్రు లోకారాధ్య మహిమ*
*సౌమిత్రి భ్రాతృసేవా మహత్త్వమ్ము*
*భరతుని సౌభ్రాత్ర భావబలమ్ము*
*శత్రుఘ్నమూర్తి ప్రశస్త విక్రమము*
*అనంతర క్రమంలో –*
*ఆర్య వశిష్ఠుష్ఠునాచార్యకత్వమ్ము*
*గాధినందను కృపా కల్పితాస్త్రమ్ము*
*ముని సతీ శాపమోక్షణ విధానమ్ము*
*శివధనుర్భంగ ప్రసిద్ధ శౌర్యమ్ము*
*ఆ వెంటనే సంవిధానంగా*
*జానకీ పరిణయోత్సవ వైభవమ్ము*
*జనక భూవభు మనస్సంతోష భరము*
*కైకయీ దుష్టభావాకల్పనమ్ము*
*ప్రభువినాశకమైన పట్టభంగమ్ము*
*జానకీరామలక్ష్మణ నివాసమ్ము*

ఇదే సందర్భంలో, ఘట్టంలో, ఊర్మిళ వర్ణన వనితల అంతరంగానికి దర్పణం. 'నానార్థ విపుల రత్నాకరోపమము / స్వర విశిష్ట కుశలవ ప్రసారితము /ధర్మార్థ కామ సంధాన తత్పరము/కరుణామయమ్ము జగద్ధి తాత్మకము' రామాయణం. వాల్మీకి తదుపరి వచ్చిన అనేకానేక రామాయణాలూ ఊర్మిళ ప్రశస్తిని విశదీకరిస్తూనే ఉన్నాయి.

ఆమె త్యాగనిరతి, బుద్ధికుశలత, దూరదృష్టి, సంకల్ప సామర్థ్యం అసాధారణం. ఇంతకుముందే ప్రస్ఫుటం చేసినట్లు – ఊర్మిళది విస్తృత పాత్ర కాదు, విస్తృత జీవనయాత్ర. వనితా లోకాన ఆమె ప్రాధాన్యం, ఉన్న గౌరవం, పొందిన గుర్తింపు, కలిగించిన ప్రభావం అన్ని విధాలా విశిష్టమైనవే. అత్యంత సాహిత్య, చారిత్రక, సాంస్కృతిక సంపద రామాయణమైతే; వనితల పాత్రలకు సంబంధించి ఆమెది మరువలేని, మరపురాని ధీరోదాత్త చిత్రీకరణ. త్యాగమయి, అనురాగమయిగా ఊర్మిళది స్థిర, చిర, సురుచిర ప్రశస్తి! ★



వెయ్యి సంవత్సరాలకు పైగా వలసపాలనలో ఉన్నప్పటికీ తన అస్తిత్వాన్ని నిలుపుకుంటూ వచ్చిన భారతదేశాన్ని ఎలాగైనా విచ్ఛిన్నం చేయాలనే పట్టుదలతో పని చేస్తున్నవారి సంఖ్య ఇప్పటికీ తగ్గలేదు. తాజాగా, వార్తలలోకెక్కిన జార్జ్ సోరోస్ అన్న వ్యక్తి ఈ కోవలోకే వస్తాడు. అత్యంత సంపన్నుడైన ఈ వ్యక్తికి విపరీత పోకడలు ఎక్కువ. తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకు, తన అహాన్ని చల్లార్చుకునేందుకు ఆయన దేశాలలో ఉన్న పలు సమస్యలను ఆసరాగా చేసుకుని అక్కడ చిచ్చుపెడుతుంటాడు. భారత దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఎన్నిక కావడం ఆయనకు అసలు రుచించలేదు. ఇంకేం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం మొదలెట్టేశారు. దాని ఫలితమే షాహీన్‌బాగ్, వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమం తదితర పోరాటాలన్నీ.

# వితరణ ముసుగులో విధ్వంసం



సోరోస్

దాతృత్వం ముసుగులో ఎప్పటి నుంచో స్వచ్ఛంద సంస్థలకు సహాయం అందిస్తూ, ఆయా దేశాలలోని పరిస్థితులను అతలాకుతలం చేయడం అతని ప్రత్యేకత. ఇందుకుగాను, ఆయన ఏర్పాటు చేసిన సంస్థ పేరు 'ఓపెన్ సొసైటీ ఫౌండేషన్' (ఓఎస్ఎఫ్). 1979లో ఏర్పాటైన ఓఎస్ఎఫ్ సుమారు 120 దేశాలలో ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, సామాజిక న్యాయం పేరిట ఉద్యమాలు చేస్తూ, చేయిస్తూ ఉంటుంది. ఈ రకంగా మీడియా నుంచి రకరకాల పేర్లు కలిగిన స్వచ్ఛంద సంస్థల వరకు ఈ సంస్థ నుంచి నిధులు అందుకుని, సోరోస్ కోరుకునే వాతావరణాన్ని దేశంలో సృష్టించేందుకు శాయశక్తులా పని చేస్తున్నాయి. తన అపారమైన సంపదతో దేశ నాయకులను కీలుబొమ్మల్లా ఆడిస్తుంటాడనే కుట్ర సిద్ధాంతాలు సోరోస్ మీద కోకొల్లలు.

**సోరోస్ - ఓఎస్ఎఫ్‌కు వ్యతిరేకంగా విమర్శలు**

1. ఎన్నికలలో జోక్యం: ఎన్నికల/ రాజకీయ ఫలితాలను ప్రభావితం చేసేలా తన అపార సంపదను వినియోగిస్తాడన్నది ఆయనపై ఉన్న ప్రధాన ఆరోపణ.

2. నూతన ప్రపంచ వ్యవస్థ/ క్రమాన్ని సృష్టించడం: అంతర్జాతీయ ప్రభుత్వం లేదా 'నూతన ప్రపంచ వ్యవస్థ'ను ఏర్పాటు చేయాలన్నది సోరోస్ లాలస అన్న ఆరోపణలు అనేకం.

3. ఉద్యమాలకు, నిరసనలకు నిధులు: వివిధ దేశాలలో రాజకీయ, సామాజిక ఉద్యమాలకు నిధులను సమకూర్చడంద్వారా ప్రభుత్వాలను అస్థిరం చేయడం.

4. దేశ సార్వభౌమత్వాన్ని బలహీనపరచడం: సామాజిక ప్రయోజనాలు, సాధికారత, హక్కుల పేరుతో వాటికి మద్దతు ఇస్తూ, దేశాల అంతర్గత వ్యవహా రాలలో కలుగచేసుకునే విధంగా వ్యవహరిస్తూ, ఆ దేశాల సార్వభౌమత్వాన్ని ధిక్కరించడం.

తన కార్యకలాపాల కోసం భారత్ వంటి దేశాలకు చెందినవారిని చేరదీసి, వారికి తమ సంస్థలలో అత్యున్నత బాధ్యతలను అప్పగించడం సోరోస్ ఎత్తుగడలలో ఒకటి. అటువంటి వ్యక్తే ఓఎస్ఎఫ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు సలీల్ శెట్టి.

ఈ సలీల్ శెట్టి తండ్రే విటి రాజ్‌శేఖర్‌గా ప్రాచుర్యం పొందిన ఒంటిబెట్టు తిమ్మప్ప రాజశేఖర శెట్టి. అతను జర్నలిస్టు, హక్కుల కార్యకర్త. దాదాపు 25 ఏళ్లపాటు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పని చేసిన శెట్టి, 'దళిత్ వాయిస్' పేరుతో పత్రికను ప్రారంభించేందుకు 1981లో ఆ సంస్థ నుంచి బయటకు వచ్చారు. భారత్ వ్యతిరేక భావనలతో, వివాదాస్పదమైన రాతలు రాస్తుండడంతో, 1986లో అతని పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకుని, తీవ్రవాదం, దేశానికి వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నాడన్న ఆరోపణలు మోపి, ప్రభుత్వం అరెస్టు చేసింది. తొలుత వామపక్షవాది అయిన అతను, తర్వాత కాలంలో ఇస్లామిస్టు భావజాలానికి దగ్గరవ్వడమే కాదు, భారతదేశంలో ఇస్లామిక్ పాలనను స్థాపించేందుకు సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. అంతేనా, ద్రవిడ, ఆర్య సిద్ధాంతాన్ని బలంగా సమర్థిస్తూ, అగ్రకులాలవారు ఆర్య ఆక్రమణదారులంటూ విపరీతంగా ప్రచారం చేశాడు. ఇంతగా ఇస్లాంను సమర్థించిన శెట్టి, హిట్లర్ మద్దతుదారుడంటే ఆశ్చర్యం కలగడం సహజమే కదా? నాజీలు అసలు మారణహోమానికే పాల్పడ లేదని, అది జియోనిస్టుల కుట్ర అని ప్రచారం చేశాడు. అంతేనా? భారతదేశంలో ఇస్లామిక్ పాలనకు తెరతీసేందుకు బ్రాహ్మణ జాతిని విధ్వంసం

చేయాలంటూ బహిరంగంగా పిలుపిచ్చాడు. హిందూ సంస్కృతిని పురుషాధిపత్య సంస్కృతిగా అభివర్ణిస్తూ, విమర్శల వర్షాన్ని కురిపించిన అదే వ్యక్తి, 'నిఖా హలాలా'ను, 'త్రిపుల్ తలాక్'ను సమర్థించడం అన్నది అతనిలోని కపటత్వాన్ని బట్టబయలు చేస్తుంది. అంతేనా, అతడు 'బుర్ఖాను కానీ పరదా'ను కానీ అసలు ప్రస్తావించకపోవడం గమనార్హం.

భారతదేశంలో ఉన్న సామాజిక సమస్యలను ఆధారంగా చేసుకుని, అనేక 'స్తాన్'ల కోసం పోరాటం చేసేందుకు ఒఎస్ఎఫ్ నిధులు సమకూరుస్తూ వస్తోంది. ఆ విషయం ఇటీవలి కాలంలో బయట పడడంతో అందరూ ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఖలిస్తాన్, దళిస్తాన్, ద్రవిడిస్తాన్, కాశ్మీర్ సహా పలు వేర్పాటు ఉద్యమాలకు ఒఎస్ఎఫ్ మద్దతు ఉంది. అబద్ధపు వార్తలను, ప్రచారాలను ఆధారాలతో సహా బయిటపెట్టే డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. డిస్ఇన్ఫో ల్యాబ్. ఆర్గ అనే వెబ్‌సైట్ దళిస్తాన్ వెబ్‌సైట్ చేసే అబద్ధపు ప్రచారాన్ని బయిటపెట్టింది. కావాలనే దళిస్తాన్ భారత్ దేశపు సార్వభౌమత్వాన్ని, భౌగోళిక సమగ్రతకు విఘాతం కలిగించడం ద్వారా భారత్‌ను ఖండ ఖండాలు చేయాలన్న మీటి రాజ్‌శేఖర్ ఉద్దేశ్యమని, విదేశీ సంస్థల మద్దతుతో ఈ కారణంగా డిజిటల్ దళిత ఉద్యమం భారత్‌లో ఉధృతమైంది. మీటి రాజశేఖర్ అనంతరం వచ్చిన అతడి కుమారుడు ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

'బ్రేకింగ్ ఇండియా' (భారత్‌ను విచ్ఛిన్నం చేసే) శక్తుల అజెండాను విఘాతం కలిగిస్తూ, జులై 11, 2006లో ముంబైలో జరిగిన రైలు బాంబు పేలుళ్ల తర్వాత కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిషేధించిన 18 వెబ్‌సైట్లలో దళిస్తాన్ కూడా ఉండడం గమనార్హం. ఈ చర్యద్వారా భారత్ విచ్ఛిన్నాన్ని అడ్డుకున్నామని ప్రభుత్వం భావించినప్పటికీ, అది మరొక పరిణామానికి దారి తీసింది.

డిస్ఇన్ఫో ల్యాబ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ బ్రేకింగ్ ఇండియా శక్తులన్నీ 2006 అనంతరం యునైటెడ్ స్టేట్స్‌లో మకాం వేశాయి. భారతదేశాన్ని ముక్కలు చెక్కలు చేయాలన్న 'బాల్కనైజ్ ఇండియా' ప్రాజెక్టు బహురూపిలా అనేక వేషాలు మార్చుకుని అంతిమంగా, అందరికీ ఆమోద యోగ్యంగా అనిపించే 'ఈక్వాలిటీ లాబ్స్'గా స్థిరపడింది. ఈ కాలంలో వచ్చిన మరొక చెప్పుకో దగిన మార్పు ఏమిటంటే, క్రైస్తవ మిషనరీల స్థానంలో ఫిలాంత్రొపిస్టులు (లోకోపకారులు, దాతలు) రావడం. భారత సమాజంలో అత్యంత సున్నితమైన దళిత ఉద్యమానికి ఈ కార్యకర్తలు, దాతలు మార్గదర్శనం, చేసి నిధులు సమకూరుస్తున్నారు.

**తండ్రి బాటలో తనయుడు**

ఒఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడిగా ఉన్న సలీల్ శెట్టి తన



రాహుల్ భారత్ జోడో యాత్రలో సలీల్ శెట్టి

తండ్రి విటి రాజశేఖర్ శెట్టి అడుగుజాడలను అనుసరిస్తూ భారత్‌లో సోరోస్‌కు అత్యంత విశ్వసనీయమైన దూతగా ఉన్నాడు. సోరోస్ సంస్థలో చేరకముందు సలీల్ శెట్టి విప్రో, యాక్షన్ ఎయిడ్ ఇండియాలో, తర్వాత యాక్షన్ ఎయిడ్ కెన్యాలో పనిచేశాడు. 1998 నుంచి 2003 వరకు యాక్షన్ ఎయిడ్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశాడు.

కాగా, 2004లో ఇంటెలిజెన్స్ బ్యూరో రూపొందించిన నివేదిక ప్రకారం యాక్షన్ ఎయిడ్ కూడా గ్రీన్‌పీస్ ఇండియా, కార్డ్ ఎయిడ్, ఆమ్నెస్టీ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి స్థానికంగా ఉన్న పియుసిఎల్, నర్మదా బాచావ్ ఆందోళన్ వంటి సంస్థల ద్వారా అభివృద్ధి వ్యతిరేక పోరాటాలకు ఊతమిస్తోంది. ముఖ్యంగా, నిర్మాణంలో ఉన్న అభివృద్ధి ప్రాజెక్టులను వీరు ఎలా వ్యతిరేకిస్తున్నదీ వివరించింది. భారతదేశంలో సోరోస్‌ను వివిధ ప్రముఖులు, వ్యక్తులు, సంస్థలతో కలపడంలో సలీల్ శెట్టి కీలకపాత్ర పోషిస్తాడనే భావన విస్తృతంగా ఉంది. 2010 నుంచి 2018 వరకు సలీల్ శెట్టి ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రెటరీ జనరల్‌గా పని చేశారు. అయితే, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) ఉల్లంఘనల కింద ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా శాఖ మూతపడిన విషయం తెలిసిందే.

కాగా, భారత వ్యతిరేక అజెండాతో పని చేస్తున్న రెండవ తరం వేర్పాటువాది సలీల్ శెట్టి అనే విషయం గమనార్హం. అటువంటి వ్యక్తి, భావిప్రధాని కావాలని కలలు కనే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఆయన వెంట నడవడం దేనికి సంకేతం?

*('ఆర్గనైజర్' నుంచి)*



నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాలు

**అయోధ్య సంస్థానం నుంచి వచ్చిన ఓ ఉర్దూ కవి 'యాదోంకి బరాత్' (జ్ఞాపకాల ఊరేగింపు) అనే పుస్తకం రాశాడు. దానిలో హైదరాబాద్, నవాబు మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ కొలువులో తన అనుభవాలను వివరించాడు. మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ బహద్దూర్ 7వ నవాబు. అతడు బహు భాషావేత్త, సాహిత్యాభిమాని, కవి. కానీ, బూతులు మొదలు పెడితే అధికారులు తట్టుకోలేకపోయేవారు.**

స్వాతంత్ర్యం వచ్చాక, సంస్థానాలు రద్దయిన కాలంలో సాహిత్యాభిమాని మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ తనకేమైనా సాయం చేస్తాడనే ఆశతో ఆ ఉర్దూ కవి జోష్ హైదరాబాదుకు వచ్చాడు (ఈయన తరువాత పాకిస్తాన్‌లో మరణించాడు). నిజాం రాజు దర్శనం లభించడానికి ఎన్నో రోజులు పట్టింది. అయినా ఓపిగ్గా ఎదురుచూశాడు. ఎందరెందరి ద్వారానో నవాబు దర్శనం కోసం ప్రయత్నించాడు. చివరకు దొరికింది. కొన్నాళ్ల తరువాత ఉద్యోగం కూడా దొరికింది. ఇంతలో జోష్ భార్య పిల్లలతో హైదరాబాద్ వచ్చి, భర్తను కలిసి ఏడవటం మొదలు పెట్టింది. "ఎందుకు ఏడుస్తున్నావు? సంగతి చెప్పు" అన్నాడు కవి తన భార్యతో.

"చెప్పడానికేముంది! మీ పిల్లల్ని మీరు తీసుకోండి, నేను నా ఉంగరంలో ఉన్న వజ్రం మింగి చచ్చిపోతాను" అంది భార్య. "ప్రాణం వదలడం దేనికి?" అడిగాడు జోష్. "మరో దాన్ని నిఖా (వివాహం) చేసుకుంటున్నారట కదా? టెలిగ్రాం వచ్చింది" అని టెలిగ్రాం చూపించింది. "ఓర్వలేని వాడెవ్వడో దొంగ టెలిగ్రాం ఇచ్చాడు" అన్నాడు జోష్. ఆ రోజుల్లో హైదరాబాద్‌లో బహు భార్యాత్వం ఎక్కువగానే ఉండేది. అయినా "పిల్లల మీద ఒట్టు. ద్వితీయ వివాహం అబద్ధం" అన్నాడు. అప్పటికి కవి గారి భార్యకు నమ్మకం కలిగింది.

# అత్తరు పూసిన బూతులు, నెత్తురు మండిన రాతలు

మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ బహదూర్ అందరినీ సమానంగానే దూషించేవాడు. అందరిపట్ల ఏకవచనమే ప్రయోగించేవాడు. తన గురువైన హజ్రత్ జలీల్‌ను కూడా 'నువ్వు' అనే సంబోధించేవాడు. గురువు కూడా నోరు మూసుకుని పడి ఉండవలసిందే.

రాజుగారు రాసిన పద్యం పత్రికలో అచ్చయ్యేది. కిందనే గురువుగారి ప్రశంస కూడా అచ్చయ్యేది. అచ్చు వేయకపోతే ఆ పత్రిక ఇక వెలువడదు. ప్రశంసించకుంటే గురువు గారు కనపడరు. ఇది ఆ రాజు నైజం. ఎప్పుడూ జోగుతూ ఉండేవాడు. వీళ్ల అయ్య తాగి, తాగి 40 ఏళ్లకే అల్లాను చేరాడు.

ఓ రోజు జోష్ నిజాం వద్దకు వెళ్లి తనకు ఉద్యోగం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. "నీకు ఎంతమంది భార్యలు?" అని అడిగాడు నిజాం. "ఒక్కతేనండీ మహాప్రభో" అన్నాడు కవి. "మీది అవధ్ సంస్థానం కదా? అక్కడ మగవారందరికీ ముగ్గురు, నలుగురు భార్యలుంటారే!" అన్నాడు నిజాం. "ఉంటారు, కాని నాకు నా భార్య అంటే చాలా ప్రేమ, పైగా ఆమె చాలాకాలంగా అనారోగ్యంగా ఉంది. మరోదాన్ని చేసుకుంటే ఈమె చికిత్స, ఆమె విచికిత్స మధ్య నేను నలిగిపోతాను" అన్నాడు కవి. "మీ ఆవిడకి జబ్బు ఎంతకాలం నుండి?" "అయిదేండ్ల నుంచి. చస్తున్నాను." "ఎవరు చికిత్స చేశారు?" "చాలా మంది కాని ఉపయోగం లేదు" అన్నాడు కవి.

ఒక అయిదు రూపాయలు పనివానికిచ్చి వనమూలికలు తెప్పించి మందు తయారుచేయించి కవికి ఇచ్చాడు నిజాం. "నాకు తెల్సినంత వైద్యం ఈ డాక్టర్లకు తెలియదు. ఈ మందు ఉదయం, సాయంత్రం నీ భార్యకు ఇవ్వు. మృగశిర కార్తె ప్రవేశించగానే వచ్చి ఎట్లా ఉందో చెప్పు" అని పురమాయించాడు నిజాం. పదిహేను రోజుల్లో మృగశిర రానే వచ్చింది. కవి వెళ్లి తన భార్య ఆరోగ్యం పూర్తిగా బాగైందని చెప్పాడు. నిజానికి నిజాం ఇచ్చిన మందు పని చేయలేదు. ఆరోగ్యం బాగైందని తెలియగానే నవాబు గారి ముఖంలో ఆనందం తాండవించింది. హైదరాబాద్ నగరంలోని డాక్టర్లను, భారతీయ వైద్యులను వెంటనే హాజరుపరచమని ఆదేశించారు. అంతా క్షణాల్లో కింగ్ కోఠికి వచ్చి హాజరయ్యారు. 'ముసలి నక్క', 'నిజాం సాలేగాడు'



మీర్ ఉస్మాన్ ఆలీఖాన్




**కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు


ఏదో ఉపద్రవం తెచ్చాడని అందరికీ తెలుసు.

నిజాం తనకు కుడి వైపు వైద్యుల్ని, ఎడమవైపు భారతీయ డాక్టర్లను నిలబడమని ఆజ్ఞాపించాడు. అంతా చేతులు కట్టుకుని రెండువైపులా నిలబడ్డారు. మధ్యలో కొత్వాల్ (పోలీస్ కమిషనర్) వెంకట రామిరెడ్డిని నిలుచోమన్నాడు. బూతు పురాణం మొదలు పెట్టాడు నిజాం. రాసుకున్న అత్తరు వెగటు, చెమట కంపుతో కలిసి ఓ దరిద్రపు వాసన. పాన్‌లో ఏం కలిపాడో కానీ, ఇంకా భయంకరమైన కంపు. దానికి తోడు బూతులు. ఈ దరిద్రం వదిలించినందుకు పటేల్‌కి రుణపడి ఉంటారు హైదరాబాదీలు.

ఆ ఉర్దూ కవి జోష్ తన భార్య చికిత్స కోసం ఇరవై వేలు ఖర్చు చేశాడు. నయం కాలేదు. నేను స్వయంగా రెండు మందులిస్తే పదిహేను రోజుల్లో బాగైంది. ఓరి నా బామ్మర్ది యెదవల్లారా (ఇది చాలా ఇష్టమైన తిట్టు)! మీకు వైద్యం తెలుసా? తెలుసా అంట? తెలుసు అన్నారంటే మిమ్మల్ని నగ్నంగా పడుకోబెట్టి మీ మల ద్వారాల గుండా రైలు నడిపిస్తాను. ఆ రైల్లో కూచునీ మన్మాడ్ జంక్షన్ దాకా వెళ్లిపోతాను తెలిసిందా?" అని బండబూతులు తిట్టాడు. బూతులు తిట్టడంలో నిజాంను ఎవరూ మించలేరు. రాజుగారి నోటి నుండి బండబూతులు విని వైద్యుల ఒళ్లు జలదరించింది. కొత్వాల్‌కైతే ఆ బూతులు గుర్తుకొస్తే ఆ పూటకి అన్నం సహించేది కాదట. ఎందరికో ప్రాణదానం చేసి బ్రతికించిన వైద్యులు మెలివేసిన మీసాలు వంగిపోయాయి. కాకులు డాక్టర్ల తల మీద కావు కావుమంటూ అరవసాగాయి. కనురెప్పల క్రింద ఎర్రమూతి కోతులు గెంతసాగాయి. ఇదంతా చూస్తూ ఉంటే నిశ్శబ్దంగా ఉన్న చెరువులో కొండమీద నుంచి బండపడి సంచలనం కలిగినట్లనిపించింది. ఇంత పేరు పద్ద డాక్టర్లు కూడా నిజాం ముందు నోరు తెరవడానికి వీలులేదు. అందుకే ప్రభువుల కొలువు నరకప్రాయము అన్నారు కవులు. నిజాం నవాబు బండబూతులు వినని, తినని అధికారి ఆ రోజుల్లో లేడనే చెప్పాలి. బూతుల పంచాంగ పఠనం అతనికి దినచర్య. కానీ ఎంతటివారి ముందైనా జంకేవారు కాదు సురవరం ప్రతాపరెడ్డి. అటు ఆంధ్ర మహాసభలో, ఇటు ఆంధ్ర సారస్వత పరిషత్తులో ప్రముఖపాత్ర వహిస్తూ పత్రిక నడిపేవారు. చాలా పట్టుదల గల మనిషి. "నిజాం రాష్ట్రంలో ఆంధ్ర కవులు పూజ్యము" అని ఎవరో రాశారట. అది ప్రతాపరెడ్డికి బాధ కలిగించింది. ఆ కవ్వింపు కారణంగా "గోలకొండ కవుల సంచిక"ను 1934లో ప్రకటించారు. ఈ కవితా విలాస పుష్పం అమరచింత – ఆత్మకూరు సంస్థాన ప్రభ్విణి శ్రీశ్రీశ్రీ సవైరాణి భాగ్యలక్ష్మమ్మ బహద్దూరు వారికి అంకితం చేశారు. ఇందులో 354 మంది తెలంగాణ కవుల కవితలున్నాయి. "భాగ్య సంపూతః హైద్రాబాదు మాతః" అనే శీర్షికతో రాసిన కన్నెకంటి సత్యనారాయణమూర్తి కవిత అద్భుతంగా ఉంది. పురాణం పుల్లయ్య రాష్ట్రాధికృత అనే కవితలో నిజాం రాష్ట్రాంధ్ర కవులను గురించి చెబుతూ

*"ఇట్టి పండిత సత్తములెందరోని*
*జాము రాష్ట్రంబు నందు నెసంగుచుండ*
*కవులు లేరన్న యతని వాగ్గరిమ నెంచ*
*అంధుడు జగంబులేదని యనుటగాదె"*

అన్నాడు

విద్వాంసుల పట్టికలో వారి వివరాలు ఉన్నాయి... అగస్త్యుడు (నలకీర్తి కౌమదీకర్త) వరంగల్లువాడు గౌరవ మంత్రి (లక్ష్మణ దీపికాకర్త) రాచకొండవాడు, సర్వజ్ఞ సింగ భూపాలుడు (రసార్ణ వసుధాకర్త) కూడా రాచకొండ వాడే. సోమనాథ కవి (వేములవాడ) రతి రహస్యం రాసిన హరి భట్టుది ఖమ్మం మెట్టు. రావిపాటి త్రిపురాంతకుడు (త్రిపురాంత కోదాహరణము) వరంగల్లు వాసి. శతావధానులు శేషాద్రి రమణ కవులు ఈ సంచికను గురించి రాస్తూ "గోలకొండ కవుల కుసుమముల్ సమకూర్చి దండగ్రుచ్చె మా ప్రతాపరెడ్డి" అన్నారు. "భారత కంఠమున గూర్చు భాగ్యరేఖ అలవడె ప్రతాపరెడ్డి కత్యనఘమతికి" అన్నారు.

ఎవరో కవ్వించగా చక్కని కవితా సంపుటి వెలువడింది, ఆనాడు. నిజానికి తెలంగాణ అన్నా ఇక్కడ కవులన్నా, విద్యాంసులన్నా నాటి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతంలో నివసించే పెద్దలకు చాలా అభిమానం ఉండేది. విశ్వనాథ సత్యనారా యణ, మల్లంపల్లి సోమశేఖరశర్మ, కట్టమంచి రామలింగారెడ్డి తరచు హైదరాబాద్ వచ్చి ఇక్కడ విద్వాంసులను కలుసుకునేవారు.

ప్రతాపరెడ్డి సంపాదకత్వంలో 1925 'గోలకొండ పత్రిక' అవతరించింది. అప్పుడది ద్వైవార పత్రిక! వారి సంపాదకీయాలు అద్భుతంగా ఉండేవి. నిజాం ప్రభుత్వానికి ఆ పత్రిక గుండెలపై కుంపటి. 1947 నుండి గోలకొండ దిన పత్రికగా రూపాంతరం చెందింది.

"గోలకొండ దినపత్రిక తెలంగాణా ప్రజలను మేలుకొలిపిన మహా సంస్థ" అన్నారు దేవులపల్లి రామానుజరావు. పోలీసు చర్య జరిగేవరకు ప్రతాపరెడ్డి సంపాదకులు. ఆ తర్వాత నూకల సర్వోత్తమరెడ్డి మేనేజింగ్ ఎడిటర్‌గా బాధ్యత స్వీకరించారు. అప్పటి నుండి దేవులపల్లి రామానుజారావు సంపదకీయాలు రాస్తూ ఉండేవారు. ఆ సంపాదకీయాలు వాడిగా వేడిగా ఉండేవి. అది పత్రిక మాత్రమే కాదు మహాసంస్థ. అది అడుగు పెట్టని ఊరు ఉండేది కాదు. జైలులో ఉండగా కూడా ఈ పేపరే చదివే వాళ్లమని దాశరథి కృష్ణమాచారి రాశారు. గాఢాంధకారంలో కాంతిరేఖ గోలకొండ పత్రిక అని ఆయన అభిప్రాయపడ్డారు. పౌరస్వేచ్ఛ అసలే లేని నియంతృత్వ నిజాం పాలనలో నిత్యమూ నిజాల్ని తెలిపేందుకు సురవరం ప్రతాపరెడ్డి ఈ పత్రికను నడిపారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయం. గోల్కొండ పత్రిక దానికి అనుబంధం. ★



**పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకూ మొబైల్ ఫోన్ ఒక జాడ్యంగా మారింది. భారత్‌లో పబ్జీ వంటి గేమ్‌లపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినా, ఇతర మార్గాల ద్వారా వాటిని డౌన్‌లోడ్ చేసుకొని ఆడేవారున్నారు. పబ్జీలో పరిచయమైన యువకుడి కోసం ఓ పాకిస్తానీ మహిళ భర్తను వదిలేసి పిల్లలతో సహా భారత్‌కు రావడం ఉత్కంఠను రేపింది. సరిహద్దులు దాటిన ఈ ప్రేమకథ ఆసక్తి కలిగించినా, ఇందులోని అసహజత్వంతో వివాదాస్పదం కూడా అయింది.**



# 'సీమాంతర' ప్రేమా? గూఢ

నోయిడాకు చెందిన సచిన్ మీనా(22)కు పాకిస్తాన్‌కు చెందిన సీమా హైదర్ (30)తో పబ్జీ ద్వారా 2019లో పరిచయం ఏర్పడింది. అప్పటికే ఆమె వివాహిత. నలుగురు పిల్లలు. ఇటీవల ఆమె నేపాల్ మీదుగా ఉత్తరప్రదేశ్ చేరుకుంది. అటు నుంచి బస్‌లో గ్రేటర్ నోయిడాకు వచ్చి మీనాను కలుసుకుంది.

ఓ పాకిస్తాన్ మహిళ నోయిడాలో అక్రమంగా నివసిస్తోందని పోలీసులకు సమాచారం అందింది. వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించి నివాసం ఉంటున్నందుకు సీమా హైదర్‌ను గ్రేటర్ నోయిడా పోలీసులు జులై 4న అరెస్టు చేశారు. ఆమెకు ఆశ్రయం కల్పించినందుకు సచిన్, అతడి తండ్రిని కూడా అరెస్టు చేశారు. అనంతరం జులై 7న ముగ్గురికీ బెయిలు లభించింది. ప్రస్తుతం ముగ్గురినీ యూపీ ఏటీఎస్ పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

తాను హిందువుగా మారిపోయానని, తిరిగి పాక్‌కు వెళ్లబోనని చెబుతోంది సీమ. వీరు మే నెలలో ఇంటిని అద్దెకు తీసుకున్నారని, తమకు కోర్టు వివాహం జరిగిందని, నలుగురు పిల్లలున్నారని చెప్పినట్లు వారు నివసించిన అపార్ట్‌మెంట్ యజమాని బ్రిజేష్ పోలీసులకు చెప్పాడు.

**పాకిస్తాన్ ఏజెంటా?**

ఒక సాధారణ వ్యక్తి కోసం పాకిస్తానీ మహిళ భర్తను వదిలేసి ఎందుకు వచ్చింది? పైకి ప్రేమ అంటున్నా దర్యాప్తులో అనేక కోణాలు వెలుగు చూస్తున్నాయి. సీమ పాకిస్తాన్ ఏజెంట్ అని గుర్తు తెలియని వ్యక్తులు ముంబయి పోలీసులకు సమాచారం పంపారు. యూపీ ఏటీఎస్ దర్యాప్తులో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి

నేపాల్ మీదుగా భారత్‌లోకి ప్రవేశించిన సీమ ముందుగా సంప్రదించింది సచిన్ మీనాను కాదని విచారణలో తేలింది. ఆమెకు ఢిల్లీలో కొన్ని పరిచయాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అది పబ్జీ బాంధవ్యం. ఏటీఎస్ అధికారుల అడిగే ప్రతి ప్రశ్నకూ సీమా ఆచితూచి సమాధానాలు చెప్పింది. ఆమె నుంచి ముఖ్యమైన విషయాలకు సమాధానాలు రాబట్టడం సులువేంకాదని అర్థమైపోయింది. సీమ ఆంగ్ల పరిజ్ఞానం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసిందట. ఆమె పేరిట ఉన్న పాకిస్తాన్ గుర్తింపు కార్డుపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణంగా జనన సమయంలో పొందే ఐడీ కార్డు ఈమె పేరున సెప్టెంబరు 20, 2022న జారీ అయింది. ఈ ఆలస్యం ఎందుకు అన్న కోణం నుంచి ఏటీఎస్ విచారణ జరుపుతోంది. 2019లో తన భర్త గులాం హైదర్ దూరంగా ఉన్న సమయంలో సచిన్ మీనాతో స్నేహం ఏర్పడిందని ఆమె చెప్పింది. సచిన్‌పై ఇష్టంతోనే ఈ సాహసం చేశానని చెప్పింది. పాక్‌లోని ఆస్తిని అమ్మి ఇండియాకు వచ్చానని సీమ చెప్పింది. చదువు రాకపోతే ఇవన్నీ చేయడం ఎలా? ఆమె వెనుక ఇంకెవరో ఉన్నారని, లేదా ఆమె బాగా చదువుకున్నదై ఉంటుందని భావిస్తున్నారు

**సోదరుడు, మామ పాక్ ఆర్మీలో..**

తాజాగా సీమ సోదరుడు ఆసిఫ్ పాక్ సైన్యంలో

## అలా ఇంకొందరు...

అచ్చం సీమా హైదర్ ఉదంతమే మరొకటి జరిగింది. రాజస్తాన్‌కు చెందిన అంజు (34) అనే మహిళ వాయువ్య పాక్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్సులో ఉన్న అప్పర్ దిర్ జిల్లాకు వెళ్లింది. ఔషధ రంగంలో పనిచేస్తున్న నస్రుల్లా (29) ను కలుసుకుంది. ఇతడికి ఆరు నెలల క్రితం ఫేస్‌బుక్‌లో పరిచయమైందట. ఆయన ఆహ్వానం మేరకు వెళ్లింది. పాకిస్తాన్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అయితే పాస్‌పోర్టు, వీసా సక్రమంగా ఉండటంతో వదిలిపెట్టారు.



అంజు

అంజు కూడా వివాహిత. భర్త అర్వింద్‌తో కలిసి అల్వార్ జిల్లా భివాండీలో ఉంటున్నది. వీరికి 16 ఏళ్ల కూతురు, ఆరేళ్ల కుమారుడు ఉన్నారు. అంజు ప్రైవేట్ సంస్థలో బయోడేటా ఎంట్రీ ఆపరేటర్. తన భార్య జైపూర్‌కు వెళ్తున్నాననే నెపంతో ఇంటి నుంచి వెళ్లినట్టు అరవింద్ తెలిపారు. ఆమె పాక్ వెళ్లినట్టు తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంజు భర్తకు ఫోన్ చేసి, తాను లాహోర్‌లో ఉన్నానని, రెండు మూడు రోజుల్లో వస్తానని చెప్పింది. రాజస్తాన్ పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. తమ మధ్య ఎటువంటి ప్రేమ వ్యవహారం లేదని నస్రుల్లా తెలిపాడు. ఆమె వీసా గడువు ముగిశాక ఆగస్టు 20న భారత్‌కు తిరిగి వెళ్లిపోనుందని వెల్లడించాడు. నస్రుల్లాను పెళ్లి చేసుకునే ఉద్దేశంతో తాను పాక్‌కు రాలేదని, మీడియా రాద్ధాంతం చేస్తోందని అంజు

# చర్యమా?

పని చేస్తున్నాడని విచారణలో వెల్లడయింది. మామ గులాం అక్బర్ కూడా పాక్ సైన్యంలోనే పనిచేస్తున్నాడనీ చెప్పింది. ఈ విషయాన్ని గులాం హైదర్ (భర్త) విచారణలో స్వయంగా చెప్పడం విశేషం. మామ పాక్ ఆర్మీలో ఉన్నత పదవిలో కొనసాగుతున్నారని, ఇస్లామాబాద్‌లో ఉంటున్నాడని కూడా గులామ్ తెలిపాడు. సీమకు పాక్ గూఢచార సంస్థ ఇంటర్–సర్వీసెస్ ఇంటెలిజెన్స్‌తో సంబంధాలపై ఏటీఎస్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు విచారిస్తున్నారు.

**‘ప్రీతి’గా చెప్పుకొని భారత్‌లోకి..**

సీమ తన పేరును ‘ప్రీతి’గా చెప్పుకొని నేపాల్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించినట్లు సమాచారం. నేపాల్‌లోని పోఖారాలో బస్సు ఎక్కినప్పుడు ఆమె ఇదే పేరు చెప్పినట్లు బస్సు నిర్వాహకులు ఓ జాతీయ వార్తాసంస్థకు తెలిపారు. ఐడీ కార్డు చూపించాలని అడిగితే తాను భారతీయురాలినేనని, ఆధార్ కార్డు కూడా ఉందని ఎటువంటి బెరుకు లేకుండా చెప్పినట్లు వారు వెల్లడించారు. మార్చిలో ఓసారి సచిన్, సీమలు నేపాల్‌లో కలుసుకున్నప్పుడు కూడా నకిలీ పేర్లతోనే బస చేసినట్లు హోటల్ యజమాని ధ్రువీకరించారు. సీమ కోసం నకిలీ ఆధార్ కార్డును సృష్టించేందుకు సచిన్ ఏం చేశాడో తేల్చేందుకు పోలీసులు యత్నిస్తున్నారు.

**భారతీయురాలిగా కనిపించేందుకు..**

సీమ అచ్చం భారతీయ మహిళలా కనిపించేందుకు చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు అర్థమవుతోంది. ఆమె పక్కా ప్రణాళిక ఎంచుకుందని సెక్యూరిటీ ఏజెన్సీలు వివరించాయి. నేపాల్‌లోని పాకిస్తానీ ఏజెంట్లు ఆమెకు శిక్షణ ఇచ్చి పంపి ఉంటారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేందుకు ఇలాంటి శిక్షణ ఇచ్చి నేపాల్ సరిహద్దులు దాటిస్తుంటారని ఇంటెలిజెన్స్ వర్గాలు వివరించాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఆర్మీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్ఐతో సీమ సంబంధాలు ఉండొచ్చనే అనుమానంతో ఆమెపై ఏటీఎస్, ఐబీ (ఇంటెలిజెన్స్ బ్యూరో) నిఘా వేశాయి. తన భార్యా, పిల్లల గురించి ఆందోళనతో ఉన్నానని ఓ పాకిస్తానీ యూట్యూబర్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె భర్త హైదర్ చెప్పాడు. పాక్‌లో భద్రత లేదని భావిస్తే, ఆమెను, పిల్లలను సౌదీకి తీసుకెళ్లి అక్కడే స్థిరపడతానని చెప్పాడు. సీమ అతడి రెండో భార్య. తాను ప్రతినెలా ఆమెకు రూ. 50 వేలు పంపేవాడినని, ఇల్లు కట్టుకోడానికి రూ.17 లక్షలు ఇచ్చానని చెప్పాడు. తన భార్యా, పిల్లలను పాకిస్తాన్‌కు పంపేయాలని భారత ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశాడు. తాను తిరిగి వెళితే హిందువుగా మారినందున మతోన్మాదులు చంపేస్తారని సీమ చెబుతోంది. పిల్లల జీవితాలు అగమ్యగోచరమవుతాయని చెబుతోంది.

తాను ఐఎస్ఐ గూఢచారిననే ఆరోపణలను తోసిపుచ్చుతూ, గూఢచారినైతే అందరి దృష్టిలో పడకుండా ఎప్పుడో వెళ్లిపోయేదాన్నన్నారు. సచిన్‌తో మూడేళ్ల అనుబంధం ద్వారా హిందీ ఎలా మాట్లాడాలో నేర్చుకున్నానని వివరించింది. యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ తనను ప్రశ్నించిందని, తానూ, తన పిల్లలతో డీఎన్ఏ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తన సోదరుడు పాక్ ఆర్మీలో పని చేయడం గురించి చెబుతూ ఇప్పుడు ఆయనతో సంబంధాలు లేవన్నారు. చుట్టుపక్కల వారు ఆమె రాక మీద చిరుబుర్రుమంటున్నారు.

**పాక్ ఎంబసీకి పత్రాలు**

సీమా హైదర్ నుంచి స్వాధీనం చేసుకున్న అన్ని పత్రాలను నోయిడా పోలీసులు ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాలయానికి పంపారు. ఆమె పాకిస్తానీ జాతీయురాలా? కాదా? అని నిర్ధారించుకోనున్నామని తెలిపారు. ఆ పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె మొబైల్‌ను ఘజియాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. వీటిని నిర్ధారించిన తర్వాతనే కేసుకు సంబంధించి చార్జిషీట్‌ను సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఫోన్ నుంచి ఎలాంటి డేటాను తొలగించలేదని సీమ ఓ టీవీ ఇంటర్వ్యూలో పేర్కొంది.

సీమ వ్యవహారం శాంతి భద్రతల సమస్యగా మారింది. ఆమెను పాకిస్తాన్ పంపకపోతే 26/11నాటి పరిస్థితులు పునరావృతమవుతాయని గుర్తు తెలియని వ్యక్తి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీనిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

**రాష్ట్రపతి ముందుకు సీమా కేసు**

భారత్‌లోకి అక్రమంగా అడుగుపెట్టిన సీమా హైదర్ కేసు ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌కు చేరింది. తనకు భారత పౌరసత్వం ఇవ్వాలని కోరుతూ ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు వినతిపత్రం ఇచ్చింది. సచిన్ తండ్రి ఓ న్యాయవాది సాయంతో ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. “నోయిడా నివాసి సచిన్‌ను పెళ్లి చేసుకోవడంతో ఆమె ఇప్పుడు భారత కోడలు. అందువల్ల భారత పౌరసత్వం ఇవ్వాలి అని పిటిషన్ వేశాం” అని సీమ తరఫు న్యాయవాది తెలిపారు. ★

---




ఆరోపించింది.

సీమా హైదర్ మాదిరిగానే పాకిస్తాన్‌కు చెందిన ఇక్రా (19) ఆన్‌లైన్ గేమింగ్ మాధ్యమంలో ములాయం సింగ్‌ను ప్రేమించింది. వీరి ప్రేమ లూడోతో మొదలయ్యింది. 2022 సెప్టెంబరులో ఇక్రా స్కూలుకు వెళ్లి ఇంటికి చేరలేదు. స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకుని దుబాయ్ వెళ్లిపోయింది. అక్కడి నుంచి నేపాల్ చేరుకుంది. ములాయం కూడా నేపాల్ చేరుకున్నాడు. అక్కడ వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. అక్కడి నుంచి బెంగళూరు వచ్చి కాపురం పెట్టారు. ఇక్రా ఇరుగుపొరుగువారితో తన పేరు రవాసింగ్ అని చెప్పినా, నమాజ్ చేస్తూ పట్టుబడింది. పోలీసుల రంగప్రవేశంతో ఇక్రా, ములాయంల ప్రేమకథ బహిర్గతమయ్యింది. వీరిద్దరినీ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ జరిగింది. ఇక్రాను పాక్ పంపేశారు. ములాయంపై విచారణ జరుగుతోంది.

**పాకిస్తాన్ వ్యక్తి.. నంద్యాల మహిళ**

ఇలాంటి మరో ప్రేమకథ 12 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ కోర్టులో నలుగుతోంది. పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ జిల్లా కుల్లులార్ గ్రామానికి చెందిన గుల్జార్‌ఖాన్‌కు 2008లో రాంగ్ కాల్ ద్వారా నంద్యాల జిల్లా గడివేములకు చెందిన దౌలత్‌బీతో పరిచయం ఏర్పడింది. అప్పటికే దౌలత్‌బీ భర్త చనిపోయాడు. ఒక కుమారుడు. అయినప్పటికీ దౌలత్‌బీ కోసం 2011లో తాను పనిచేస్తున్న సౌదీ అరేబియా నుంచి గుల్జార్ భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాడు. గడివేములకు చేరుకుని కర్నూలులో దౌలత్‌బీని వివాహం చేసుకున్నాడు. పెయింటింగ్ పనులు చేస్తూ అక్కడే ఉండిపోయాడు. వీళ్లకు నలుగురు పిల్లలు. ఆధార్ కార్డులు సంపాదించారు.

గుల్జార్ భార్య, ఐదుగురు పిల్లలను సౌదీ




అరేబియాకు తీసుకువెళ్లేందుకు వీసా తీసుకున్నాడు. అక్కడి నుంచి పాకిస్తాన్ వెళ్లాలని ప్రణాళిక. 2019లో సౌదీ వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ చేరుకోగా, అక్కడ పోలీసులు గుల్జార్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఆరు నెలలు అనంతరం విడుదల చేశారు. ఫిబ్రవరి 9, 2022న మళ్లీ గుల్జార్‌ను అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. దౌలత్‌బీ మళ్లీ కోర్టుల చుట్టూ తిరిగి భర్తను కండిషన్ బెయిల్‌పై జూలై 20న బయటకు తీసుకువచ్చింది. ★

**"నవ్వవు జంతువుల్ నరుడు నవ్వును, నవ్వులు చిత్తవృత్తికిన్ దివ్వెలు కొన్ని నవ్వులెటు తెలవు"** అన్నారో కవి, మనిషికీ జంతువులకీ మధ్యన భేదం చెబుతూ. మరి ఎంత నవ్వించినా, ఎన్ని జోకులేసినా, కాంతం కథలు, సాక్షి వ్యాసాలు, బారిష్టర్ పార్వతీశం, గిరీశం లెక్చర్లు చదివినా నవ్వని 'వర్గం' కూడా ఉందండి! అటువంటి 'మ్యానుఫ్యాక్చర్ డిఫెక్ట్' ఉన్న వారి గురించి ఏ రచయితా, కవీ ఎందుకనో పద్యాలు, కవితలు, కథలు రాయలేదు. ఓ తెలుగు కవి 'వాసన లేని పువ్వులా పరిహాస ప్రసంగం లేని వాక్యం వ్యర్థమన్నాడు'. 'ఓ గంటసేపు నవ్వితే అమృతపానం చేసినంత ఫలితమని 'హాస్య ధన్వంతరిలు' తెలిపినట్టు ఒకాయన అన్నాడు.

**'నవ్వులో శివుడున్నాడురా..'** కచ్చితంగా ఆ రకమైన అమృతాన్ని అందించే పుస్తకం. రచయిత శ్రీరమణ (శీర్షిక బాగుంది కదా అని పత్ర శీర్షికను వాడాను. రమణ గారికి క్షమాపణలు). అయినా 'కాపీ'ని ఓ 'రైట్'గా భావించే అచ్చ తెలుగు ప్రపంచంలో వాడిని నేను కూడా (ఇది ముళ్లపూడి వారి జోక్). సాహిత్య ప్రక్రియలలో గొప్పగొప్ప వారి నిజ జీవిత సంఘటనల నుండి పుట్టిన హాస్యోక్తులను సంకలనాలుగా తీసుకురావడం అనాదిగా ఉంది. మహానుభావులనదగ్గ సాహితీ దిగ్గజాలు సహజ సరస సంభాషణల వెనుక వారి హాస్య చతురత, కొండొకచో వారి జీవితంలోని లోతైన విషాదాలను హాస్య'రసం'తో ఎలా త్రాగేరు... ఎలా జీర్ణించు కొనేవారనేది కూడా ఇటువంటి పుస్తకాలు చెబుతాయి. కొన్ని సంఘటనలు వారి వ్యక్తిత్వాలను సున్నితంగా సరదాగా (ఆర్ద్రతతో) ఆవిష్కరిస్తాయి. అటువంటివి ఎన్నో శ్రీరమణ ఈ సంకలనంలో గుదిగుచ్చారు. ప్రసిద్ధ చిత్రకారులు, చిత్ర దర్శకుడు బాపు, గొప్ప హాస్య రచయిత ముళ్లపూడి వారితో, 'ఎడిటర్' అనే పదానికి వన్నె తెచ్చిన నండూరి, పురాణం వంటి పత్రికా ప్రముఖులతో శ్రీ శ్రీరమణకున్న వ్యక్తిగత పరిచయాలతో సిద్ధించిన హాస్య గుళికలను ఈ పుస్తకంలో అందించారు. 'సాహిత్యంలో హాస్యం', 'హాస్యంతో సాహిత్యం', అనే పద 'బంధాలకు' శ్రీరమణ **'నవ్వులో శివుడున్నాడురా' సాక్ష్యం. ఆనందానికి లిపి నవ్వు** అంటారాయన. కాస్త సీరియస్ విషయాన్ని కూడా ఆయన ఎంతో సరసంగా, హాస్యంగా చెప్పిన వైనం ఘనం. **'కలియుగంలో సత్యం, అహింసలే ఆయుధాలుగా విశాల భారతీయ శృంఖలాలను తెంచినప్పుడు ఒక బోసి నవ్వు అంతరిక్షం దాక వ్యాపించింది'** గాంధీ గురించి చెప్పిన వాక్యంలో 'బోసినవ్వు' చదువరికి ఆలోచనతో కూడిన 'చిరునవ్వు'ను తెస్తుంది.

సునిశిత హాస్యం ఆలుమగల మధ్య ఎంత అందమైన అనురాగబంధాన్ని

# నవ్వులో శివుడున్నాడు రా...

ఆవిష్కరిస్తుందో రమణులు ఆవిష్కరించిన తీరు అద్భుతం. పార్వతీదేవి శివున్ని సరదాగా 'హాస్యం' పట్టిస్తూ "స్వామి ఎన్నుండి ఏమి లాభం! మీకు అమ్మానాన్నలు లేరుగా" అంటుంది, క(న)వ్విస్తూ... శివుడూ అంతగానే స్పందిస్తూ "నీకు మాత్రం అత్తమామలున్నారేమిటి?" అంటాడు. ఇది శ్రీరమణ కలం చమత్కారం. మరో సందర్భం– ఆదిభట్ల నారాయణదాసు 'గోసంరక్షణ నిధి' పేరిట చందాలు వసూలు చేశారు. ఇందులో కొంత స్వంతానికి వాడుకున్నారని పుకారు లేచింది. నలుగురు పెద్ద మనుషులు ధైర్యం చేసి ఆదిభట్ల వారిని అడిగారు. అందుకు ఆయన 'జమా ఖర్చులు లెక్క చూసుకోండి. ఒకవేళ సొంతానికి వాడుకున్నానే అనుకోండి, అందులో తప్పేముంది? నేను మాత్రం గోవులాంటి వాణ్ణి కాదా' అన్నారు. ఇంకేముంది పెద్దలు నవ్వుకుంటూ వెళ్లిపోయారు. ఆలోచించి చూస్తే నిజ జీవితంలో చాలా సమస్యలను 'హాస్యం' పరదాతో అవలీలగా జయించవచ్చునని అనిపిస్తుంది. ఇక్కడ మరో విషయం.. కొందరు కొద్దిపాటి అపజయాలకు కృంగిపోతారు. మరి కొంతమంది ఎంత పెద్ద కష్టమొచ్చినా కృంగరు. బాపు తీసిన 'బంగారు పిచ్చుక' సినిమా బాగా ఆడలేదు. అయినా 'వందరోజులు' అని పోస్టరు వేసారు. జనం గొప్ప హాస్యమనుకున్నారు. శ్రేయోభిలాషులు అడిగారు, 'ఇది నిజమా' అని. బాపుగారు **"నిజమే.. మేము ఆ సినిమా తీసి వంద రోజులయింది"** అన్నారట కూల్‌గా. **వారు తమ అపజయాలను సహితం సరదాగా చెప్పి, సీరియస్‌గా ఆలోచించి విజయాలు సిద్ధింపజేసుకుంటారు మరి.** ఇది వర్తమానతరం నేర్చుకోవాల్సిందే! శ్రీశ్రీ గురించి ఈ పుస్తకంలో శ్రీరమణ ఎన్నో అంశాలు చెప్పారు. శ్రీశ్రీ "సింహాలకు **జూ**లుండును" అన్నారు. అందులోని 'అర్థం' చాలా మందికి అర్థం కాలేదు **'జూ'లుండును** అని చదువుకొంటే 'జూ (జంతుప్రదర్శనశాల)లు'ండును అనేది అవగతం అవు తుందంటారు రమణ. శ్రీశ్రీ ఏ అలంకారానికైనా నిర్వచనంగా నిలుస్తారు.

శ్రీరమణ మంచి చమత్కారి. విశ్వనాథ వంటి వారిని కూడా తమ చమత్కారాలతో 'నవ్వించ గలడాయన'. అసలు విశ్వనాథలోని 'హాస్యాన్ని' ఎంతమంది తెలుసుకున్నారో తెలియదు. ఓసారి విశ్వనాథ శ్రీరమణని ఆటపట్టిస్తూ 'ఏం చేస్తున్నావోయ్!' అన్నారు. అందుకు రమణ, 'మీ వేయిపడగలను తెలుగులో రాస్తున్నానండి' అనగానే విశ్వనాథ వారు గొల్లున నవ్వారుట. అదీ ఆయనలోని



శ్రీరమణ
(1952-2023)



**భమిడిపాటి గౌరీశంకర్**
9492858395

భోళాతనం. కొంతమంది ఇరవైనాలుగు ఇంటూ ఏడు సీరియస్ ముఖంతో ఉంటారు. భమిడిపాటి కామేశ్వరరావు ఇటువంటి వారే. ఆయన బిరుదేమో హాస్యబ్రహ్మ. కొంతమంది మిత్రులు 'ఇంతగా అందర్నీ నవ్వించే మీరు నవ్వరేంటి మేష్టారు?' అని అడిగితే సమాధానంగా భమిడిపాటి వారు "వడ్డించేవాడు తింటూ నవ్విస్తాడా ఏంటి?" అని మరలా తన సహజ గాంభీర్యాన్ని ధరించారట. మతంలో హాస్యం, మత ప్రవక్తల హాస్యం గురించి శ్రీరమణ చెబుతారు. **క్రీస్తు బైబిల్‌లోని లూకా సువార్తలో** ఈ విధంగా చెప్పివున్నాడు. **'ఇప్పుడు ఏడ్చెడివారు రక్షింపబడుదురు గాక'** ఆ పిదప **'వారెల్లరూ నవ్వబడుదురు'** అని. ఇక్కడ 'నవ్వు' అనేది ఓ సానుకూలాంశంగా మాత్రమే గ్రహించాలి.

జానపద సాహిత్యంలో బోలెడంత హాస్యం ఉంది. ఒక జానపదం చూద్దాం. **'ఒకరికి చేయిచ్చి– ఒకరికి కాలిచ్చి / ఒకరికి నడుమిచ్చి కూకున్నానోయీ/ రాజా కూకున్నానోయీ...'** అంటుందామె. అందుకు బావ జడిసి ఎవరికెవరికేమని అడుగుతాడు. సమాధానంగా ఆ సరసాంగి **'గాజుల్కు చేతినిచ్చి – అందెల్కి కాలునిచ్చి / వడ్డాణానికి నడుమునిచ్చి కూకున్నానోయ్'** అంది. చరిత్రకు చెందిన చమత్కారాలూ హాస్యాన్నిస్తాయి అంటారు శ్రీరమణ. ఉదాహరణగా– ఒకనాటి గోలకొండ నవాబు మల్కిభరాము పలు భాషలు తెలిసినవాడు. అందునా తెలుగు బాగా చదువుకున్నవాడు. ఒకసారి భోగసముద్రం వెంకటప్ప అనే భాషావేత్త తగిలాడు. "తమరు రెండు ప్రశ్నలు అడగండి, నేను ఒకే సమాధానం చెబుతాను" అన్నాడు నవాబుతో. నవాబు సరేనన్నాడు. తొలి ప్రశ్నగా **"ఇల్లేల కురియన్? పామేల పొంచున్?"** అనగా వెంకప్ప ఒకే పదం **'కప్పకనే'** అని సమాధానపరిచాడు. ఇల్లు కురిసేది (కారటం) పాము కాపు కాసేది 'కప్పకనే' కదా! ఇలాంటివెన్నో చమత్కార భాషణలున్నాయి. ఒక అగ్రహారంలో అగ్ని ప్రమాదం జరిగింది. కొన్ని కొంపలు కాలిపోయాయి. అందరూ పండితులే... వారు చర్చించు కుంటున్నారు. "ఇది సహజాగ్నా (సహజంగా ఏర్పడినదా), చోరాగ్నా (గిట్టనివాడు చేసినదా), హోమాగ్నా (హోమం వలన జరిగిందా) తేలాలనుకున్నారు. ఇలా భాషాపరమైన సరదా సరదా సంభాషణలు వలన భాషతో కూడిన హాస్యం ధ్వనిస్తుంది. 'శ్లేష'లతో హాస్యం అందరికీ తెలిసిందే.

***శ్రీరమణ గురించి ఎంత రాసినా, ఆయన చెప్పిన ఒక్క చెణుకునైనా గుర్తు చేసుకోకపోతే, చమత్కార కళ చిన్నబోతుంది. అందుకే ఇది. ఎప్పుడో గతించిన ఒక ప్రముఖ సంపాదకుని వారసులు వచ్చారు. సదరు ఎడిటర్‌గారి వ్యక్తిగత గ్రంథాలయం ఎవరికైనా ఇచ్చేయాలని అనుకుంటున్నట్టు చెప్పారు. అందుకు శ్రీరమణ పరిష్కారం, 'అంత పనెందుకు? ఎవరి పుస్తకం వాళ్లు పట్టుకుపోవచ్చుని చిన్న వార్త వేయించండి చాలు!'*** ★

# కథకు బంగారు మురుగు

తెలుగు కథకు 'బంగారు మురుగు' తొడిగిన రచయిత శ్రీరమణ. రచయితగా శ్రీరమణ స్వేచ్ఛార్థి. మనసుకు నచ్చినట్టు రచనలు చేయగలిగారు. 'బంగారు మురుగు' కథలోని మురిపెం ఆయనకే సాధ్యం. బామ్మ ఒడిలో పెరిగిన మనవడి కథ ఇది. లేదా మనవడే ప్రాణంగా పెరిగిన బామ్మ కథ అనుకున్నా ఇబ్బంది లేదు. తన మనవడు తండ్రి చేతిలో దెబ్బలు తినడానికి కారకుడైన స్వామిని ఆ బామ్మ అభిశంసించిన తీరు అమోఘం. ఆ స్వామి శిష్యుడిని పిలిచి,'అరిసెలూ, అప్పాలు జయించలేనివాడు అరిషడ్వర్గాలని ఏం జయిస్తాడో' అడగమంది. 'మిథునం' కథలో అప్పదాసును మరచిపోవడం అంత సులభం కాదు. పెరట్లోని ప్రతి మొక్కకీ, తీగకీ పేర్లు పెట్టి వాటితోనే పిలుచుకుంటూ ఒంటరితనాన్ని జయించిన ఒక వృద్ధ జంట కథ ఇది. ఎవరి ఇంటికీ వెళ్లకుండా తమకు కావలసిన విధంగా బతికారు. ఒక స్త్రీ గడప దాటకుండానే ఎంతటి వ్యాపార ప్రజ్ఞను ప్రదర్శించగలదో చెబుతుంది 'ధనలక్ష్మి' కథ. వరాలబావి, నాలుగో ఎకరం నవలిక ఏది తీసుకున్నా ఒక ప్రత్యేక శైలిలో అందించారు శ్రీరమణ.




ఇవన్నీ ఒక ఎత్తయితే ఆయన వ్యంగ్య రచనలు, పత్రికలలో నిర్వహించిన శీర్షకలు మరొక ఎత్తు. జలసూత్రం రుక్మీణీనాథ శాస్త్రిని గుర్తు చేస్తూ ఉంటాయి ఆయన పేరడీలు. రంగులరాట్నం, వెంకటసత్య స్టాలిన్, శ్రీరమణ పేరడీలు, మొదటిపేజీ, హాస్యజ్యోతి, గుత్తొంకాయ కూర మానవసంబంధాలు, చిలకల పందిరి, శ్రీ ఛానెల్ 1,2 అన్నీ అద్భుతమే. వెంకట సత్య స్టాలిన్ కోసం ఆయన ఎంచుకున్న శైలి సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది. ఇదొక కాలంతో పనిలేని పాత్ర. స్టాలిన్ త్రికాలజ్ఞుడు. పీవీ మొదలు, రవీంద్రనాథ్ టాగోర్, తిలక్, నవాబుల కొలువులు, బ్రిటిష్ పాలన అన్నింటి మీద ప్రత్యక్ష వ్యాఖ్యానం చేస్తాడు. చరిత్రలో జరిగిన చమత్కారాలనే ఇంత అందంగా చెప్పారు.

రంగులరాట్నం ఉప శీర్షికే 'చమత్కారాలూ మిరియాలూ, అల్లం బెల్లం మురబ్బాలూ'. ఇందులో ఆయన ఎవరినీ విడిచిపెట్టకుండా వెక్కిరించడం కనిపిస్తుంది. రాజకీయ నాయకులనీ రచయితలనీ వెక్కిరించడం శ్రీరమణకి మహా ఇష్టమనిపిస్తుంది. 'పోస్ట్... పోస్ట్‌మన్ తెచ్చిన కవర్ని అందుకున్నది రాధ' ఇంకా ఆమె మనసు పరిపరివిధాల కొట్టుకోవడం, చిరునామా తనదే అని రూఢి చేసుకోవడం ఇవన్నీ జరిగాక ఒక బాంబు పేలుస్తారు.. ఆ రోజు ఆదివారం. ఉత్సాహం కాస్త ఎక్కువగా ఉండే కలాలను కూడా శ్రీరమణ బాగా ఆట పట్టిస్తారు. అందుకు ఇదొక ఉదాహరణ– 'కుండపోతగా వర్షం. చీకట్లు కమ్మిన ఆకాశపు వెండితెర మీద రంగుల హరివిల్లు వర్షపు ధారల్లోంచి చూడముచ్చటగా ఉంది..' దీనికి (కథలూ కజ్జికాయలూ) ఆయన ఇచ్చిన ముగింపు, 'కథే కాదు. ఏ ప్రక్రియైనా ఒకే మూసలో నొక్కి తీసిన కజ్జికాయల్లా ఉండకూడదు. వేటికి అవి స్వేచ్ఛగా చేతితో వేసిన పకోడీల్లా ఉండాలంటాను.' పేర్ల ముచ్చట కూడా ఒకటి ఉంది. నిజానికి ఇది కూడా వెక్కిరింతే. యాభయ్యో పడిలో తండ్రి అయిన మావయ్య కొడుక్కి పేరు నిశ్చయించాడు. అదే అల్లూరి. అదేమిటి, అది సీతారామరాజు ఇంటి పేరు కదా అంటుంది అత్తయ్య. అందుకు మావయ్య, గాంధీ, నెహ్రూ ఇంటిపేర్లు కాదేమిటి అని స్పష్టత ఇచ్చాడు.

ఇంకొకడు చంద్రం మామయ్య. ఈయన తాసీల్దారు. ఈయన భార్యకి సొంత డబ్బు పెట్టి కొన్న మామిడిపళ్లు నొసగా అనిపిస్తాయి.అవి మహచెడ్డ చౌకరోజులు. పాతిక రసాలకి పాతిక మార్కులు ఇచ్చేసేవారు పిల్లలకి. అత్తయ్య తన ఇద్దరు పిల్లలని అలాగే ఉత్తీర్ణులని చేసింది. అంతేనా, మావయ్య పదవీ విరమణ చేసిన తరువాత మామిడిపళ్ల బుట్టలు ఆగిపోయాయి. అత్తయ్య కాశీ వెళ్లి మామిడిపండును వదిలేసి వచ్చిందట.

కథలలో గాని, శీర్షికలలో, వ్యంగ్య రచనలలో కానీ గుర్తుండిపోయే వాక్యాలు రాస్తారు శ్రీరమణ. ఇప్పటి రచయితలు నేర్చుకోవలసినది అలాంటి వాక్యాలు రాయడం. అలాగే శ్రీరమణగారి హాస్య చతురత. ఇది మరీ ముఖ్యం. ★

పార్లమెంట్ సమావేశాలు ఎప్పుడు ప్రారంభమవుతున్నా కొన్ని శక్తులు ఒక సంచలనాన్ని దేశం మీదకు వదిలి పెట్టడం రివాజుగా మారింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఎలాంటి నైచ్యానికైనా వెనుకాడని తెంపరితనం సాధారణమైపోయింది. ఈసారి బొత్తిగా నీతి తప్పి కొద్దికాలం క్రితమే జరిగినా దాచి పెట్టి, అమానవీయమైన రీతిలో ఇద్దరు మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో ఒకటి విడుదల చేశారు. ఇది ఎవరు చేసినా, ఎక్కడ జరిగినా దేశ ఔన్నత్యాన్ని ప్రశ్నించేదే? తలవంపులు తెచ్చేదే. కానీ దీని మీద రాజకీయం చేస్తున్న విపక్షాల వైఖరి, అందులో అవి గుర్తించ నిరాకరిస్తున్న హీనత్వం అంతకంటే ప్రశ్నార్థకంగా లేవా? కాంగ్రెస్ పార్టీలాగే దశాబ్దాల పాటు ఈశాన్య భారతదేశం సంగతే ఏనాడూ పట్టించుకోని భారత మీడియా ఇప్పుడు పోటీపడి మరీ ఆ వీడియోలోని అంశాన్ని విశ్లేషిస్తున్నది. కేంద్రం త్వరలో తీసుకురావాలని అనుకుంటున్న ఉమ్మడి పౌరసత్వ బిల్లును నిరోధిం చడానికి మణిపూర్ హింసాకాండను, దానిలో భాగంగా చెబుతున్న ఈ వీడియోను వాడుకోవాలని విపక్షాలు యోచిస్తున్నట్టు కూడా చాలామంది అనుమానిస్తున్నారు.



ఇద్దరు మహిళలను హింసిస్తూ నగ్నంగా ఊరేగిస్తున్నట్టు చూపుతున్న ఆ వీడియో దేశాన్ని కదిలించింది. కలత పెట్టింది. ఈ దురంతం వెనుక ఉన్న వారు ఎవరైనా కఠినంగా శిక్షించాలని సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఆ స్త్రీలు గిరిజనులైనా, క్రైస్తవులే అయినా ఈ దేశానికి చెందినవారు. భారతీయ మహిళలు. వారి పట్ల అంత క్రూరంగా వ్యవహరించడం దారుణమే. ప్రధాని ప్రకటన వెలువడిన వెంటనే అరెస్టులు జరిగాయి. మణిపూర్ విధ్వంసం, దీని కారణంగా జరిగిందని చెబుతున్న మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడమైనా వీటి వెనుక అసలు కారణాలు వేరే. దేశం ముందు వెల్లువెత్తుతున్న ఆ వార్తలూ, వీడియోలూ వాస్తవాలు కావు. మణిపూర్ తాజా పరిణామాలలో కుకీలు, మెయితీల ఘర్షణ ప్రధానాంశం కూడా కాదు. ఇదంతా నల్లమందు యుద్ధం. చైనా చరిత్రలో నల్లమందు యుద్ధాల పేరుతో చాలా పేజీలే ఉంటాయి. ఇప్పుడు కూడా చైనాకు సంబంధం లేకపోలేదు. అక్కడ కొండలలో యథేచ్ఛగా సాగుతున్న నల్లమందు సాగుకు బీజేపీ ప్రభుత్వం అడ్డుకట్ట వేయడంతో మొదలైన యుద్ధమిది. బీజేపీ

# నల్లమందు 'నగ్న'సత్యా

ప్రభుత్వం 18,000 ఎకరాలలో నల్లమందు (గసగసాలు) సాగును ధ్వంసం చేసింది. మత్తు మందుల రవాణా కేంద్రంగా మణిపూర్‌కు ఉన్న స్థానాన్ని ధ్వంసం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దీక్ష పూనడమే అసలు కారణం. దీనితో నష్టపోయిన వాళ్లే తాజా గొడవ రేపారు. మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడమే ప్రతిపక్షాలకు ఆగ్రహం తెప్పిస్తే పశ్చిమ బెంగాల్‌లోను ఇలాగే జరిగింది. పంచాయితీ ఎన్నికల వేళ ఇద్దరు మహిళలను నగ్నంగా ఉరేగించిన సంగతి బయట పడినా ఎందుకు పట్టించుకోరు? ఇదేం నీతి? అందుకే ఇప్పుడు జరుగుతున్నది నీచ రాజకీయమని చెప్పక తప్పదు.

పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షం కోరింది. అందుకు ప్రభుత్వం సరే అన్నా కార్యకలాపాలకు అంతరాయం తప్పలేదు. అంటే వాస్తవాలతో పనిలేకుండా గతంలో మాదిరిగానే విపక్షం చేయాలనుకున్నదే చేసింది. సరిహద్దులలో ఇరుగు పొరుగు ప్రమేయంతో దశాబ్దాలుగా సాగుతున్న జాతుల వైరంతో తలెత్తిన ఘర్షణలకు ప్రధానిని బాధ్యుడిని చేయాలని చూడడం వెనుక ప్రతిపక్షం రాజకీయ ప్రయోజనాలను ఆశిస్తున్న సంగతినే ఎక్కువమంది గమనిస్తున్నారు. మణిపూర్‌లో మెయితీలకు (53 శాతం)

# యుద్ధానికి ... ల ముసుగు

ఎస్టీ హోదా కల్పించే అంశం గురించి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చునని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన తరువాతనే, మే 3న ఘర్షణలు మొదలయినాయి. హిందువులైన మెయితీలకు రిజర్వేషన్‌ కల్పించడం కుకీలకు (ప్రధానంగా క్రైస్తవులు) ఇష్టం లేదు. కుకీ విద్యార్థులు మొదలు పెట్టిన ప్రదర్శనతో ప్రారంభమైన ఈ గొడవ కొన్ని గంటలలోనే హింసాపథంలోకి వెళ్లింది. ఇంత వేగం, ఐదారు వారాలు ఎడతెగక సాగుతున్న అల్లర్లు, విధ్వంసం వెనుక ప్రణాళిక, పథకం లేవంటే ఎవరూ నమ్మరు. అన్ని ఆయుధాలు ఎక్కడివి? పొరుగు దేశం అందించినవే. అన్ని వర్గాల వారు 160మంది మరణించారు. ఇవన్నీ అవాంఛనీయ పరిణామాలే. సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా ప్రయత్నించారు. ఇంత పెద్ద దేశంలో చాలాచోట్ల సంఘర్షణలు జరుగుతూనే ఉంటాయి. వీటి గురించి ప్రతిపక్షాలు ప్రశ్నించవచ్చు. కానీ అందుకు పార్లమెంటరీ సంప్రదాయాలు ఉన్నాయి. వాటిని గాలికి వదిలి వివాదాన్ని చిరకాలం, సాధ్యమైతే మరొక పదినెలల్లో జరిగే ఎన్నికల వరకు, పొడిగించాలన్న బుద్ధి ఎంతవరకు సమంజసం?

ఎంత కాదనుకున్నా భారతీయులు ఒక అంశాన్ని ఇప్పుడు సమీక్షించుకోక తప్పడం లేదు. మణిపూర్‌ రగడ మీద గొంతు చించుకుంటున్న కాంగ్రెస్‌ ఈశాన్య భారత అభివృద్ధి కోసం, అక్కడ ప్రధానంగా ఉండే గిరిజనుల కోసం సుదీర్ఘ పాలనలో ఏం ఒరగబెట్టింది? అలాంటిదేమీ లేకున్నా, అక్కడ క్రైస్తవం పెచ్చరిల్లి పోవడానికి ఎర్ర తివాచీ పరిచింది. గిరిజనుల వెనుకబాటుకు, వారు ప్రధాన జాతీయ స్రవంతికి దూరం కావడానికి, ఫలితంగా వేర్పాటువాదం ప్రబలడానికి వాతావరణం కల్పించింది. కేంద్రంలో, ఈశాన్య భారతంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత జాతుల మధ్య ఘర్షణలు చాలావరకు తగ్గిపోయాయి. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత 8000మంది ఉగ్రవాదులు లొంగిపోయారు. ఈ పరిణామాలే కాంగ్రెస్‌ వంటి శక్తులకు మింగుడు పడడం లేదు.

కేవలం పుకార్లు వెదజల్లిన ఫలితంగానే ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయన్న వాదనను ఎవరూ పట్టించుకోవడం లేదు. చైనా, పాకిస్తాన్‌ కూడా మణిపూర్‌ గురించి దొంగ వీడియోలు పెట్టాయన్న ఆరోపణ ఉంది. తాజా ఘర్షణలలో వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. సొంతూళ్లు విడిచిపోయారు. వారందరికి పునరావాసం కల్పించి, ఇంత అన్నం పెడుతున్న సంస్థ వనవాసీ కల్యాణ ఆశ్రమమే. ఈ విషాద సమయంలో నిరాశ్రయులైన 50,000 మంది బాధితులకు ఆర్‌ఎస్‌ఎస్‌ సర్‌ కార్యవాహ్‌ దత్తాత్రేయ హోసబలే సంఘీ భావం ప్రకటించారు. ఇలాంటి సమయంలో రెండు వర్గాల వారు సంయమనంతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ పని దేశంలో మరే ఇతర సంస్థ అయినా, రాజకీయ పార్టీ అయినా చేసిందా? పైగా ఆర్‌ఎస్‌ఎస్‌ విభజన రాజకీయాల వల్లనే ఇది జరిగిందని పినరయ్‌ విజయన్‌ తేల్చేశారు. ఎవరు ఎన్ని చెప్పినా మణిపూర్‌ ఘటనల వెనుక ఇరుగుపొరుగు దేశాల కుట్ర, మిషనరీల ఉన్మాదం, బీజేపీ వ్యతిరేకత మాటున హిందూ ద్వేషం ఒక నిజం. తక్కువ శాతం ఉన్న కుకీలు తమవద్ద ఉన్న ఎక్కువ శాతం భూమిలో మొదలు పెట్టిన గంజాయి సాగు, మత్తు మందుల వ్యాపారం అరికట్టేందుకు బీజేపీ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ సమాయత్తం కావడమే కుకీల వ్యతిరేకతకు ప్రధాన కారణమన్న వాదన సహేతుకమే. ఇప్పుడు కుకీలకు ఒక ప్రత్యేక భూభాగం కావాలని అంటున్నారు.

రోజుల తరబడి సాగుతున్న ఈ హింసాకాండలో మెయితీలు కూడా చాలా మంది చనిపోయిన సంగతి, ఆ వర్గం స్త్రీలను కూడా అవాంఛనీయ శక్తులు అవమానించిన సంగతి బయటపడ్డాయి. ఆ వాస్తవాలు యథాప్రకారం ఉదారవాదుల చెవులకు సోకలేదు. మహిళల మీద అత్యాచారాలు, సామాజిక ఘర్షణల పట్ల విపక్షాల దృష్టి బీజేపీ పాలిత రాష్ట్రాలకీ, బీజేపీయేతర పక్షాల పాలనలోని ప్రాంతాలకీ మారిపోతూ ఉంటుంది. బిహార్‌, పశ్చిమ బెంగాల్‌, రాజస్తాన్‌లలో మహిళలపై అఘాయిత్యాలు నిజమేనని కాంగ్రెస్‌ ప్రముఖుడు పి. చిదంబరం జూలై 23న అంగీకరించారు. నిజానికి మణిపూర్‌ ఘటనను ఇంకా తెరమీద ఉంచడానికే ఆయన ఆ రాష్ట్రాలలో జరిగినట్టు చెబుతున్న ఘటనల గురించి ట్వీట్‌ ద్వారా ప్రస్తావించారే తప్ప బాధ్యత కలిగిన ఒక నాయకుడిగా మాత్రం కాదు. బీజేపీ నాయకుడు, కేంద్ర మంత్రి అనురాగ్‌ ఠాకూర్‌ ఇటీవలనే ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చేసిన ఆరోపణ గురించి ఎవరికీ పట్టడం లేదు. రాజస్తాన్‌లో గడచిన నాలుగేళ్లలోనే మహిళలపై అత్యాచారాలకు సంబంధించి దాదాపు లక్ష కేసులు నమోదైనాయని ఆయన ఆరోపించారు. అందులో 33 వేలు లైంగిక అత్యాచారాలకు సంబంధించినవే. అయినా, వీటికీ మణిపూర్‌ ఉదంతానికీ పోలిక ఎక్కడిదని చిదంబరం అమాయకంగా ప్రశ్నిస్తున్నారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలలో మహిళలపై జరిగిన అత్యాచారాలను అత్యాచారాలుగా చూడకూడదని భావం కాబోలు.

అయినా మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వడానికి కుకీలు ఎందుకు వ్యతిరేకించాలి? మెయితీలు స్వాతంత్ర్యం రాకముందు సామాజికంగా ఆ వర్గం వారే కదా! ఆ హోదా కూడా ఉంది. చిత్రంగా స్వతంత్ర భారతదేశంలో మెయితీల ఎస్టీ హోదాను తొలగించి, కుకీలకీ, క్రైస్తవులకూ ఎస్టీ హోదా కట్టబెట్టారు. నాటి నుంచి మెయితీలు ఆగ్రహంగానే ఉన్నారు. 2010లో మెయితీ సమాజ్‌ తమను ఎస్టీ కేటగిరీలో చేర్చాలని హైకోర్టును ఆశ్రయించింది. దీని మీద వచ్చినదే ఇటీవలి తీర్పు. మరి కుకీలు ఎవరు? మణిపూర్‌ రాజుకీ, మెయితీలకి జరిగిన యుద్ధం కోసం రాజు కుకీలనీ, రొహింగ్యాలనీ



సైన్యంలో చేరడానికి పిలిపించాడు. యుద్ధం అయిపోయిన తరువాత కుకీలు కొండలన్నీ ఆక్రమించారు. అప్పటిదాకా అక్కడ ఉన్న మెయితీలను తరిమేశారు. కొద్దిగా ఉన్న నాగా జనాభాతో కలసి కుకీలు, రొహింగ్యాలు కొండలలో నల్లమందు సాగు ఆరంభించారు. నిజానికి దీనిని స్వర్ణ త్రిభుజి (గోల్డెన్ ట్రయాంగిల్) అని పిలుస్తారు. ఇది మత్తుమందులకే పరిమితం. ఇక్కడి నుంచే దేశ, విదేశాలలోని చాలా ప్రాంతాలకు మత్తుమందులు రవాణా అవుతాయి. కొన్ని వందల కోట్ల చీకటి వ్యాపారం. ఇలాంటి చోటే ఉగ్రవాద సంస్థలు కూడా పుడతాయి. అదే జరిగింది. చీకటి వ్యాపారానికి వాళ్లే కాపలా. ఇక్కడి మత్తు మందుల ప్రభావం పంజాబ్‌ను ఉడ్తా పంజాబ్‌ను చేసింది.

ఈ విష వలయానికే 2014లో అడ్డుకట్ట పడింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చింది. ఎక్కడ మతాంతరీకరణలు, విదేశీ చొరబాటు ప్రమాదాలు ఉన్నాయో, ఎక్కడైతే హిందువులు ప్రమాదకర స్థితిలో ఉన్నారో అక్కడల్లా బీజేపీ ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే వేర్పాటువాదం వీరంగం వేస్తున్న ప్రదేశాల మీద ఓ కన్నేసింది. ఈ పరిధిలోకి అస్సాం, నాగాలాండ్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, జమ్ముకశ్మీర్, తమిళనాడు సహజంగానే వచ్చి చేరాయి. నిఘావర్గాల సమాచారంతో గోప్యంగా తీసుకున్న చర్యలు కశ్మీర్, అస్సాంలలో ఫలించాయి. ఇంటి దొంగలు పట్టుబడ్డారు. 2022 అసెంబ్లీ ఎన్నికలలో మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చింది. బీరేంద్రసింగ్ ముఖ్యమంత్రి అయ్యారు. నిజానికి ఈయన కాంగ్రెస్ నుంచి వచ్చారు. మెయితీ వర్గం వారు. అక్కడి రాజకీయాలు కరతలామలకం. మూడు దశాబ్దాల అనుభవం ఉంది. అసలు మణిపూర్ వాస్తవ సమస్య ఏదో ఆయనకు పూర్తిగా తెలుసు. ముందు వేల ఎకరాలలోని నల్లమందు సాగును ధ్వంసం చేయమని ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఈయనకు చెప్పారు.

మణిపూర్‌లో మెయితీలకీ, కుకీలకీ ఘర్షణలు కొత్త కాదు. 2008లోను జరిగాయి. తరువాత ఒక శాంతి ఒప్పందం జరిగింది. దీనితోనే మణిపూర్‌లో నల్లమందు సాగుకు మన్మోహన్ ప్రభుత్వం అనుమతించినట్టయిందన్న విమర్శ ఉంది. ఇక్కడ జరుగుతున్న నల్లమందు సాగుకు చైనా, పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, మైన్మార్‌ల ఆర్థికసాయం ఉంది. మత్తు మందుల రవాణా నిలిపివేతతో కక్ష కట్టి ఉన్న కుకీలు, మాఫియాలు హైకోర్టు తీర్పును ఆసరా చేసుకుని ఈ మంటలు సృష్టించారు. కానీ మెయితీలు ఈసారి మౌనంగా లేరు. తమ ప్రార్థనామందిరాలు, ఇళ్ల ధ్వంసానికి నిరసనగా 300 చర్చిలను, కొన్ని ఇళ్లను వీరు కూడా ధ్వంసం చేశారు. మిషనరీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. మణిపూర్ నుంచి కుకీలను తరమడం మొదలు పెట్టారు. ఒక వర్గం మీడియాకు ఇది బాధ కలిగించింది. హిందువులలో చైతన్యం సహించలేని పరిస్థితి మరి!

కుకీలకి ఇప్పుడే హఠాత్తుగా ఇజ్రాయెల్ గుర్తుకు వచ్చింది. ఇక్కడ బెనీ మెనాషె పేరుతో ఉన్న ప్రాచీన యూదు తెగవారిని రక్షించుకోవలసిందిగా జూలై 13న కుకీలు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహుకు లేఖ రాయడం విశేషం. ఇక్కడ ఆ వర్గం వారు ఐదువేల మంది ఉన్నారు. వందల సంవత్సరాల నుంచి ఉంటున్న ఈ యూదులు 2018 నుంచి తమ మాతృదేశానికి వెళ్లడం ఆరంభించారు. తాజా గొడవలలో ఒక యూదు మరణించాడు. పది మంది కనిపించడం లేదు. వీరి ఇళ్లు కూడా దగ్ధమయ్యాయి. అందులో ఒకటి ప్రార్థనా మందిరం (సినగాగ్).

అల్లర్లను ఆపడానికి వచ్చిన సాయుధ దళాలను స్త్రీలతో అటకాయించే పని అత్యంత నీచం. ఆ సమయంలో దళాలు కాల్పులు జరపకుండా సంయమనం పాటించడం అందరి మంచికే. కానీ

# చర్చి పడగ

ఈశాన్య భారత రాష్ట్రం మణిపూర్ హింసతో అట్టుడికిపోతోంది. చాలా మంది ప్రాణాలు కాపాడు కోవడానికి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. షరా మామూలుగానే కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అక్కడ అధికారంలో ఉన్న బీజేపీని తీవ్రంగా విమర్శి స్తున్నాయి. బీజేపీ గట్టిగా ఖండిస్తోంది. విమర్శలు, ప్రతి విమర్శలు పక్కన పెట్టి నిష్పక్షపాతంగా మణిపూర్ సమస్యను అధ్యయనం చేస్తే ఎన్నో భయంకరమైన కుట్రలు జరిగిన, జరుగుతున్న సంగతి తెలుస్తుంది.

మణిపూర్‌కు ఆ పేరు రావడానికి కారణం అక్కడ విలువైన మణులు దొరకడమే కారణమట. అర్జునుడి భార్యల్లో ఒకరైన చిత్రాంగద పుట్టింది మణి పూర్‌లోనే. వారి కుమారుడు బబ్రువాహనుడు మణిపూర్‌ను పాలించాడని పురాణాలు చెబుతాయి. ఇక్కడి హిందువులు వైష్ణవ పరంపరకు చెందినవారు.



గుగులోతు వెంకన్న నాయక్
బీజేపీ నాయకుడు

కానీ 19వ శతాబ్దంలో ఎప్పుడైతే క్రైస్తవ మిషనరీలు ప్రవేశించాయో అప్పటి నుండి అక్కడ అవాంఛనీయమైన మార్పులు మొదలయ్యాయి. 1894లో ఇంగ్లాండుకు చెందిన విలియం పెట్టిగ్రు అనే క్రైస్తవ మిషనరీ మణిపూర్ వచ్చాడు. ఆయన అర్థింగ్టన్ అబారిజిన్స్ మిషనరీ గ్రూప్‌కు చెందిన వాడు. అంతవరకూ అక్కడ అమెరికన్ బ్యాప్టిస్ట్ ఫారిన్ మిషన్ సొసైటీ మత మార్పిడులు చేస్తుండేది. పెట్టిగ్రు కూడా బ్యాప్టిస్ట్‌గా మారి మతమార్పిడులను వేగవంతం చేశాడు.

మణిపూర్ ప్రధానంగా రెండు ప్రాంతాలు. ఒకటి లోయ, రెండు కొండ. లోయలో హిందువులు ఉంటారు. కొండలలో ఆదివాసీలు ఉంటారు. వీరిలో కుకీలు ముఖ్యమైనవారు. మొదట వీరు సామ రస్యంగా ఉండేవారు. ఇరు వర్గాల మధ్య పెళ్లిళ్లు కూడా జరిగాయి. పెట్టిగ్రు మొదట హిందువులను మతం మార్చేందుకు ప్రయత్నం చేశాడట. హిందు వులు సాగనివ్వలేదు. దాంతో కొండ ప్రాంతమైన యూక్రుల్ వెళ్లి, ఒక బడిని, ఆసుపత్రిని ప్రారంభిం చాడు. పెట్టిగ్రు బైబిల్‌ను స్థానిక మాండలికం తంగకుల్‌లోకి అనువదించాడు కూడా. సేవ, విద్య పేరుతో ఆదివాసులను ఆకట్టుకొన్నాడు. కుకీలు ఆయనను పూర్తిగా నమ్మారు. తరువాతి రోజుల్లో అక్కడికి వాటికిన్ రాబర్ట్, యు.ఎం.ఫాక్స్, డా.జి.జి. క్రోజియర్ అనే క్రైస్తవ మత ప్రచారకులు వచ్చారు.

వాళ్లకు పెద్ద ఎజెండా ఉంది. ఆదివాసుల జీవన విధానం, ఆరాధన పద్ధతులు, వస్త్రధారణ అన్నీ అనాగరికమైనవనీ, సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే అయినప్పుడు, హిందూమతంలో అంతమంది దేవుళ్లు ఎలా ఉంటారనీ, ఆదివాసుల మనసుల్లో అనుమా నాలు, అపోహలు నాటారు. దానితోపాటు అంత వరకూ కలిసి ఉన్న ఆదివాసులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకొనేలా చేశారు. ఇంత చేసినా మతం మారిన హిందువుల సంఖ్య వందలకే పరిమితం అయింది. 1911 సంవత్సరానికి మతం మారిన హిందువులు అతికొద్దిగానే ఉన్నా, ప్రతి గ్రామం లోనూ చర్చిలు మాత్రం పుట్టుకొచ్చాయి. "మేము ఇపుడు విత్తనాలు నాటాము. దీని ఫలాలు మీరు భవిష్యత్తులో చూస్తారు" అనేవాడట పెట్టిగ్రు. 1914లో మొదలయిన మొదటి ప్రపంచయుద్ధం మొత్తం పరిస్థితిని మార్చేసింది. ఇంగ్లాండ్ తరపున యుద్ధం చేయడానికి కుకీలను బ్రిటిష్ ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ప్రయత్నంచేస్తే వారు

అదే అలుసయినట్టుంది. ఇదే సాహసం ఉగ్రవాదులు, తుపాకీ పట్టిన వేర్పాటువాదుల విషయంలో ఎందుకు లేదన్నది ఇప్పుడు వినవస్తున్న ప్రశ్న. సీఏఏ విషయంలో షాహీన్‌బాగ్ దగ్గర ముస్లిం మహిళలు, రైతు సంస్కరణ చట్టాల సమయంలో ఢిల్లీ సరిహద్దులలో రైతుల పేరుతో ఖలిస్తానీలు సాగించిన రహదారుల దిగ్బంధనం విన్యాసాన్నే ఇప్పుడు మణిపూర్ కుకీ మహిళలు ప్రదర్శిస్తున్నారు. అంటే టూల్‌కిట్ మిగిలిన భాగం అమలవుతున్నదనే అర్థం. రాష్ట్రంలోని కీలక రహదారులను దిగ్బంధనం చేసే పనికి మహిళలు పూనుకున్నారు. ఇది భద్రతాదళాలకు కొత్త సవాలు కానున్నది. గ్రామాలను, పట్టణాలను కలిపే ఆరు కీలక రహదారులు మూడు వారాలుగా మహిళల దిగ్బంధనంలో ఉన్నాయి. ప్రజల ధన మాన ప్రాణాలు రక్షించడానికి మణిపూర్ వచ్చామని, కానీ మహిళలు తాము విధులు నిర్వర్తించ కుండా అడ్డుపడుతున్నారని మూడు వారాల క్రితమే సైన్యం ఆరోపించింది. సైన్యం అదుపులో ఉన్న 12 మంది నిషిద్ధ కాంగ్లి యావూల్ కున్నా లుప్ సంస్థ కార్యకర్తలను 1500మంది మహిళలు మూకమ్మడిగా దాడి చేసి తీసుకుపోయారు. యాయన్‌గాంగ్‌పోక్పి దగ్గర ఇది జరిగింది. నిజానికి ఈ మహిళలు పూర్తి ఏర్పాట్లతో వచ్చారు. వీరి వెనుక సాయుధులైన పురుషులు వాహనాలలో ఉన్నారు. వెంట ఒక అంబులెన్స్ కూడా ఉంది. వీరు విడిపించుకుపోయిన ఆ 12మందిలో చాందేల్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాది కూడా ఉన్నాడు. 2015లో సైనిక శిబిరం మీద జరిగిన ఆ దాడిలో 18 మంది జవాన్లు చనిపోయారు.

ఈ అల్లర్లు, పరిణామాల నుంచి గ్రహించ వలసిన మొదటి అంశం భారత దేశంతో ఈశాన్య భారతాన్ని కలిపే 'చికెన్ నెక్' మార్గాన్ని తక్షణం రక్షించుకోవాలన్నదేనన్న అభిప్రాయం వ్యక్తమవు తున్నది. ఈ మార్గాన్ని వశం చేసుకోవాలని షహీన్ బాగ్‌లో షర్జీల్ ఇమామ్ అనే మతోన్మాద జేఎన్‌యూ విద్యావంతుడు వాగాడు కదా! దానిని అమలులో పెట్టే యోచన ఇప్పుడు తీవ్రమైనట్టు కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి చికెన్ నెక్‌ను ఆనుకుని ఇటు అస్సాం, అటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని జిల్లాలను కేంద్ర పాలిత ప్రాంతాలుగా చేయడం తక్షణావసరం అన్న అభిప్రాయం కూడా ఉంది. కాంగ్రెస్ ఈశాన్య భారత్‌కు ఏనాడూ మేలు చేయలేదు. క్రైస్తవాన్ని ప్రోత్సహించి, వేర్పాటువాదానికి దారులు వేయడం మాత్రమే ఆ పార్టీ చేసింది. ఇప్పుడు కూడా అల్లర్లను సమర్థించే రీతిలో ఉన్న ఆ పార్టీ వైఖరి వేర్పాటు వాదానికి ప్రోత్సాహం ఇస్తున్నది. ఉగ్ర వాదానికి ఊపిరులు ఇస్తూ, దేశాన్ని సర్వనాశనం చేసే మత్తు మందుల మాఫియాను ఆ విధంగా పరోక్షంగా సమర్థిస్తున్నది. దీనిని భారతీయులు గుర్తించడం అవసరం.

**– జాగృతి డెస్క్**




# మీద 'మణి'

తిరగబడి, గెరిల్లా పోరాటం చేశారు. వారి పోరాటం చూసి ఆంగ్లేయులు బిత్తరపోయారు. రెండు సంవత్స రాలు పోరాడినా చివరకు కుకీలు ఓడిపోయారు. అక్కడి నుండి ఈశాన్య ప్రాంతంలో బ్రిటిష్ ప్రాబల్యం పెరిగింది. బెదిరించి మరీ మతాన్ని మార్చారు.

నెహ్రూ–ఇర్విన్ విధానం మణిపూర్ చరిత్రలో ఒక మైలురాయి. ఆదివాసీలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం, వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేయడం అనే అందమైన మాటలు చెప్పి క్రైస్తవ మిషనరీలను ఆ ప్రాంతంలోకి అనుమతించి, హిందువులను దూరంగా ఉంచారు. ఫలితంగా మిగిలిన దేశం అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుంటే, ఈశాన్యం మాత్రం చర్చిలు, బైబిళ్లతో సరిపుచ్చుకుంది. ఇదెక్కడికి దారి తీసిందంటే, 1951లో 12 శాతం ఉన్న క్రైస్తవులు 1961కి 20 శాతానికి పెరిగారు. బర్మాలో ఉన్న కుకీలను కూడా రప్పించారు. ఫలితంగా మతం మారిన కుకీలు, ఇతర ఆదివాసుల సంఖ్య 41 శాతానికి చేరింది. మతం మారి క్రైస్తవులైన కుకీలకు ST హోదా కల్పించి, హిందువులకు మాత్రం కేవలం OBC హోదా మాత్రమే ఇచ్చారు. ఈ హిందువులు కొండ ప్రాంతాల్లోకి వెళ్లి నివాసం ఉండకుండా నిషేధం విధించారు. దాంతో హిందువులు కేవలం 10శాతం భూభాగం కలిగిన ఇంఫాల్ లోయకే పరిమిత మయ్యారు. అదే సమయంలో మతం మారిన కుకీలు లోయ ప్రాంతంలో కూడా నివసించే వీలు కల్పించారు. మతం మారిన కుకీలు రాష్ట్రంలో ఎక్కడైనా భూమిని కొనవచ్చు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వాళ్లదే సింహ భాగం. అంతేకాదు, American Baptist Churches నుండి నిధులు ప్రవహిస్తు న్నాయి. ఈ డబ్బుతో కుకీలు ఆయుధాలు కొనుగోలు చేసి మణిపూర్‌లో హిందువులను గుర్తించి మరీ తరిమిగొడుతున్నారు. ఈ కుకీలు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండు చేస్తున్నారు.

రాజ్యాంగంలోని 25వ అధికరణ మైనారిటీలు తమ మతాన్ని ప్రచారం చేసుకునే వీలు కల్పిస్తుంది. దీన్ని అడ్డం పెట్టుకొని మైనారిటీ మతాలు యథేచ్ఛగా మత ప్రచారం చేస్తున్నాయి. ఎక్కడ మైనారిటీ మతాల జనాభా పెరుగుతున్నదో అక్కడ దేశానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు, వేర్పాటువాదం ప్రబలుతున్నాయి.

ప్రపంచంలోని ఏ దేశంలో కూడా తమ మతాన్ని ప్రచారం చేసుకోవడానికి ఆ దేశ రాజ్యాంగం వీలు కలిగించదు. ఈ దిక్కుమాలిన స్వేచ్ఛ ఈ దేశంలోనే ఉంది! రాజ్యాంగ సభ సభ్యుడు లోకనాథ్ మిశ్రా మత ప్రచారం చేసుకొనే హక్కును మౌలిక హక్కుగా చేర్చరాదని, అది లౌకికరాజ్య లక్షణం కాదని ఆనాడే గట్టిగా వ్యతిరేకించినా ఫలితం లేకపోయింది.

ఈనాడు మణిపూర్‌లో జరుగుతున్న దారుణ హింసాకాండకు భారతదేశంలోని చర్చిలు, విదేశా ల్లోని చర్చిలు సైద్ధాంతికంగా, ఆర్థికంగా, ఆయుధ పరంగా సంపూర్ణమైన మద్దతును ఇస్తున్నాయి. హిందువులు మతంమారి క్రైస్తవులు అయితే ఏంటి నష్టం? అని అడిగేవారు ఈరోజు మణిపూర్ ఎలా ఉందో చూడాలి. ఇలానే వదిలేస్తే దేశంలో ఇంకొన్ని మణిపూర్లు తయారవుతాయి. ★

## కథ

నాన్నమ్మతో ప్రయాణం అంటే నాకు భలే ఇష్టం. సరదాగా కూడా ఉంటుంది. అమ్మా, నాన్నా దుబాయిలో ఉండటంతో నేను ఆల్మోస్ట్ నాన్నమ్మ దగ్గరే పెరిగాను. అంతే కాదు నాన్నమ్మ పేరునే కాస్త మోడరన్‌గా మార్చి పెట్టారు.

ఆవిడ పేరు మాలిని, నా పేరు మాన్వి.

నేనిప్పుడు ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్‌లో ఉన్నాను. పరీక్షలప్పుడు కష్టపడి చదివేస్తాను. అందుకే నాకు బాక్‌లాగ్స్ లేవు. అన్ని సబ్జెక్ట్స్‌లో కూడా 93 పెర్సెంట్ తో.. గ్రేడ్‌లోనే ఉండేదాన్ని.

ఉన్నట్టుండి ఒక రోజున రాత్రి “ఏయ్ మాన్వి! ఇటు చూడు” అంటూ పిలిచింది. చెవులకి హెడ్ ఫోన్స్ పెట్టుకుని నెట్ ఫ్లిక్స్‌లో సిరీస్ చూస్తున్న నాకు సరిగా వినిపించలేదు. అప్పుడు దగ్గరగా వచ్చి “మాన్వీ మనము తుంగనాథ్ వెళదాము రా” అంది.

సరే అని తలూపాను.

ఓహ్ మీకు చెప్పలేదు కదా ! మా నాన్నమ్మ మంచి ట్రెక్కర్ (trekker) ఆవిడ భలే ఎక్కేస్తుంది, నడిచేస్తుంది కూడా. నాకు కూడా సరదానే, అందుకే వెంటనే వెళ్దాము అనేసాను.

నిజానికి అప్పుడు కాలేజికి ఓ పది రోజులు సెలవులు. అందుకే ఇంట్రెస్ట్ చూపించాను.

ఇక్కడ నాన్నమ్మ గురించి చెబుతాను. నాన్నమ్మ ఉమ్మడి కుటుంబంలో ఉంటూ కూడా తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కత్తిమీద సామయినా తట్టుకుని నిలబడింది.

అమ్మ ఎప్పుడూ కూడా నాన్నమ్మ గురించి చెప్పేది. అలా చెబుతూ ఒక మాట అంది. “దగ్గరున్నావుగా! నేను చెప్పడం కన్నా నీ అంతట నువ్వు నాన్నమ్మ వ్యకిత్వం గురుంచి తెలుసుకో!”

అలా నాన్నమ్మ దగ్గర నేను లైఫ్ గురించి తెలుసుకుంటున్నాను.

“ఎప్పుడూ కూడా ఎలాంటి పరిస్థితుల ఎదురయినా పారిపోవడం కాదు, ఎదుర్కోవడం అలవాటు చేసుకో మాన్వీ, అప్పుడు సొల్యూషన్స్ కూడా దొరుకుతాయి” అని చెప్పేది

నాన్నమ్మకి హైకింగ్, మౌంటెనీరింగ్ లాంటి సాహసయాత్రలు చేయడమంటే చాలా ఇష్టం. అందుకు తగ్గట్టుగా ఎప్పుడూ యోగ, వాకింగ్స్ బాగా చేసేది మా కమ్యూనిటీలో జిమ్‌కి కూడా వచ్చేది నాతో పాటుగా!

తాతగారు ప్లేన్‌క్రాష్‌లో చనిపోయారు. ఆ ఒంటరితనం నుంచి తప్పించుకోవడానికి ఇదే ముఖ్య సాధనమయింది. అప్పటికే నాన్న ఉద్యోగంలో చేరారు.

యాత్రల ద్వారా కొత్త పరిచయాలు, కొత్త అనుభూతులే కాదు, ఆత్మ విశ్వాసాన్ని, స్వతంత్రతని పెంచుకోవచ్చు అని నాన్నమ్మ నమ్మకం

అన్నిటికన్నా ఈ ప్రయాణాలలో నాన్నమ్మకి అస్సాం రోడ్డు ప్రయాణాలు ఎంతగానో నచ్చేసాయి. పొగమంచు కొండలు, జలపాతాలూ, నదులూ, చెట్ల వరుసలూ ఇలా దేశంలోని ఎన్నో ప్రకృతి దృశ్యాల్ని తన కెమేరాలో బంధించేస్తూ తన ప్రయాణం చేస్తూనే ఉంది.. ఒక ట్రావెల్ జర్నలిస్ట్‌లా పని చేయడంతో తను చూసే ప్రదేశాలపై ఆసక్తికరంగా కథనాలను రాస్తూ వివిధపత్రికలు, బ్లాగ్‌లకు పంపేది. కొండలు, జలపాతాలు, పర్వతాలు మన దేశంలో ఇలా ప్రతి ఒక్కటీ అబ్బురపరిచే ప్రకృతి అందాలే. అయితే, వీటిని చూసొచ్చేయటంలోనే కాదు, వివిధ ప్రాంతాల్లో మనకు తారసపడే రకరకాల వ్యక్తుల ద్వారా మనకు కొత్త ఉత్సాహం తోడవుతుంది అంటుంది నాన్నమ్మ.

నాన్నమ్మ ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడ లేదు. తాతగారు సెంట్రల్ గవర్నమెంట్‌లో చేసేవారు. ఆ ఫ్యామిలీ పెన్షన్‌తో పాటు నాన్నమ్మ పుట్టింటి వారు ఇచ్చిన ఆస్తి కూడా ఉండేది.

తను దేశమంతా తిరుగుతూనే, తనలాగా ఇలా ప్రయాణాలు చేసే వాళ్లను కలుపుకుంటూ వెళ్లినప్పుడు కొన్ని గ్రామాల్లో అక్కడి పిల్లలకు కావాల్సిన వస్తువుల్ని, పుస్తకాల్ని కొనిపెట్టడం, ఎంత ఇవ్వగలిగితే అంత వాళ్ళకి ఆర్థిక సాయం అందించడం చేసేది. అంతేకాదు అక్కడ స్థానికంగా జరిగే ఎన్నో సేవా కార్యక్రమాల్లోనూ తమవంతు బాధ్యతను తీసుకునేవారు. ఇలా కలిసికట్టుగా వాళ్ల కష్టాన్ని పంచుకోవడం ద్వారా వచ్చే ఆనందం దేనితోను సరిపోదు అనేది.

అందుకే అమ్మకి నాన్నమ్మ అంటే భలే ఇష్టం. అత్తగారయినా కూడా ఇద్దరూ ఫ్రెండ్స్‌లా ఎన్నో విషయాలు షేర్ చేసుకుంటారు.



అక్కడికి నేను ఏడిపిస్తాను. "దూరంగా ఉన్నారు కాబట్టి ఇలా ఉన్నారు. అదే కలిసుంటే ఇంత ఓపెన్‌గా ఉండగలిగేవారా నానీ ?"

సమధానంగా "ఎస్! నువ్వన్న దాంట్లో నిజం లేకపోలేదు. ఒప్పుకుంటాను. అయినా అందులో కూడా ఒక బాధ్యత కూడిన ప్రేమ ఉంటుంది. అది బాహాటంగా పైకి కనిపించకపోవచ్చు" అంది.

అదే నాకు నాన్నమ్మలో నచ్చే గుణం చాల క్లారిటీగా చెప్పేస్తుంది.

* * *

ఈ మాటు వాళ్ళ టూర్‌లో భాగంగా చంద్రశిల ట్రెక్ ప్లాన్ చేసుకున్నారు. ఇది పూర్తిగా సాహసయాత్ర. మొత్తం పదిమందితో పాటుగా కొంతమంది కొత్త ఫ్రెండ్స్ కూడా కలిసారు. అందులో మొదటిసారి నేను కూడా ఉన్నాను.

'చలో హిమాలయాస్' అనుకుంటూ బయలు దేరాము. వెళ్లిన ప్రతిసారీ గుండె నిండా చక్కటి అనుభూతులను మూట కట్టుకొని వచ్చే నాన్నమ్మకి, వెంట వెళుతున్న నాకు మా జీవితాలను మార్చేసే అనుభవం ఎదురు చూస్తోందని తెలియదు.

అనుకున్నట్లే అందరూ డెహ్రాడూన్‌లో కలుసు కున్నారు. అక్కడ నుంచి 19 సీటర్‌వ్యాన్‌లో బయలు దేరాము. అందరూ కొత్త వాళ్లయినా, చక్కగా కలిసి పోయారు. అందరూ నన్ను బాగా కలిపేసుకున్నారు. నాన్నమ్మని అయితే మీ సిస్టర్‌లా ఉంది...మీ మనవరాలులా లేదని ఒకటే ఏడిపించారు. నిజంగానే నాన్నమ్మ చలాకీగా, చిన్నపిల్లలా చకచకా నడిచేస్తోంది.

# అలౌకికం

మణి వడ్లమాని



రుద్ర ప్రయాగలో బ్రేక్ అయ్యాక, రాత్రికి బేస్ క్యాంపుకి వచ్చేసాము. మరునాడు పొద్దున్న అసలు ట్రెక్ మొదలయింది. ఆ రోజంతా నడిచి రాత్రికి మరో చోట బ్రేక్ తీసుకున్నాము. మళ్లీ తెల్లారే లేచి ట్రెక్. మూడు-మూడున్నర మధ్యలో తుంగనాథ్ కి చేరుకున్నాము. మధ్యలో ఇంకా నేనన్నా అలిసి పోయనేమో కానీ డెభయ్ ఏళ్ల వయసులో నాన్నమ్మ చకచక నడవడం నిజంగ్ గ్రేట్ ! హాట్సాఫ్ నాన్నమ్మ!

* * *

ఆ రోజు పౌర్ణమి. నిజానికి ఆ రోజుకి తుంగనాథ్‌లో ఉండాలనే ప్లాన్ చేసుకొని వచ్చాము.

అందరిలోను ఆనందం, సంతోషం. పైపైకి వస్తున్న చంద్రబింబాన్ని చూస్తూ ముందు కళ్లనిండా నింపుకొని, తరువాత ఫొటోలు, వీడియోలు తీసేసు కున్నారు.

ఆ సంతోషం పొద్దునే లేవడానికి ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. కొన్నివేల అడుగుల ఎత్తు మీద నుంచి ఒకటేసారి చంద్రోదయం, సూర్యోదయం చూడ గలగడం ఓ అపూర్వమైన అనుభవం. నాన్నమ్మకి అదే సంగతి కొన్ని వందలసార్లు చెప్పాను ఆ రాత్రి.

చంద్రశిల మీదసూర్యోదయం చూడటానికి అందరం తెల్లవారుజామున నాలుగుకి బయలు దేరాము. ఎనర్జీ డ్రింక్స్ వాటర్ బాటిల్స్, చాక్లెట్స్ ఉన్నాయో లేవో చెక్ చేసుకున్నాము.

అద్భుతం!!

అప్పటికే కుమావ్, గడ్వాల్ మంచు శిఖరాల వెనుక నుండి పసుపు నారింజ రంగుల కల నేతతో ఆకాశం అద్భుతంగా ఉంది. ఇక సూర్యబింబం పైకి వస్తున్న క్షణాలు .....

అందరూ బొమ్మల్లా నిలబడిపోయారు.

ఆ దృశ్యం ఎవరో చిత్రకారుడు గీసిన చిత్రంలా ఉంది. యే కౌన్ చిత్రకార్ హై?

చిన్నపిల్లల్లా కేరింతలు కొడుతూ పరవశించి పోయారు మిగతావాళ్లు. అందరి గొంతులలోంచి వావ్, బ్యూటిఫుల్, వండర్ఫుల్ లాంటి పదాలు ఎన్నిసార్లో వస్తూనే ఉన్నాయి. అంత సౌందర్యాన్ని చూస్తూ తబ్బిబ్బు అవుతున్నారు.

"ఏం చూస్తున్నావు" అన్న మాటకు వెనుతిరిగి చూసాను. నాన్నమ్మతో అంటున్నాడతను.

"ఏం కనిపిస్తోంది అక్కడ" అని మళ్లీ ప్రశ్న. అసలు ఇతగాడికి ఏమి కావాలి అనుకుంటూ, అతని ఆకారం వైపు దృష్టి మళ్ళించాను. చేతిలో త్రిశూలం,. ఒంటినిండా బూడిద, మెళ్లో వరుసలుగా రుద్రాక్ష దండలు, జడలు కట్టిన జుట్టుతో ఉన్నాడు.

నిజానికి అతను మమ్మల్ని కొన్ని గంటలుగా చూస్తున్నాడు.

మళ్లీ హిందీలో అదే ప్రశ్న, అప్పుడు చెప్పాను "హిమాలయాలు చూడాలని, కేదార్‌బాబా దర్శనం

చేసుకొని బదరీ వెళుతూ ఇదిగో తుంగనాథ్‌ని చూడటం కోసం వచ్చాను" .

"పంచ కేదారాలు అన్నీ చూసావా?"

"లేదు! కుదరలేదు కానీ, కేదార్‌నాథ్, ఇదిగో ఇప్పుడు ఈ తుంగనాథ్ మాత్రం చూసాను."

"ఎలా అనిపించింది, కేదార్‌నాథ్‌కి వెళ్లినప్పుడు?"

"అద్భుతమైన దర్శనం జరిగింది".

"ఆ పెద్ద బండ రాయి ఇక్కడ ఎందుకు ఉందో తెలుసా"

"అదే జల ప్రళయం వచ్చినప్పుడు, వచ్చి ఆగింది ఇక్కడ, అందుకే గుడి మాత్రం నీటి ప్రవాహంలో కొట్టుకుపోకుండా ఉండిపోయింది. అంతా ఆ కేదార బాబా వల్లనే"

"అవును! అంతా ఆ బాబా వల్లనే" అంటూ దగ్గరగావచ్చి "నీకు ఇక్కడ ఓ మహానుభావుడి దర్శనం అవుతుంది, అదృష్టవంతులు," అని అక్కడ నుంచి వెళ్లిపోయాడు.

ఈ చంద్రశిల దగ్గరకు వచ్చి కూర్చొని ఉన్నప్పుడు ఈ మహా ప్రకృతి ముందు మోకరిల్లి.. ఇసుక రేణువు కన్నా తక్కువ ప్రమాణం మానవ జీవితం అనిపిస్తోంది.

అదో అద్భుతం, తన్మయత్వంతో మాట్లాడాలని లేదు! ఫోటోలు కూడా తీయలనిపించలేదు. కన్ను తిప్పితే అందం కనిపించదేమో అన్నట్లుగా అనిపిస్తోంది

మనసంతా ప్రశాంతంగా, తృప్తిగా, ఒక అనిర్వచనీయమైన అనుభూతి.

అతను వెళ్లిపోయాక, అక్కడే ఆ బండరాళ్ల మీద కూర్చొని తదేకంగా చూస్తూ ఉండిపోయాము. ఓహ్! ఎంత అద్భుతమైన సౌందర్యం. చుట్టూ కొండలు, కొన్ని వెండి రంగులో మెరిసిపోతున్నాయి. మరికొన్ని బంగారు కాంతితో, ఇంకొన్ని ఆకుపచ్చని కొండలు. అలా చూస్తూ చాలాసేపు ఉండిపోయాను. చలి తెలియటం లేదు.

ఏదో అలౌకిక భావన..!

ఇంతలో ..

'రా నిన్ను నాతో పాటు తీసుకొనివెళతాను' అన్న మాటలకి నా ఏకాగ్రత చెదిరింది. యథాస్థితికి చేరు కోవడానికి కొంత సమయం పట్టింది. మా వెనకాల ఆ సాధువు నుంచొని ఉన్నాడు



**అతను వెళ్లిపోయాక, అక్కడే ఆ బండరాళ్ల మీద కూర్చొని తదేకంగా చూస్తూ ఉండిపోయాము. ఓహ్! ఎంత అద్భుతమైన సౌందర్యం. చుట్టూ కొండలు, కొన్ని వెండి రంగులో మెరిసిపోతున్నాయి. మరికొన్ని బంగారు కాంతితో, ఇంకొన్ని ఆకుపచ్చని కొండలు. అలా చూస్తూ చాలా సేపు ఉండిపోయాను. చలి తెలియటం లేదు.**

అంతవరకూ నాన్నమ్మనే చూస్తున్నాడు.

"ఇక వెళదామా" అన్నాడు.

ఆ కళ్లలో ఏదో ఆకర్షణ వద్దు, వద్దు అనుకున్నా అతని వెంటే నాన్నమ్మ ,ఆ వెనకాలే నేను ఫాలో అవుతున్నాము.

మిగతావాళ్ల గురించి ఆలోచనే రాలేదు

అప్పుడు దారిలో అతనే నాన్నమ్మతో చెప్పాడు "ఇక్కడ ఇక గొప్ప యోగి ఉన్నారు అతను నిన్ను తీసుకు రమ్మని చెప్పారు"

ఒకింత ఆశ్చర్యంగా "నేను ఎలా తెలుసు" అంది.

ఒక నవ్వు నవ్వాడు

వెంటనే స్ఫురించింది. ఇందాక ఆ సాధువు చెప్పాడు కదా ! అయితే విన్న వన్నీ నిజమేనా? ఈ హిమాలయాలలో ఇలాంటి అద్భుతాలు ఉన్నాయా?

కొంతదూరం అడవిలోంచి నడిచి అక్కడ నుంచి కొండ ప్రాంతానికి చేరు కున్నాము. అక్కడి ఒక గుహలోకి వెళ్లాం. అక్కడ పద్మాసనం వేసుకొని, జడలు కట్టిన జుట్టుతో ఉన్న వ్యక్తిని చూశాం. ఆయన చెంతకు వెళ్లగానే ఏదోహాయి, మనసంతా ప్రశాంతంగా, మరో లోకంలోకి ప్రవేశించినట్లు, కొద్ది క్షణాలకు ఆయన కళ్లు తెరిచాడు. ఆ కళ్లలో అమోఘమైన తేజోశక్తి, వెంటనే చేతులు జోడిస్తూ నిలుచున్నాము.

అప్పుడు ఆయన హిందీలో "నువ్వు ఇంత దూరం జిజ్ఞాసతో ఏదో తెలుసుకోవాలని సత్యాన్వేషివై వచ్చావు కదా! నిజానికి దేవుడితో మనకున్న బాంధవ్యం మర్చిపోతున్నాము. అదే నీ లోపల అశాంతికి, దుఃఖానికి కారణం . మరో మాటలో చెప్పాలంటే మాయ. అసలు భగవంతుడు నీలోనే ఉన్నాడు అది తెలుసుకో. ఒక్కటే గుర్తుంచుకో ...బాహ్యానికి విలువ ఇవ్వకుండా నీలో ఉండే 'నేను'ని తెలుసుకో చాలు" అన్నాడు నాన్నమ్మతో.

అలా చెప్పిన మరుక్షణంలో నాన్నమ్మ ఆయన పాదాల చెంత ఉంది. నన్ను కూడా పిలిచి తల మీద చేయి పెట్టి దీవించాడు.

ఆ తరువాత నెమ్మదిగా కిందకి దిగడం మొదలుపెట్టాము. అక్కడ మిగతావాళ్లు మా కోసం ఎదురు చూస్తున్నారు.

ఇప్పుడు నేను కూడా వెళ్లి నా అనుభవాన్ని, అనుభూతిని అందరికీ చెప్పాలి.

* * *

ఐదేళ్లు గడిచాయి. ఉద్యోగం, పెళ్లి అనే రెండు ప్రధాన ఘట్టాలు నా జీవితంలో జరిగాయి.

సౌరవ్ నా జీవితంలోకి ప్రవేశించాడు. తను నానమ్మను చూడకపోయినా నేను చెప్పిన మాటల ద్వారా చూసేసాడు. పైగా ఇప్పుడు నాకన్నా కూడా నానమ్మ విషయాలు తనే ముందు చెప్పేస్తాడు.

పెళ్లయ్యాక హనీమూన్ ప్లాన్ చేశాడు "సౌరవ్, నువ్వు ఎక్కడికయినా తీసుకెళ్లవస్తా, బట్ నేను కూడా ఒకచోటు చెబుతాను మనం అక్కడకి వెళ్లాలి" అని గట్టిగా చెప్పాను. "సరే సరే. ఈజీ,ఈజీ" అన్నాడు.

ప్రస్తుతం మేము బొంబాయిలో ఉన్నాము. ఈ ఐదేళ్లలో ఇక్కడకి నాలుగుసార్లు వచ్చాను. ఇది ఐదోసారి. సరిగ్గా నాన్నమ్మ నన్ను వదిలేసి వెళ్లిన చోటు ఇదే.

చిన్న కాగితం మీద "మన్ను డియర్ ఎప్పటి నుంచో ఈ రిలేషన్‌షిప్స్ నుంచి డిటాచ్ అవ్వాలని అనుకున్నాను. నాపరంగా పనులన్నీ పూర్తయ్యాయి. సో! నేనిప్పుడు ప్రశాంతంగా ఉండాలని అనుకుంటు న్నాను..వెతికించడం, పోలీస్ రిపోర్ట్ ఇవ్వడం లాంటి పిచ్చి పనులేమి చేయకు. ఆల్రెడీ మీ నాన్నకు, అమ్మకు మెసేజ్ పెట్టాను. జాగ్రత్తగా ఉండు! హ్యాపీగా ఉండు! above all you are a matured and brave girl, లవ్ నాన్నమ్మ" అనే వాక్యాలు చదివి ఆరోజు ఎంతసేపు ఏడ్చానో! అందరూ తలోచోట వెతికారు, కానీ లాభం లేకపోయింది.

నాన్నకు నేనే ధైర్యం చెప్పాను. బాధ పడొద్దని. అమ్మ అయితే కొన్ని రోజులు తట్టుకోలేక బాగా జబ్బుపడింది.

ఈ ఐదేళ్లలో మానసికంగా ఎదిగాను. ప్రతి దానికీ చలించి పోవటం లేదు. ఎన్ని పనులున్నా నాన్నమ్మ నన్ను వదిలివెళ్లినప్పటి రోజుకి ఇక్కడకు వస్తాను. కాసేపు అక్కడ కూర్చొని వచ్చేస్తాము. ఏదో ప్రశాంతత కలుగుతుంది. నాకు తోడుగా సౌరవ్ వస్తాడు.

అయితే కాలానికి ఏ గాయన్నైనా మాన్పే గుణముంది.

మేమున్న ప్లేస్ నుంచి కొంచెం లోపలకి అలా నడుచుకుంటూ వెళుతుండగా దూరంగా కాస్త అస్పష్టంగా నడుస్తూ వెళుతున్నారు ఇద్దరు. ఆ నడక... అవును...నాకు బాగా పరిచితం అది .. నాన్నమ్మదే

"సౌరవ్ .. నాన్నమ్మ .." అన్నాను వేలుపట్టి చూపిస్తూ... ఆ వైపుగా తను కొంత దూరం పరిగెత్తాడు. నేనయితే "నాన్నమ్మా" అంటూ గట్టిగా కేకలు వేయసాగాను.

అది నిజమా ! భ్రమా ! అర్థం కాలేదు.

నా భుజం చుట్టూ చేయి వేసి అనునయంగా "మన్నూ" అంటూ దగ్గరకు తీసుకున్నాడు సౌరవ్.. ప్రశాంతంగా ఉన్న ఆ కొండలలో నా గొంతు ప్రతిధ్వనిస్తోంది. ★

ఆసియా అథ్లెటిక్స్‌లో తెలుగు ప్రాంతానికి చెందిన మెరుపుతీగ జ్యోతి ఎర్రాజీ పతకాల మోత మోగిస్తోంది. మెరుపువేగంతో 'హర్డిల్స్'ను దాటుకొంటూ బంగారు బోణీ చేసింది. బ్యాంకాక్ వేదికగా ఇటీవలే ముగిసిన 25వ ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ మహిళల విభాగంలో స్టీల్ సిటీ 'వండర్ రన్నర్' జ్యోతి ఎర్రాజీ జంట పతకాలతో సంచలనం సృష్టించింది.




జ్యోతి ఎర్రాజీ

# ఆసియా అథ్లెటిక్స్‌లో 'విశాఖ మెరుపు తీగ'

విశాఖపట్నంలోని ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన జ్యోతి ఎర్రాజీ రానున్న కాలం తనదేనని చెప్పకనే చెప్పింది. 23 సంవత్సరాల జ్యోతి అథ్లెట్‌గా మారడం వెనుక ఓ ఆసక్తికరమైన కథే ఉంది.

**చదువు కష్టం, ఆటలు ఇష్టం**

క్రీడలంటే కనీస అవగాహనలేని వయసులో..12 సంవత్సరాల చిరు ప్రాయంలో ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో అడుగుపెట్టిన జ్యోతి ఎర్రాజీకి ఆది నుంచి అంతా గందరగోళమే.

కుటుంబ పోషణ కోసం తండ్రి వాచ్‌మన్‌గా, తల్లి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శుభ్రం చేసే పనిలో ఉంటూ నానాకష్టాలు పడుతున్నా, చదువు కోసం జ్యోతిని స్కూలుకు పంపుతూ ఉండేవారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ తరగతి గదిలో కూర్చొని పాఠాలు వినడం అంటే ఆమెకు పరమ చిరాకు. కనీసం ఆఖరి పీరియడ్‌లోనైనా అధికారికంగా క్లాసు ఎగ్గొట్టడం కోసం ఆటల బాట పట్టింది.

ఏ ఆటను ఎలా ఆడతారన్న కనీస అవగాహన కూడా లేకుండానే మైదానం లోకి అడుగుపెట్టింది. బాల్యం నుంచి తనకు తెలియకుండానే మెరుపు వేగంతో పరుగెత్తడం జ్యోతికి అలవాటు. ఆమెలోని ఈ ప్రతిభను గుర్తించి అథ్లెటిక్స్ (ట్రాక్ అండ్ ఫీల్డ్ ) అర్హత పోటీలకు పంపడంతో ఆమె దశ తిరిగి పోయింది. 2016లో భారత క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన ఎంపిక పోటీలలో సత్తా చాటడంతో ఆమెకు స్పోర్ట్స్ హాస్టల్ ప్రవేశం దక్కింది. అథ్లెటిక్స్‌లో విఖ్యాత శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ధర్మపురి రమేశ్ శిష్యురాలిగా హైదరాబాద్ సాయ్ (ఎస్ఎఐ) హాస్టల్‌లో శిక్షణ మొదలుపెట్టింది.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

**17 ఏళ్ల వయసు నుంచే టాప్ గేర్....**

స్పోర్ట్స్ హాస్టల్ ప్రవేశం పొందిన జ్యోతికి ఏ అంశం ఎంచుకోవాలో తెలియని అయోమయం. దీనికితోడు..ఓ అథ్లెట్‌కు కావాల్సిన శక్తి సామర్థ్యాలు తక్కువగా ఉండడంతో కోచ్ రమేశ్ సైతం అయోమయ పరిస్థితినే ఎదుర్కొనాల్సి వచ్చింది. హైజంప్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, పరుగు అంశాలలో విఫలమైంది. చివరకు. అథ్లెట్ల ఫిట్‌నెస్ కోసం నిర్వహించే ఫిజియో టెస్టుల్లో సైతం విఫలమవుతూ తన కోచ్ సహనానికే పరీక్షగా నిలిచింది.



జ్యోతికి శిక్షణే దండుగ అనుకొంటున్న తరుణంలో హర్డిల్స్ అంశంలో రాణించడం మొదలుపెట్టింది. 2017 జాతీయ యువజన అథ్లెటిక్స్ మీట్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా హర్డిల్స్ ట్రాక్‌లోకి దిగి ఏకంగా బంగారు పతకమే సాధించింది.

**రిలయన్స్ ఫౌండేషన్ శిక్షణలో....**

ఆ తర్వాత.. భువనేశ్వర్ కేంద్రంగా రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ అకాడమీలో ప్రవేశం సంపాదించిన జ్యోతి రన్నర్‌గా రాటుదేలింది. బ్రిటీష్ శిక్షకుడు జేమ్స్ హిల్లియర్ పర్యవేక్షణలో మేటి రన్నర్‌గా రూపుదిద్దుకొంది.

100 మీటర్ల హర్డిల్స్‌లో తన తొలిరేస్‌ను పూర్తి చేయటానికి 22 సెకన్ల సమయం తీసుకొన్న జ్యోతి ప్రస్తుతం 12.84 సెకన్ల అత్యుత్తమ టైమింగ్ నమోదు చేసింది. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటికే ఐదుసార్లు 13 సెకన్లలోపే టైమింగ్ సాధించి వారేవ్వా! అనిపించుకొంది. భువనేశ్వర్ వేదికగా జరిగిన ఇంటర్ స్టేట్ మీట్‌లో సీనియర్ రన్నర్ శ్రావణి నందాను ఓడించడం ద్వారా బంగారు పతకం అందుకొంది. ఆసియా అత్యుత్తమ హర్డిల్స్ నలుగురు మేటి రన్నర్లలో ఒకరిగా నిలిచింది.

**బ్యాంకాక్‌లో పతకాల మోత.....**

ఆసియా అమెచ్యూర్ అథ్లెటిక్స్ సమాఖ్య 50 సంవత్సరాల వేడుకలలో భాగంగా.. బ్యాంకాక్ వేదికగా జరిగిన 25వ ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ లో జ్యోతి రెండు వేర్వేరు విభాగాలలో స్వర్ణ, రజత పతకాలు సాధించి సంచలనం సృష్టించింది. మహిళల 100 మీటర్ల హర్డిల్స్ రేస్‌లో 13.09 సెకన్లలో లక్ష్యాన్ని చేరి స్వర్ణపతకం కైవసం చేసుకొంది. 23 ఏళ్ల జ్యోతికి ఇదే తొలి అంతర్జాతీయ స్వర్ణం కావడం విశేషం.

పోటీల చివరిరోజున నిర్వహించిన మహిళల 200 మీటర్ల పరుగులో మాత్రం రజత పతకంతో సరిపెట్టుకొంది. 200 మీటర్ల దూరాన్ని 23.13 సెకన్లలో చేరి రెండో స్థానంలో నిలిచింది. సింగపూర్ రన్నర్ వెరోనికా (22.70) పసిడి విజేతగా నిలిచింది. ఆసియా స్థాయిలో దేశానికి రెండు పతకాలు అందించడం ద్వారా గర్వకారణంగా నిలిచిన ఆమె, సెప్టెంబర్లో జరిగే ఆసియా క్రీడల్లో దేశానికి బంగారు పతకం అందించాలన్న లక్ష్యంతో సాధన చేస్తోంది.

దిగ్గజ రన్నర్ పీటీ ఉషకు తగిన వారసురాలిని తానేనని నిరూపించుకోవాల్సిన బాధ్యత జ్యోతి ఎర్రాజీపై ఎంతైనా ఉంది. ★

# యూసీసీపై అసత్య ప్రచారం తగదు

**అనంతపురం :** దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలన్న ప్రయత్నమే యూనిఫాం సివిల్‌కోడ్ అని సీనియర్ జర్నలిస్టు రాకా సుధాకర్ అన్నారు. జులై 22న అనంతపురంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల ఆడిటోరియంలో సమాలోచన, జాగృతి వారపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో ముఖ్యవక్తగా ఆయన విచ్చేసి, ప్రసంగించారు. యూసీసీకి సంబంధించి సోషల్ మీడియాలో ముస్లింలీగ్‌తో చర్చించి దీన్ని తీసుకువచ్చారని, నాటి వరకు ఈ దేశంలో అన్ని వర్గాలకు ఒకే చట్టం ఉండేదని వివరించారు. చాలా ముస్లిం దేశాలు యూసీసీని అమలు చేస్తున్నాయని, దీనిపై చర్చ జరిగిన తర్వాత సందేహాలు తొలగి అందరికీ ఆమోదయోగ్యం కావాలని, అనవసర అపోహలు సమాజంలో అశాంతిని కల్పిస్తాయని రాకాసుధాకర్ అన్నారు. ప్రభుత్వాలు న్యాయస్థానాల కోరిక మేరకు యూసీసీ చట్టం ఈ దేశానికి అత్యంత ఆవశ్యకత అని గుర్తించి ప్రస్తుతం ఒక చర్చను దేశ ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యఅతిథి విశ్రాంత జడ్జి సుబ్రహ్మణ్యకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో





కొన్ని అసంబద్ధ విషయాలు వైరల్ కావడం దురదృష్టకరమన్నారు. యూసీసీ వల్ల కొన్ని వర్గాలకు నష్టం జరుగుతుందన్నది అసత్య ప్రచారం మాత్రమేనన్నారు. ఇదొక స్కూలు యూనిఫాంతో సమానమన్నారు. ప్రస్తుతం ఈ విషయమై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, యూసీసీ మన దేశంలో ఏకాత్మతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఎవరి మత విషయాల జోలికి యూసీసీ వెళ్లదని, 1937 వరకు మన దేశంలో ముస్లిం పర్సనల్ లా లేదని అంతకుముందు ముస్లింలు సివిల్ వ్యవహారాల్లో పర్సనల్ లాను ఉపయోగించుకుంటూ, క్రిమినల్ విషయాలలో భారతదేశపు చట్టాలను వారు స్వీకరించారని అన్నారు. ఇటువంటి ద్వంద్వవైఖరి చట్టాలు దేశానికి, ముస్లిం సమాజానికి మేలు చేయవన్నారు. అనేకమంది ముస్లిం మహిళలు కుటుంబ జీవనంలో స్వేచ్ఛను కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ఈ చట్టం తీసుకురావడానికి ఇదే సరైన సమయమని న్యాయస్థానాలు, ప్రభుత్వం భావిస్తున్నాయని అన్నారు. ★

# ‘ప్లాస్టిక్ గుప్పిట్లో భూగోళం’ ఆవిష్కరణ



**విశాఖపట్నం:** “పర్యావరణ కాలుష్యం, ముఖ్యంగా ప్లాస్టిక్ కాలుష్యం మన ఆరోగ్యానికి రోజురోజుకూ ప్రమాదకరంగా పరిణమిస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు కృషి చెయ్యాలి” అని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ప్రొఫెసర్ దుగ్గిరాల రాజకిశోర్ రచించిన “ప్లాస్టిక్ గుప్పిట్లో భూగోళం” గ్రంథావిష్కరణ సభ జూలై 14, 2023న విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో జరిగింది. ఈస్ట్ పాయింట్ మిత్ర బృందం నిర్వహించిన ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ హరిబాబు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించారు.

సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన డా॥ జి. మధు కుమార్ (డా॥ లంకపల్లి బుల్లయ్య కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్) ప్రసంగిస్తూ, మానవ జాతి మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామికీకరణ చాలా అవసరమనీ, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ పట్ల మన బాధ్యతను మరచిపోకూడదనీ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ, మన ఇంట్లోనే చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని వీలైనంతవరకు నియంత్రించవచ్చునని అన్నారు. సభకు విశిష్ట అతిథిగా విచ్చేసిన డా॥ నాగసూరి వేణుగోపాల్ (ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు, హైదరాబాద్) గ్రంథ రచయిత కృషిని ప్రశంసించగా, ప్రొఫెసర్ ఎస్. రామచంద్ర శెట్టి (గవర్నమెంట్ ఫార్మశీ కళాశాల, బెంగళూరు) గ్రంథ సమీక్ష చేసారు. గ్రంథ రచయిత ప్రొఫెసర్ దుగ్గిరాల రాజకిశోర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం, దాని దుష్పరిణామాల గురించి, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాల గురించి, కాలుష్య నివారణ, నియంత్రణ గురించి అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణవేత్తలు, వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు దశాబ్దాలుగా సాగించిన పరిశోధనల ఫలితాలను గత నాలుగేళ్లుగా అధ్యయనం చేసి తాను ఈ పుస్తకం రాసాననీ, ప్లాస్టిక్ గురించి ఈ గ్రంథం సమగ్రమైన సమాచారాన్ని ఇస్తుందనీ, తెలుగులో వచ్చిన మొట్టమొదటి సైంటిఫిక్ గ్రంథం ఇదేననీ అన్నారు. ★

# అమ్మపాలే శ్రీరామరక్ష

**నవజాత శిశువుకు తొలి కానుక తల్లి స్తన్యమే నంటుంది ఆయుర్వేదం. వేదరాశి తల్లిపాలకు పవిత్ర స్థానం ఇచ్చింది. స్తన్యాన్ని ఆపాత మధురంగా, దీర్ఘా యువుగా చిత్రించింది. వక్షో జాన్ని అమృతభాండంగా కీర్తించింది అధర్వణ వేదం. సంపూర్ణంగా జీర్ణమైన ఆహారం శరీరంలో తెచ్చే మార్పులతో ఉద్భవించేవే తల్లిపాలు.**

అవే వక్షోజాలలోకి (స్తన్యాశయ) చేరతాయి. వక్షోజంలోకి పాలను తీసుకుపోయే దమని (స్తన్యవాహ దమని) గురించే కాక, ఆ ప్రదేశంలో ఉండే పది కండరాల పనితీరు గురించి సుశ్రుతుడు వివరించాడు. బిడ్డను కన్న తరువాత తల్లి వక్షోజంలో క్షీర సృష్టి ఎలా జరుగుతుంది (స్తన్య ప్రవర్తన)? స్తనపాన విధి (పాలు పట్టడం), తల్లిపాలు ఇవ్వడం వల్ల ప్రయోజనాలు (స్తన్య సంపత్), కొందరు తల్లులు పాలు ఇవ్వలేకపోవడానికి కారణాలు (స్తన్య నాశ హేతు), అలాంటి తల్లులలో పాలవృద్ధి కోసం ఔషధాలు (స్తన్య వృద్ధి ద్రవ్యాలు), పాలు మానిపించే క్రమం (స్తన్య అపనాయకాలం) వంటి అంశాలను ఆయుర్వేదం కూలంకషంగా వివరించింది. మాతృ క్షీరం శిశువుకు అమృతతుల్యమైనది. భారతీయ పురాతన వైద్య శాస్త్రవేత్తలు, అపర ధన్వంతరులు ప్రతిపాదించిన ఈ సూత్రాన్నే ఆధునిక వైద్యశాస్త్రం కూడా నిర్ద్వంద్వంగా ఆమోదిస్తున్నది. ఏటా సంభ విస్తున్న 8,20,000 (ఐదేళ్లలోపు) చిన్నారుల మరణా లను నివారించడానికి తల్లిపాలే కీలకం కాగలవని గుర్తించాలని పిల్లల ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

గర్భం నుంచి శిశువు బయటపడిన తరువాత సాధ్యమైనంత తొందరగా స్తన్యమివ్వాలన్నది కొంతమంది మన ఆయుర్వేద ఆచార్యుల ఆదేశం. ఆ తరువాత ఎంతకాలం ఇవ్వాలి? అంటే ఆరు మాసాలు తప్పనిసరిగా ఇవ్వాలి. మళ్లీ గర్భం దాల్చే వరకు తల్లి బిడ్డకు పాలు ఇవ్వవచ్చునని చెబుతోంది 'సుశ్రుత సంహిత'. ఇప్పుడు అమెరికాలో వైద్యులు బిడ్డకు సంవత్సరం వయసు వచ్చే వరకు తల్లిపాలు ఇవ్వవచ్చునని చెబుతున్నారు. స్పర్శ, ఆప్యాయతలే పాలను స్రవింప చేస్తాయని సుశ్రుతుడు చెబుతాడు. స్తన్యం వాత, పిత్త నివారిణి. అలాగే రక్తదోష నివారిణి కూడా. అభిగతజన్యతో శిశువు కంటి దోషాలకు తక్షణ ఉపశమనం కలుగుతుంది. అంటే శిశువుకు బలాన్నే కాదు, రోగ నిరోధక శక్తినీ ఆ క్షీరం ప్రసా దిస్తుంది. చంటిపిల్లలు రోజులో కనీసం 20 గంటలు నిద్రపోవడానికి దోహదం చేసేవీ తల్లిపాలే. పాలు తల్లి రక్తం నుంచే జనిస్తాయని, ఎర్రరక్తకణాల కారణంగా వస్తాయని కాశ్యపుడు చెబుతాడు. దోష రహితమైన పాలు ముత్యం రంగులో మెరుస్తూ, తీపి రుచిని కలిగి ఉంటాయని చరకుడు నిర్దేశించాడు.

తల్లిపాల ఉత్పత్తి వెనుక ఉన్న శాస్త్రీయత గురించి విశేషంగా చర్చించిన ఆయుర్వేదం స్తన్యం శిశువు నోటికి అందించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కొన్ని సూచనలు చేసింది. శుచిగా స్నానం చేసి, శుభ్రమైన వస్త్రాలు ధరించి, తలకు గుడ్డతో పాలు ఇవ్వాలి. పిల్లలకు స్నానం చేయించిన తరువాత, తల్లి కూడా వక్షోజాలను నీటితో శుభ్రం చేసుకుని మాత్రమే పాలు పట్టాలని సుశ్రుతుడు సూచించాడు. తల్లిపాల వృద్ధికి, ఆరోగ్యకరంగా



ఉండడానికి బెల్లం, గుమ్మడి, కొబ్బరి, నెయ్యి, ఖర్జూరాలు వారు తీసుకోవాలంటారు వారు.

తల్లి మానసిక స్థితిని బట్టి బిడ్డకు పాలు ఇవ్వడం సరైన విధానమని ఆయుర్వేద ఆచార్యులు చెబుతారు. క్షుధిత (ఆకలితో ఉన్న స్త్రీ), శోకం (బాధలో ఉన్న), శ్రాంత (అలసిన స్త్రీ), దుష్టధాతు (టిష్యూలలో లోపం) ఉంటే వారు పాలు ఇవ్వరాదు. గర్భిణి, జ్వరిత, స్థూలకాయురాలు కూడా పాలు ఇవ్వడానికి అర్హులు కారు. వారిలో పాల ఉత్పత్తి సరిగా ఉండదని ఆయుర్వేదం చెబుతోంది. తరువాత ఆవు లేదా మేక పాలలో కొంచెం నీరు కలిపి ఇవ్వవచ్చు. తల్లిపాల ఆహారం నుంచి శిశువు పరిణామం చెందే దశగా దీనిని చూస్తారు. ఈ దశలోనే తేలికపాటి ఆహారం కూడా అందిస్తారు.

చిన్నారిలో యాంటీబాడీలను పెంపొందించడం, విటమిన్లు సమకూర్చడం, పౌష్టికాహారంగా ఉపయోగపడడం, జీర్ణ ప్రక్రియను సజావుగా ఉంచడం, ప్రోటీన్లు అందించడం వంటి సేవలకు మాత్రమే తల్లిపాలు పరిమితం కావడం లేదు. బిడ్డకు స్తన్యం ఇవ్వడం వల్ల తల్లుల ప్రసవానంతర జీవితం సాఫీగా ఉంటుంది. గర్భధారణతో పెరిగిన శరీర బరువు తగ్గుతుంది. పాలు ఇవ్వడం వల్ల ఆక్సీటోసిన్ అనే హార్మోన్ శరీరంలో విడుదలై గర్భసంచిని ప్రసవ పూర్వస్థితికి తీసుకువస్తుంది. రొమ్ము కేన్సర్, ఒవేరియన్ కేన్సర్ ప్రమాదాల నుంచి రక్షిస్తుంది. పాలు ఇస్తే తల్లులలో రోజూ 500 నుంచి 700 కేలరీలు ఖర్చు కాగలవు. తల్లులలో పాలు లేక పోవడం, లేదా అధిక ఉత్పత్తికి ఆయుర్వేదం శతావరి వంటి ఔషధాలను సూచించింది. నెలల పిల్లలకు కేవలం మనిషి పాలే ఇవ్వాలని చెప్పారు. ఆవు పాలు తల్లిపాలతో సమానమన్న విశ్వాసం ఉన్నా ఇలాంటి సూచన కనిపిస్తుంది. ఇవన్నీ శాస్త్రబద్ధమైనవి. కాలపరీక్షకు నిలిచినవి. ఇలాంటి గొప్ప జ్ఞానం ఈ దేశంలో ఉందని గుర్తు చేసుకోవడం అనివార్యం. తెలియకుండానే కొన్ని ఆయుర్వేద మార్గదర్శకాలను మనదేశంలో బాలింతలు పాటిస్తున్నప్పటికీ, నేటి హడావిడి జీవనశైలిలో నష్టపోతున్నది పసికందులనే చేదు నిజాన్ని గుర్తించాలి.

**అవగాహన పెరగాలి**

నేటి భారతదేశంలో మాతాశిశు రక్షణ ఉన్నదా? అంటే లేదనే చెప్పాలి. ఆసుపత్రులలో ప్రసవాలు జాతీయ స్థాయిలో 79 శాతంవరకు ఉన్నాయి. కానీ బిడ్డ జన్మించిన గంటలోపు తల్లిపాలు అందించాలన్న శాస్త్రీయ విధానానికి నోచు కుంటున్న శిశువులు 42 శాతంకంటే తక్కువ. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే–4 ఈ విషయాలను వెల్లడించింది. ముర్రుపాలు బిడ్డకు సర్వశ్రేష్ఠమన్న వాస్తవాన్ని కొన్ని గ్రామీణ ప్రాంతాలకు అందజేయడంలో మనం విఫలమయ్యాం. వాటిని విషప్రాయంగా భావించి పారబోస్తున్న గ్రామీణులు ఇంకా ఉన్నారు.

ఇప్పుడున్న హడావిడి జీవనశైలిలో తల్లులు పాలు ఇవ్వకపోవడానికి కారణం కుటుంబ మద్దతు లేకపోవడమేనని అధ్యయనాలు చెబుతున్నాయి. తల్లులలో పాల వృద్ధికి చిట్కాలు చెప్పే ముందుతరం స్త్రీలు కుటుంబంలో ఉండడం లేదు. ఫలితం– పోతపాల వైపు మొగ్గ వలసి వస్తున్నది. అసంఘటిత, ప్రైవేటు రంగాలలో పనిచేసే మహిళలు అనివార్యంగా బిడ్డలను స్తన్యానికి దూరంగా ఉంచుతున్నారు. భ్రమలు కల్పిస్తూ, ప్రత్యామ్నాయ తల్లిపాలంటూ స్వైర విహారం చేస్తున్న కొన్ని వ్యాపార ప్రకటనలు కూడా ఇందుకు కారణం. ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగినా, తల్లిపాలు పసికందులకు సరైన రీతిలో అందిస్తున్న వారి సంఖ్య పతనం కావ డానికి ఇలాంటి పరిణామాలన్నీ కారణమే. ఈ సమస్య నుంచి బాలింతలను తప్పించి, స్తన్యం మీద చంటి బిడ్డలకు ఉన్న హక్కును కాపాడాలంటే వారిలో చైతన్యం తీసుకురావాలి. వాస్తవాలను చెప్పాలి.

– జాగృతి డెస్క్

# బాల జాగృతి

## తెలుసుకుందాం

### నీలకంఠేశ్వర ఆలయం-నిజామాబాద్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో శివలింగం స్వయంభువుగా వెలిసిన శివాలయమిది. 16వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని జైనుల కోసం శాతవాహనరాజు శాతకర్ణి-2 నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఆంధ్రమహాసభ తెలంగాణ విమోచన పోరాటానికి నాంది పలికింది. సృష్టి, స్థితి, లయకర్తలైన బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల స్వరూపాలు ఇక్కడ దర్శనమిస్తాయి. కార్తికమాసంలో ఇక్కడ స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తారు.

## కథ | కాపాడిన ఉపాయం



అనగనగా ఒక ఊరిలో ఒక మేకపిల్ల ఉండేది. అది ఒకరోజు అడవికి మేతకు వెళ్లినప్పుడు దారితప్పింది. దారి వెతుక్కుంటూ తిరుగుతుండగా దాన్ని రెండు తోడేళ్లు చూశాయి. అవి మేకపిల్లను చంపి తినటానికి ముందుకు దూకాయి. కానీ మేకపిల్ల వాటికి దొరకకుండా తప్పించుకుని పరుగెత్తడం మొదలుపెట్టింది. దారిలో మేకపిల్లకు ఒక కోతి కనిపించింది. "ఎందుకు పారిపోతున్నావు?" అని మేకపిల్లను అడిగింది కోతి. సంగతంతా చెప్పింది మేకపిల్ల. "నేను నిన్ను రక్షిస్తాను." అని కోతి మాట ఇచ్చింది.

కోతికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే తోడేళ్ల దగ్గరకు వెళ్లి, "మేకపిల్ల నా దగ్గరే ఉంది. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు దానిని తినవచ్చు. అయితే దాన్ని మామూలుగా చంపకుండా, ఉరితీసి చంపిన తర్వాత తింటే మంచిది" అని వాటికి నచ్చచెప్పింది. అవి 'సరే' అన్నాయి. వెంటనే కోతి ఒక తాడును తెప్పించింది. ఆ తాడును చెట్టుకు వేసి, దాని సహాయంతో మేక మెడకు ఉరి వేయటానికి పథకం చెప్పింది కోతి. తోడేళ్లు అంగీకరించాయి. ఏమీ తెలియనట్టు కోతి మేకను చెట్టు దగ్గరకు తీసుకెళ్లింది. రెండు తాళ్లతో ముడులు వేసింది. ఆ రెండు తాళ్లను

## పద్యము

మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు
కొఱికి చూడ లోనఁజుఱుకు మనును
సజ్జనులగువారి సార మిట్లుండురా
విశ్వదాభిరామ! వినుర వేమ!

**భావం :** మిరియము గింజ పైకి చూచినచో నల్లగా యున్ననూ, కొరికి చూచినచో కారంగా మంటగా ఉండును. ఆ విధంగానే మంచివాడు పైకి చూచుటకు అలంకారములు లేకపోయిననూ, లోపల హృదయమునందు మేధాసంపత్తి నిండియుండును అని భావం.

## శ్లోకము

'కన్యావరయతే రూపం...'

కన్యావరయతే రూపం మాతా విత్తం పితాశ్రుతమ్
బాంధవాః కులమిచ్ఛంతి మృష్టాన్న మితరేజనాః

**భావం :** కాబోయే వాడు అందగాడు కావాలనుకుంటుంది అమ్మాయి. అల్లుడు విద్యా వంతుడై ఉండాలని ఆమె తండ్రి, ఆస్తిపరుడై ఉండాలని తల్లి కోరుకుంటారు. బంధువర్గం వరుడి కులగోత్రాలు ఎంచుతారు. ఇతరులు విందు భోజనాన్ని ఆస్వాదించాలనుకుంటారు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఖర్చు | ఉష్ణము |
| ద్రవం | దీర్ఘం |
| ప్రత్యక్షం | పొదుపు |
| హ్రస్వం | అంతర్థానం |
| శీతము | ఘనం |

**సమాధానాలు :** ఖర్చు-పొదుపు; ద్రవం-ఘనం; ప్రత్యక్షం-అంతర్థానం; హ్రస్వం-దీర్ఘం; శీతము-ఉష్ణము.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

# గోవర్ధన్ లాల్ ఓజా



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి. డిసెంబర్ 12, 1924న ఉజ్జయినిలో జన్మించారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1952 డిసెంబర్‌లో బర్మాలోని రంగూన్‌లో జరిగిన ఆసియా సోషలిస్ట్ కాన్ఫరెన్స్‌కు భారతదేశ ప్రతినిధిగా హాజరయ్యాడు.

## జనరల్ నాలెడ్జ్

1. మహిళలకు తొలిసారిగా ఓటుహక్కు కల్పించిన రాష్ట్రం ఏది?
2. సిలోన్ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
3. భారతదేశంలో మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రమేది?

జవాబులు: 1. న్యూజిలాండ్; 2. శ్రీలంక; 3. ఆంధ్రప్రదేశ్

## మెదడుకు మేత

అరుగు గోడకు అరచేయి.. ఏమిటది?

జవాబు : పేడ పిడక

## మంచిమాట

నిజం చెప్పడానికే కాదు, నిజాన్ని ఒప్పుకునేందుకు కూడా ఎంతో ధైర్యం కావాలి!



లాగమని తోడేళ్లకు చెప్పింది. మేక మెడకు వేసిన తాడుకు ముడిని వదులుగా వేసింది. తోడేళ్ల మెడలకు తాళ్లు తగిలించుకుని లాగేలా, తాళ్లను తోడేళ్లు లాగేకొద్దీ వాటి పీక బిగుసుకునేలా ఏర్పాటుచేసింది కోతి. ఆ తర్వాత తోడేళ్లతో, “నేను గట్టిగా అరుస్తాను. అప్పుడు ఇద్దరూ ఒకేసారి గట్టిగా తాడు లాగాలి” అని చెప్పింది. అవి సరేనన్నాయి. కోతి గట్టిగా అరిచింది. అవి తాళ్లను ఒకేసారి గట్టిగా లాగాయి. దాంతో తోడేళ్ల మెడలకు వేసిన తాళ్లు ఒకేసారి బిగుసుకుని రెండు తోడేళ్లూ చనిపోయాయి. మేక మెడకు వేసిన తాడు ఊడిపోయింది. తనని తోడేళ్ల నుంచి రక్షించిన కోతిని మెచ్చుకుని, దానికి కృతజ్ఞతలు చెప్పింది మేకపిల్ల. కోతి సహాయంతో సంతోషంగా ఇంటికి చేరింది మేకపిల్ల. ★



# వారఫలాలు

31 జూలై-06 ఆగస్టు 2023



సింహంభట్ల సుబ్బారావు
6300674054



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

పట్టుదల, నేర్పుతో ఎంతటి కార్యాన్నైనా చక్కదిద్దుతారు. ఆశించిన రాబడి ఉంటుంది. స్థిరాస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు మరింత అనుకూల పరిస్థితులు. రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 1,2 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.



**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొత్త కార్యక్రమాలను సమయానికి పూర్తి చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు. వాహనాలు, భూములు సమకూరతాయి. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వ్యాపారాలు గతం కంటే కొంత పుంజుకుంటాయి. ఉద్యోగులకు అనుకోని హోదాలు లభించే వీలుంది. పారిశ్రామికవేత్తలు, రచయితలు, కళాకారులకు కార్యసిద్ధి. 31,1 తేదీల్లో వివాదాలు. వృథా ఖర్చులు. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.



**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కుతాయి. అంచనాలు నిజమవుతాయి. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. భూవివాదాలు పరిష్కారదశకు చేరతాయి. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. కళాకారులు, రచయితలు, కళాకారులకు పురస్కారాలు అందుతాయి. 2,3తేదీల్లో వృథా ఖర్చులు. లక్ష్మీ నృసింహస్తోత్రాలు పఠించండి.



**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

రావలసిన సొమ్ము అందుతుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. వ్యాపారులు అనుకున్న లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి కలిగే అవకాశం. కళాకారులు, క్రీడాకారులు, రాజకీయవేత్తలకు అనుకూల సందేశాలు రావచ్చు. 4,5 తేదీల్లో వివాదాలు. శారీరక రుగ్మతలు. మానసిక ఆందోళన. శ్రీరామరక్షాస్తోతాలు పఠించండి.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

మరింత ఉత్సాహంగా కార్యక్రమాలు పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు దక్కుతాయి. వివాహయత్నాలు కొలిక్కి వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేసే వీలుంది. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచ యితలకు విదేశీ పర్యటనలు. 5,6 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.



**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది. సన్నిహితులతో వివాదాలు సర్దుకుంటాయి. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు క్రమేపీ తొలగుతాయి. వ్యాపారులకు భాగస్వాముల నుంచి ఒత్తిడులు తొలగుతాయి. ఉద్యోగులు ప్రమోషన్లతో ఉత్సాహంగా గడుపుతారు. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 31,1 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.



**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అనుకున్న ఆదాయం సమకూరడంతో పాటు ఖర్చులు పెరుగుతాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు కొంతమేర ఫలిస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు కొంత జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు అందుతాయి. 3,4తేదీల్లో ప్రయాణాలు వాయిదా వేస్తారు. కష్టమే తప్పితే ఫలితం కనిపించదు. ఆదిత్య హృదయం పఠించండి.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

కొన్ని ముఖ్య కార్యక్రమాలలో ఆటంకాలు. రాబడి కంటే ఖర్చులు పెరుగుతాయి. బంధువులు, స్నేహితులతో విభేదాలు. నిరుద్యోగుల యత్నాలు నతనడకన సాగుతాయి. శారీరక రుగ్మతలు కొంత బాధిస్తాయి. వ్యాపారులు లాభాలపై నిరాశ చెందుతారు. 4,5 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. విష్ణుసహస్రనామ పారాయణ మంచిది.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

పొదుపు చర్యలు పాటిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. విద్యార్థులకు ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వాహనాలు, భవనాలు కొనుగోలు ప్రయత్నాలు కలసివస్తాయి. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు శుభవార్తలు అందుతాయి. 5,6 తేదీల్లో వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా మరింత బలం చేకూరుతుంది. ఆస్తుల విషయంలో బంధువులతో అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఆరోగ్యసమస్యల నుంచి కొంత ఉపశమనం. ఉద్యోగులకు అనుకోని హోదాలు రావచ్చు. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు విదేశీ పర్యటనలు జరుపుతారు. 2,3 తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.



**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. వివాహాది వేడుకలకు సన్నద్ధమవుతారు. దూరపు బంధువులను కలుసుకుంటారు. సమయానుసారం నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులు మరింత ఉత్సాహవంతంగా ముందుకు సాగుతారు. 3,4 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

అనుకున్న కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి కాగలవు. ఆస్తుల వ్యవహారాలలో సమస్యలు తీరి లబ్ధి పొందుతారు. ఆదాయానికి మించి ఖర్చులు తప్పకపోవచ్చు. విద్యార్థులకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. ఉద్యోగులకు ఉన్నత హోదాలభించవచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు యత్నాలు సఫలం. 4,5 తేదీల్లో దుబారా వ్యయం. అనారోగ్యం. ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

# పదరసం-426

## ఆధారాలు

**అడ్డం**

1. గౌతము బుద్ధుడి భార్య (4)
3. విష్ణువు శంఖం పేరు (4)
6 రాజుపత్ని...అటు నుంచి (2)
8.భాషకు ముఖ్యమైనది (2)
9. తొలి కాదు..తారుమారు (2)
11. కేశసంపద (2)
12. చలనం లేనిది,కొండ (3)
13. ఇసుకు మేటల ప్రాంతం (3)
14. తప్పుగా భావించడం (3)
16. వెలుగురేఖలు (4)
18.ముక్తి (2)
21.మోదం కాదు... వ్యతిరేకం (2)
22.పిల్లనగ్రోవి (3)
24. ఇదంటే...తప్పక చేయడం (2)
26.శుశ్రూష (2)
28.అధికం, సముద్రం (3)
29.కంట్లో పడితే బాధ (3)
30.చెరువు, సరస్సు (3)
31. అడవి, కాబట్టి (2)

**నిలువు**

1.ఢిల్లీ ఈ నది ఒడ్డున....(3)
2.వెలతో భూమి (3)
3.ద్రౌపదికి మరో పేరు (3)
4.శక్తి, సత్తువ (2)
5.స్వచ్ఛమైన (3)
7.ఆరు అడ్డం పతి (2)
9. చలి తలకిందులుగా (2)
10. సంవత్సరం (3)
12. భావం, తాత్పర్యం (2)
14. రూపాయిలో పదహారో వంతు (2)
15. క్షీరం, వాటా (2)
17. శబ్దం,ధ్వని (3)
18. అడ్డం ఇరవై ఒకటికి వ్యతిరేకం
19. కుమారస్వామి దేవేరి (4)
20. సర్పం (2)
21.పక్షి, ఆకాశన సంచరించేది (3)
23. లక్ష్మి, సంపద (2)
24. గాలి, వాన తోడైతే (24)
25. హారంతో శిక్ష (3)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ✠ | 3 | | 4 | | ✠ |
| | ✠ | | ✠ | ✠ | | ✠ | | ✠ | 5 |
| | ✠ | 6 | 7 | ✠ | 8 | | ✠ | 9 | |
| ✠ | 10 | ✠ | 11 | | ✠ | ✠ | 12 | | |
| 13 | | | ✠ | ✠ | 14 | 15 | | ✠ | ✠ |
| ✠ | | ✠ | 16 | 17 | | | ✠ | 18 | |
| 19 | ✠ | 20 | ✠ | | ✠ | ✠ | 21 | | ✠ |
| | ✠ | 22 | 23 | | ✠ | 24 | | ✠ | 25 |
| 26 | 27 | ✠ | | ✠ | 28 | | | ✠ | |
| 29 | | | ✠ | 30 | | | ✠ | 31 | |

**పదరసం – 426**

పేరు : ......................................................................................................

చిరునామా:......................................................................................................

......................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : .................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 ఆగష్టు 14 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 422 సమాధానాలు



**విజేతలు:** జి.పావని, జి.యశోదాప్రీతి, జి.వెంకటేశ్‌బాబు, పి.రాధ, పి.శ్రీనివాసులు, వై.రాధాకిషన్, శ్రీరాముల విజయకుమార్, రామకూరు లక్ష్మి, మత్స్యరాజు విజయలక్ష్మి, పార్వతి, పులికంటి రాజేశ్వరరావు, భాస్కరయ్య, శాంతికుమారి, పొన్నపల్లి రామస్వామి, పద్మారంగనాథ్, టి.మరియ, వై.శాంతిప్రభాకర్, ప్రభాకర్‌రావు, విజయలక్ష్మి, సరస్వతి, బండి అనిల్, చేతనాకుమారి, రజిని, గణేశ్‌కుమార్, నాగసంహిత, ధన్వంతరి, మెహెర్ శ్రీనివాస్, శ్రీధర్, ముకుందము, సుగుణ రాజారాం, నాయని రాములు, ఇందుశేఖర్, శ్రావ్య, రంగారావు, ప్రసన్నకుమార్

**ఈ వారం విజేత : శ్రీనిధి, పాలకొల్లు**

సినిమా

అరుణ



# కామిక్ కాన్‌లో తెలుగు సినిమా రెపరెపలు!

**ఈ యేడాది మార్చిలో ఆస్కార్ వేదికపై 'ఆర్.ఆర్.ఆర్.' చిత్ర బృందం బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో అవార్డును అందుకుని దేశం గర్వపడేలా చేసింది. భారతీయ సినిమాకు... ప్రత్యేకంగా తెలుగు సినిమాకు దక్కిన గొప్ప గౌరవం అది. విశేషం ఏమంటే... జులై 21వ తేదీ ఉదయం అలాంటి అద్భుత సన్నివేశమే కాలిఫోర్నియాలోని శాన్ డిగోలో చోటు చేసుకుంది. అక్కడ జరిగిన కామిక్ కాన్‌లో 'ప్రాజెక్ట్ కె' గ్లిమ్స్ ప్రదర్శితమైంది. ఈ అవకాశాన్ని దక్కించుకున్న తొట్టతొలి భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం.**

'బాహుబలి'తో జాతీయ స్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు ప్రభాస్. అయితే.. ఆ తర్వాత వచ్చిన 'సాహో, రాధేశ్యామ్' చిత్రాలు నిరాశ పరిచాయి. ఇక ఇటీవల వచ్చిన 'ఆదిపురుష్' సినిమా అభిమానులనే కాదు యావత్ సినీ ప్రేమికులను చికాకు పర్చింది. వెండితెరపై త్రీడీలో రామాయణగాథ ను అత్యద్భుతంగా ఓం రౌత్ ఆవిష్కరిస్తాడని అంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ వారందరి ఆశలపై ఆయననీళ్లుకుమ్మరించాడు. ఆ విషాదాన్ని నిదానంగా మర్చిపోయేలా చేసింది ప్రభాస్ 'సలార్' సినిమా టీజర్. ప్రభాస్ పాన్ ఇండియా మూవీ 'సలార్' టీజర్ జులై 6న విడుదలైంది. ఇది 'కేజీఎఫ్' ఫార్మాట్‌లోనే ఉన్నా... దాని మేకింగ్ స్టైల్ చూసిన తర్వాత ప్రభాస్ ఫ్యాన్స్ కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. తమ అభిమాన కథానాయకుడిని దర్శకుడు ప్రశాంత్ నీల్ తెర మీద తమకు కావలసిన విధంగా చూపిస్తాడనే నమ్మకం వారికి కలిగించింది.

ఇదే సమయంలో ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ప్రాజెక్ట్ కె' మూవీ గ్లిమ్స్ కామిక్ కాన్‌లో ప్రదర్శితం కాబోతోందని, ఈ చిత్ర బృందం అక్కడకు వెళుతోందని తెలిసిన తర్వాత అతని అభిమానులు మరింతగా ఆనందపడ్డారు. అయితే ఈ కార్యక్రమానికి ఒక రోజు ముందు విడుదలైన ఫస్ట్ లుక్ చూసి ఒక్కసారిగా డీలా పడ్డారు. ఐరన్ మ్యాన్‌కు ప్రభాస్ తలను అతికించి, పోస్టర్ రిలీజ్ చేసినట్టుందని వాపోయారు. 'ఆదిపురుష్' లానే ఇది కూడా ఫ్లాప్ మూవీ అవుతుందా? అని గాబరా పడ్డారు. అయితే వారి నిరాశానిస్పృహలను 21వ తేదీ విడుదలైన 'ప్రాజెక్ట్ కె' గ్లిమ్స్ పటాపంచలు చేసింది. తమ చిత్రానికి 'కల్కి 2898 ఎ.డి.' అనే పేరు పెడుతున్నట్టుగా కామిక్ కాన్ వేదికపై 'ప్రాజెక్ట్ కె' బృందం ప్రకటించడంతో పాటు గ్లిమ్స్‌ను విడుదల చేసింది.

కామిక్ కాన్‌లో ఓ భారతీయ చిత్రం ఇలా తన



ప్రచారానికి శ్రీకారం చుట్టడం అనేది ఇదే మొదటిసారి. ఇప్పటివరకూ మన దేశంలోని ఏ సినిమా కూడా విదేశీ గడ్డపై జరిగిన కామిక్ కాన్‌లో పాల్గొనలేదు. దాంతో అసలు కామిక్ కాన్ అంటే ఏమిటనే ప్రశ్న అందరిలోనూ సహజంగానే ఉదయిస్తుంది. 'కామిక్ కాన్' అంటే 'కామిక్ బుక్ కన్వెన్షన్'. అమెరికాలో బుక్ లవర్స్ ఎక్కువ సంఖ్యలో ఉంటారు. వారందరినీ ఎట్రాక్ట్ చేయడానికి కేవలం కామిక్ బుక్స్ కన్వెన్షన్ ఏర్పాటు చేస్తారు. 1970లో ఇది కాలిఫోర్నియాలోని శాన్ డీగోలో మొదలయింది. అప్పటి నుంచీ ఇప్పటి దాకా సాగుతూనే ఉంది. ఈ వేదికపై కామిక్స్ ద్వారా రూపొందిన సినిమాలను కూడా ప్రచారం చేస్తుంటారు. అలాంటి శాన్ డిగో కామిక్ కాన్‌లో ఈ సారి తెలుగు సినిమా 'కల్కి 2898ఎ.డి.' గ్లిమ్స్ ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తగ్గట్టుగానే ఈ సినిమాకు సంబంధించిన కార్టూన్ స్ట్రిప్స్‌ను కూడా అక్కడ ఆవిష్కరించారు. భారతీయ సంప్రదాయ నృత్య రీతులను ప్రతిబింబించే కార్యక్రమం అనంతరం 'ప్రాజెక్ట్ కె' బృందం వేదికపైకి చేరుకుని తమ చిత్రానికి నామకరణం చేసింది. ఈ కార్యక్రమంలో ప్రభాస్‌తో పాటు కమల్ హాసన్, దర్శకుడు నాగ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక పాల్గొన్నారు. కమల్ హాసన్ సినిమాలో ఓ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అలానే మరో కీ-రోల్ ప్లే చేస్తున్న అమితాబ్ బచ్చన్ జూమ్ ద్వారా తన అభిప్రాయాలను ఈ వేదికపై వెల్లడించారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న దీపికా పదుకునే అమెరికన్ ఫిల్మ్ ఇండస్ట్రీ సమ్మె చేస్తున్న కారణంగా, దాని సభ్యురాలైన ఆమె పాల్గొనలేదు. 'కల్కి' సినిమా వచ్చే యేడాది జనవరిలో విడుదల కావాల్సి ఉంది. అయితే... ఇప్పుడు ఈ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన క్రేజ్ వల్ల విడుదల వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.

### కామిక్ కాన్‌లో రానా సందడి!

కాలిఫోర్నియాలోని శాన్ డిగోలో జరిగిన కామిక్ కాన్‌లో ఈ యేడాది కేవలం 'కల్కి' సినిమాకు మాత్రమే కాదు మరో తెలుగు సినిమా ప్రకటనకూ చోటు దక్కింది. అయితే ఈ విషయాన్ని చివరి నిమిషం వరకూ మేకర్స్ గోప్యంగా ఉంచారు. 'బాహుబలి'తో ప్రభాస్‌తో పాటు అందులో ప్రతినాయకుడిగా నటించిన రానాకూ మంచి గుర్తింపు వచ్చింది. రానా 'హిరణ్య కశ్యప' అనే సినిమా చేయాలని కొన్నేళ్లుగా అనుకుంటున్నాడు. గుణశేఖర్ దీనికి దర్శకత్వం వహిస్తారని గతంలో ప్రకటన వచ్చింది. అయితే ఇప్పుడీ సినిమా అనౌన్స్‌మెంట్ అధికారికంగా కామిక్ కాన్‌లో రానా వెలువరించాడు. అక్కడ ఈ మూవీ పోస్టర్‌ను రిలీజ్ చేశాడు. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని ప్రకటించలేదు కానీ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ రచన చేస్తున్నట్టుగా తెలిపాడు. ఈ సందర్భంగా కామిక్ కాన్‌కు వెళ్లిన రానా 'ప్రాజెక్ట్ కె' బృందం గురించి ఆహూతులకు వివరించాడు. ఈ యేడాది ఆస్కార్ వేదికపై జయకేతనం ఎగరేసిన భారతీయ సినిమా రాబోయే రోజులలో విశ్వ విఫణిలో తనదైన భాగస్వామ్యాన్ని పొందడం ఖాయంగా కనిపిస్తోంది. దానికి తెలుగు సినిమా పునాది కావడం అందరికీ గర్వకారణం!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# ప్రకృతికి శిలాతోరణం



ఒంటి స్తంభం
మేడలాంటి
ఈ చెక్కడం బాలిలోనిది.
ఇండోనీసియా రాజధాని
బాలి ఇలాంటి పురాతన
కళాఖండాలకి
ఆలవాలం.

ఇది మయిన్మార్‌లోని
నుయాంగ్ హెూన్ పగోడా
ప్రాంగణంలోనిది. ఎన్ని
తరాలు దీనిని మలిచాయో!

ఇది
రాజస్తాన్‌లో
కనిపిస్తుంది

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 41


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-



వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687